సాహితి గత వారం గోల్లపై వెన్నెల
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
9-6-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 128 పేజీలు: 12 వెల: 6.50

గెహ్లాట్, పైలట్ విభేదాలకు తెర?

9లో

తమిళనాట ఎన్డీయే ప్రభుత్వం ఖాయం: అమిత్‌షా

## మహిళల వ్యక్తిత్వంపై దాడిని సహించం



### వికృత వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు

### అమరావతి అభివృద్ధిని నీచరాజకీయాలతో అడ్డుకోలేరు

### రాజకీయ, మీడియా ముసుగులో విషం చిమ్మకండి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళల వ్యక్తిత్వంపై దాడిని ఉపేక్షించేది లేదని సిఎం చంద్రబాబునాయుడు హెచ్చరించారు. రాజకీయ, మీడియా ముసుగులో మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వారిపై అత్యంత కఠినచర్య తీసుకుంటామని హెచ్చరించారు. ఎందుకు అభివృద్ధిని అడ్డుకోవాలనుకుంటారో, వారికి తెలియదు, పోనీ మంచి ఏదో అనే ఇంగితం వారికి ఉండదని సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులు గత అయిదేళ్లకాలంలో అర్ధాంతరంగా నిలిపివేసారు. ప్రజాగ్రహానికి గురయ్యారు. రాజధాని ఉద్యమాన్ని అణచివేయడానికి ఆ ప్రాంత మహిళలను అత్యంత పాశవికంగా హింసించారు. వారి దుశ్చర్యలకు లోకమే విస్తుపోయింది, ప్రజలు గద్దెదించి ఇంటికి పంపారు. ఇప్పుడు అమరావతి పునర్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇంకా ఓర్వలేని పరిస్థితి, రాక్షస ఆలోచనలంటూ సీఎం చంద్రబాబు మండిపడ్డారు. ఎపి రాజధాని ప్రాంత మహిళలపై వికృత వ్యాఖలను చేస్తున్నారు. వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎక్స్ వేదికలోను, సిఎం వ్యక్తిగత కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో చంద్రబాబుఈ అంశంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి మనది. స్త్రీమూర్తులను ఆరాధించే సమాజం మనది. ఇది మన సంప్రదాయం. మన భారతీయ జీవన విధానం.

ముఖ్యంగా మన తెలుగు ప్రజల విషయానికి వస్తే ఆడబిడ్డను, అమ్మను ఎంతో ఆదరణతో చూస్తాం. అలాంటి మన రాష్ట్రంలో రాజకీయకక్షతో, మీడియా విశ్లేషణలపేరుతో నిస్సిగ్గుగా ఏకంగా మన తల్లులు, చెల్లెళ్లపై దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరం. వాళ్లు ఎప్పుడూ అనుసరించే ఈ విష సంస్కృతిపై తిరుగుబాటుగా గత ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చినా వారి వైఖరిలో మార్పు రాలేదనేది సుస్పష్టం. రాజధాని గురించి, ఆ ప్రాంత మహిళల వ్యక్తిత్వాలను అవమానించేలా వేశ్యలు అంటూ చేసిన దారుణ వ్యాఖ్యలను ఉపేక్షించే ప్రసక్తే లేదు. తన సొంత మీడియా చానల్ ద్వారా జరిగిన ఈ దారుణాన్ని ఒక మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఇప్పటికీ ఖండించకపోవడం, స్త్రీ జాతికి క్షమాపణ చెప్పకపోవడం మరింత విచారకరం. గత విధ్వంస ప్రభుత్వంపై రాజధాని మహిళల పోరాటాన్ని మనసులో పెట్టుకుని ఆ ప్రాంత మహిళలపై ఉద్దేశ్యపూర్వకంగా, నీచాతినీచంగా చేసిన ఈ వ్యాఖ్యలు మొత్తం మహిళా సమాజాన్నే అవమానించడం. రాజధాని నిర్మాణం వేగవంతంగా జరుగుతుంది. ఇందుకు కేంద్రం ఎంతగానో సహకరిస్తుంది. అభివృద్ధి అడ్డుకోవడానికి పిచ్చి ప్రయత్నాలు కొందరు చేస్తున్నారు. అవి ముందుకు సాగవన్నారు. రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధికి చేపడుతున్నకార్యక్రమాలను కూడా

>>2



## అమరావతిపై నీచ వ్యాఖ్యలా?

### వారికి ఈ ప్రాంత విశిష్టత తెలుసునా?

### ఇది ఆచార్య నాగార్జునుడు నడయాడిన నేల

### ఎస్సీ, ఎస్టీ, బిసి, ఇతర సామాజిక వర్గాల మహిళలను అవమానిస్తే ఊరుకోం

### డి. సిఎం పవన్ హెచ్చరిక

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాల్లో ఇంత నీచంగా దిగజారే స్థితిలో వ్యక్తులుంటారని తాను ఊహించలేదని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజలు అధికారంలో ఉన్న వారి నుంచి మంచిని ఆశిస్తారు. అందుకు భిన్నంగా వ్యవహరిస్తే ఇంటికి పంపిస్తారన్నారు. తిరిగి తప్పులు తెలుసుకుని ప్రజలను మెప్పును పొందాలిగాని, వారినే దుయ్యబట్టడం అసమర్ధులు చేసే పని అన్నారు. మహిళలను అవమానించే విధంగా మాట్లాడేవారు నిజంగా సంస్కారంలేని వారన్నారు. ఆదివారం ఆయన తన కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో అమరావతి మహిళలపై వైకాంగ్రెస్ అనుకూల వ్యక్తుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అమరావతిపై నీచ ప్రచారానికి దిగిన వ్యక్తులకు, ముఠాలకు కనీసం ఆ ప్రాంత చారిత్రక నేపథ్యం, ఆధ్యాత్మిక విశేషాలుకూడా తెలియవు అనిపిస్తోంది. మౌర్యులు, ఇక్ష్వాక రాజుల శాసనాలు లభ్యమయ్యాయి. కాకతీయులు ఈ ప్రాంతంలో శాసనాలు వేయించారు. బౌద్ధం విలసిల్లిన నేల అని చైనా యాత్రికుడు హ్యూయన్ త్సాంగ్ రచనలుచెబుతున్నాయి. ఆచార్య నాగార్జునుడు

>>2



## రైల్వే విద్యుదీకరణకు రూ. 6150 కోట్లు

### 25 రాష్ట్రాలు, 14 రైల్వే జోన్లలో 100% పూర్తి

**గుంతకల్లు రైల్వే,జూన్ 8,ప్రభాతవార్త:** ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో రైల్వే విద్యుదీకరణ ప్రాజెక్టుకు రైల్వే శాఖ రూ.6,150కోట్లు కేటాయించింది. వందేళ్ల విద్యుత్ రైలుమార్గం ప్రస్థానంలో దేశంలో అంచెలంచెలుగా పూర్తి అయిన రైల్వే విద్యుదీకరణకు సంబంధించిన తాజా సమాచారం. ఈ ఏడాది మే31నాటికి దేశవ్యాప్తంగా 25రాష్ట్రాలలో (14రైల్వే జోన్‌లలో' వందశాతం మైలురాయిని అధిగమించింది. 1948-2014 మద్య 21,413రూట్ కి.మీల (ఆర్‌కెఎం)ను విద్యుదీకరించగా, 2014-19ఐదేళ్లలో 13,647 ఆర్‌కెఎంలు, 2019-24 ఐదేళ్లలో 27,968ఆర్‌కెఎంలను విద్యుదీకరించడం ద్వారా ఈ ఏడాది మే 31నాటికి 68,952కి.మీల మేర విద్యుదీకరణ పూర్తి అయ్యింది. దీంతో దేశవ్యాప్తంగా 98.88 శాతం విద్యుదీకరణ పూర్తయినట్లు. ఇదిలా ఉండగా వందశాతం రైల్వే విద్యుదీకరణ పూర్తి అయిన రాష్ట్రాలు : ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, బీహార్, చండీగఢ్, చత్తీస్‌ఘడ్, ఢిల్లీ,హర్యానా, హమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, జార్ఖండ్, కేరళ, మద్యప్రదేశ్, మహరాష్ట్ర, మేఘాలయ, నాగాలాండ్, ఒరిస్సా, పాండిచ్చేరి, పంజాబ్, తెలంగాణ, త్రిపుర రాష్ట్రాల్లో మార్చి నాటికి పూర్తి స్థాయిలో విద్యుదీకరణ వందశాతం పూర్తి కాగా, తాజాగా మే 31నాటికి ఉత్తరప్రదేశ్‌లో 9,639 ఆర్‌కెఎంలను, ఉత్తరఖండ్-378, గుజరాత్ 4,777, మిజోరం-2, పశ్చిమబెంగాల్‌లో 4,042, ఆర్‌కెఎంలను విద్యుదీకరించడం

>>2

## కుప్పంలో 'ఎన్టీఆర్ సుజల'కు రూ. 8.5 కోట్లు

### త్వరలోనే ప్రజలకు సురక్షిత జలాలు

**కుప్పం, జూన్ 8 ప్రభాతవార్త:** కుప్పం నియోజకవర్గంలో ఎన్టీఆర్ సుజల పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం మరలా ఊపిరి పోసింది. ఇటీవలే ఈ పథకానికి గాను 8.5కోట్ల నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో అతిత్వరలోనే కుప్పం ప్రాంత ప్రజలకు ఎన్టీఆర్ సుజల ద్వారా సురక్షిత మంచినీటిని సరఫరా చేయనున్నారు. 2014లో ఎన్టీఆర్ స్మారక ట్రస్ట్ ద్వారా ఎన్టీఆర్ సుజల పథకం పేరిట ప్రజలకు సురక్షిత తాగునీటి సరఫరాకు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారు. కుప్పం డికెపల్లి చెరువు వద్ద మెయిన్ మదర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో పాటు మిగతా పలుచోట్ల మదర్ ప్లాంట్‌లు, గ్రామాల్లో ఎన్టీఆర్ సుజల ప్లాంట్లను ఏర్పాటుచేసి ప్రజలకు రూ2.లకే 20లీటర్ల మంచినీటి సరఫరాను ప్రారంభించారు. ఈ పథకంకు ప్రజలనుంచి మంచి స్పందన వచ్చింది. అనంతరం ఈపథకం కొనసాగింపు గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారుల చేతికి వెళ్లింది. అయితే 2019లో వైఎస్సార్సీ అధికా

>>2

## మహిళా సాధికారతకే అధిక ప్రాధాన్యం

### గత పదకొండేళ్లలో గణనీయ ప్రగతి సాధించాం

### ఉజ్వల్ సిలిండర్ల నుంచి ముద్ర రుణాలదాకా ఎన్నో పథకాల అమలు: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జూన్ 8:** మహిళా సాధికారత లక్ష్యంగా 11 ఏళ్లలో అవిరళ కృషి చేసిందని ప్రధానిమోడీ గుర్తుచేసుకున్నారు. అన్నిరంగాల్లోను అంటే సైన్స్, విద్య, క్రీడలు, స్టార్టప్స్, సాయుధ దళాల్లోకూడా మహిళలు అద్భుతపాత్రలు పోషిస్తున్నారని, భావితరాలకు స్ఫూర్తిని నింపుతున్నారని మోడీ తన సోషల్ మీడియా 'ఎక్స్' ప్లాట్‌ఫామ్‌పై పోస్టుచేసారు. కేవలం మహిళలసంక్షేమంకోసమే కొన్ని ప్రత్యేక పథకాలు అమలుచేసినట్లు పేర్కొన్నారు. స్వచ్ఛభారత్‌నుంచి ఆర్థిక సమ్మిళితంపరిధిలో జన్‌ధన్ ఖాతాలు వంటివి మహిళా సాధికారతకు పేరుగా నిలిచాయని అన్నారు. మహిళలకు కట్టెలపొయ్యి ఇబ్బందులను తప్పించేందుకు వీలుగా ఉజ్వల్‌యోజన కింద సబ్సిడీ సిలిండర్లను అందించామని, మహిళా పారిశ్రామికవేత్తలకోసం ముద్రా రుణాలను అందుబాటులోకి తెచ్చినట్లు మోడీ వెల్లడించారు. పిఎం ఆవాస్‌యోజనలో మహిళలపేరుమీదనే ఇళ్లు మంజూరు అయ్యాయని, బేటీ బచావో బేటీ పఢావో కింద బాలికల విద్యకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు బాలికల సంరక్షణకు జాతీయ స్థాయిలో ఉద్యమాన్నే తీసుకు వచ్చినట్లు తెలిపారు.

జననాల రేటు ప్రతిలక్షలో 93కి తగ్గించామని, గృహిణులకు సుజల నల్లానీటి సౌకర్యం అందించి 15.46 కోట్లమందికి నల్లాసౌకర్యం కల్పించినట్లు తెలిపారు. 2019 నాటికి 3.23 కోట్లమంది ఉన్నవారు 2025 మేనాటికి 15.64 కోట్లకు పెరిగారని హర్షం ప్రకటించారు. పదికోట్లమందికి వంటగ్యాస్ కనెక్షన్లు ఉజ్వల స్కీం కిందనే పంపిణీచేసినట్లు మోడీ తన ఎక్స్‌ఖాతాలో వివరించారు. సమాజంలోని విభిన్నరంగాలకు తమ సంకీర్ణ ఎన్డీయే కూటమి అందిం

>>2



మృతిచెందిన విద్యార్థిని తన్మయ (ఫైల్)

## అనంతపురంలో ఇంటర్ విద్యార్థిని హత్య

### పెట్రోలు పోసి కాల్చివేసిన దుండగులు

### పోలీసులు పట్టించుకోలేదని తల్లి ఆవేదన

**అనంతపురం, జూన్ 8 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం నగరంలో దారుణం జరిగింది. ఇంటర్ రెండవ సంవత్సరం చదివే విద్యార్థినిని తీసుకెళ్లి పెట్రల్ పోసి తగలబెట్టారు. బీరు బాటిల్స్‌తో కొట్టి హత్య చేశారని అనుమానాలు ఉన్నాయి. అనంతపురం నగరంలోని రామకృష్ణ కాలనీకి చెందిన తన్మయ అనే విద్యార్థిని దారుణంగా హత్యకు గురి కావడం నగరంలో సంచలనంగా మారింది. పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన జరిగిందని, నాకూతురు పలానా వారే కిడ్నాప్ చేసి ఉంటారని అనుమానం ఉన్న వ్యక్తుల పేర్లను ఇచ్చినప్పటికీ పోలీసులు స్పందించ లేదని తక్షణమే స్పందించి ఉంటే నాకూతురు నాకుదక్కేదని విద్యా

>>2

## 25 జిల్లాల్లో క్రికెట్ స్టేడియంలు



ఆదివారం మీడియాతో ఎంపి కేశినేని శివనాథ్

### ఎసిఎ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని)

### త్వరలో ఎసిఎ ఆధ్వర్యంలో ఎపిఎల్ మ్యాచ్‌లు

### అమరావతిలో నిర్మించబోయే స్పోర్ట్స్ సిటీలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం

### డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్‌కు ఇచ్చే ఫండ్ డబుల్ చేసిన ఎసిఎ

**విశాఖపట్నం, జూన్ 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 25 జిల్లాల్లో క్రికెట్ గ్రౌండ్స్ వుండే విధంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కృషిచేస్తాము. రాబోయే రెండెళ్లలో ఎసిఎకి సొంత గ్రౌండ్లు వుండే విధంగా ప్రణాళిక రూపొందించటం జరిగింది. ఎసిఎకి సొంత స్థలాలు వున్న కర్నూల్, నెల్లూరు ప్రాంతాల్లో క్రికెట్ గ్రౌండ్స్ అభివృద్ది చేస్తున్నాము. వీటితోపాటు మరింతమంది క్రికెట్ క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఎపిఎల్ నిర్వహించబోతున్నాము. ఈ ఎపిఎల్ లో ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి ఐపిఎల్‌లో ఆడే విధంగా కృషి చేస్తామని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ 72వ యాన్యువల్ జనరల్ బాడీ మీటింగ్ విజయవాడలోని నోవాటెల్‌లో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి

>>2

## ఆరువేలు దాటిన కరోనా కేసులు



**న్యూఢిల్లీ,జూన్ 8:** దేశంలో కరోనా కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 6000 మార్కును దాటేసింది. గడచిన 48 గంటల్లోనే 769 కొత్త కేసులు నమోదయ్యాయి. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 65 మంది మరణించినట్లు ఆదివారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఆరోగ్య శాఖ విడదల చేసిన తాజా డేటా ప్రకారం, కేరళలోనే అత్యధికంగా కొవిడ్ కేసులు నమోదవుతున్నాయి. ఆతర్వాత గుజరాత్, బెంగాల్, ఢిల్లీలో కేసులు ఎక్కువగా ఉన్నాయి. దేశవ్యాప్తంగా యాక్టివ్ కొవిడ్ కేసుల సంఖ్య 6,133లకు చేరింది. గత 24 గంటల్లోనే కొవిడ్ కారణంగా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య

>>2



ఆదివారం మీడియా సమావేశంలో మంత్రులు కొల్లు రవీంద్ర,పి.నారాయణ, కొలుసు పార్ధసారధి

## మచిలీపట్నం బీచ్‌కు జాతీయ ఖ్యాతి

### బీచ్ ఫెస్టివల్ చరిత్రాత్మకం: మంత్రులు కొల్లు రవీంద్ర, నారాయణ, పార్ధసారథి

### కనువిందు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్టణం శివారులోని మంగినపూడి సముద్ర తీరం సాగర ఉత్సవం ప్రజలకు ఉత్సాహన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తోంది. ఆదివారం ఈ ఉత్సవాలు నాలుగవ రోజుకు చేరుకున్నాయి. పలు నగరాలు, పట్టణాల నుంచి జనం ఇక్కడికి తరలివస్తున్నారు. ఉత్సవాల్లో కీలకమైన సాంస్కృతిక ఉత్సవాలు సాయంత్రం ఆరంభమై మరుసటి రోజు సాగుతున్నాయి, చివరి రోజు కావడంతో చలనచిత్ర. రంగస్థల నటులతోను, రియాల్టి షో కళాకారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు తరలివస్తున్నారు. ఇక మంగినపూడి బీచ్‌ను దేశంలోనే ఒక గుర్తింపు గల బీచ్‌గా తీర్చి దిద్దుతామని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మసూల బీచ్ ఫెస్ట్2025 వేడుకల పర్యవేక్షణలో మంత్రి కొల్లు రవీంద్ర ,పురపాలక శాఖా మంత్రి పి,నారాయణ పర్యటించారు. మంత్రితో పాటు రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు తదితరులున్నారు. మంత్రి రవీంద్ర మాట్లాడుతూ మంగినపూడి బీచ్‌లో మసులా ఫెస్ట్ 2025 కు సందర్శకులు విశేషంగా లక్షలాది ప్రజలు నిత్యం తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. బీచ్ ఫెస్టివల్‌లో భాగంగా ఏర్పాటు చేసిన వాటర్ స్పోర్ట్స్, పారా గ్లైడింగ్, హెలీ రైడింగ్, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్ పోటీలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయన్నారు. సాయంత్రం సమయంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక

>>2

9-6pg2exHMNWJQE.qxd:9-6pg2exHMNWJQE.qxd 01/01/01 7:47 AM Page 1





హైదరాబాద్‌లో ఆదివారం ప్రారంభమైన చేప ప్రసాదం కోసం పెద్ద సంఖ్యలో బారులు తీరిన ప్రజలు

# ఆర్డీటీ కష్టాలు తీర్చండి

## రాజకీయాలకు అతీతంగా ఆర్డీటీ పరిరక్షణ యాత్ర

## మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి వెల్లడి

**అనంతపురం, జూన్ 8 ప్రభాతవార్త బ్యూరో:** ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ కోసం తెలుగుదేశం వారు విమర్శలు చేయడం మాని రాజకీయాలకు అతీతంగా కలిసిరావాలని, ఆర్డిటి పరిరక్షణ కోసం పాదయాత్ర నిర్వహిస్తున్నామని వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి వెల్లడించారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్‌ఎ అనుమతులను రెన్యువల్ చేసే విషయంలో జాప్యం జరుగుతోందని ఆయన విమర్శించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర ఆదివారం శెట్టూరు మండలంలో కొనసాగింది. బచ్చేహళ్లి నుంచి ప్రారంభమై లక్ష్మంపల్లి వద్ద ముగిసింది. వైఎస్సార్సీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, వైఎస్సార్సీ నేత ఉమామహేశ్వర నాయుడు, పలువురు వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్డీటీ ఇక్కడి పేదల జీవితాలతో ముడిపడి ఉన్న సంస్థ అని తెలిపారు. తలారి రంగయ్య చేస్తున్న పాదయాత్ర రాజకీయ లబ్ధి కోసం కాదని స్పష్టం చేశారు.

ఈ పాదయాత్రకు అన్ని రాజకీయ పక్షాలు కలిసిరావాలని కోరారు. ఆర్డీటీ సంస్థ ఇబ్బందుల్లో ఉంటే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మాటలకే పరిమితం అవుతున్నారని దుయ్యబట్టారు. వైసీపీ హయాం నుంచే ఆర్డీటీకి ఇబ్బందులు ప్రారంభం అయ్యారని తమపై విమర్శలు చేయడంపై అనంత వెంకటరామిరెడ్డి ధీటుగా బదులిచ్చారు. వైసీపీ హయాంలో ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ విషయంలో ఎన్నడూ ఇబ్బంది కలగలేదని గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే సమస్య జఠిలమైందన్నారు. ఆర్డీటీ సంస్థ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకలో అనేక గ్రామాల్లో సేవలు అందిస్తోందని చెప్పారు. 55 ఏళ్లుగా వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సేవలు మరువలేనివన్నారు. నిస్వార్థంగా సేవలు అందిస్తున్న ఆర్డీటీకి విదేశీ సంస్థల నుంచి విరాళాలే కీలకమని తెలిపారు. ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్‌కు ఆటంకాలు కలగడం వల్ల ఎంతో మంది పేదలకు నష్టం కలుగుతోందన్నారు. ఇప్పటికే ఆర్డీటీ సెట్ నిలిచిపోవడంతో పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను చేరువ చేసే కార్యక్రమం నలిచిపోయిందని తెలిపారు. ఇతర సేవలపై కూడా ప్రభావం పడుతోందని.. రెండు నెలలుగా ఆర్డీటీ కోసం ఆందోళనలు జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు మాటలకే పరిమితం అవుతున్నారని విమర్శించారు. ఆర్డీటీ సంస్థ తన సేవలను మొదటగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ప్రారంభించిందని, అందుకే మాజీ ఎంపీ రంగయ్య జూన్ 4వ తేదీన కళ్యాణ్ దుర్గం నియోకజవర్గంలో ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర ప్రారంభించారని స్పష్టం చేశారు. మొదట్లో అధికార పార్టీ నేతలు ఆటంకాలు కలిగించినా ప్రజల మద్దతుతో ఈరోజు నిరాటంకంగా పాదయాత్ర కొనసాగుతోందని చెప్పారు. ఓడిపోయిన పార్టీ ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం ఆర్డీటీని వాడుకుంటోందని అధికార పార్టీ నేతలు తమపై విమర్శలు చేయడం తగదన్నారు. తాము అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాపక్షంగా ఉంటామని స్పష్టం చేశారు.

# ఇంటర్ విద్యార్థిని హత్య

>> ర్థిని తల్లి కన్నీరు మున్నీరుగా ఏడుస్తోంది. వివరాల్లోకి వెళ్తే అనంతపురం నగరంలోని రామకృష్ణ కాలనీకి చెందిన తన్మయ నగరంలోని ఒక ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. ఈ నెల 4వ తేదిన విద్యార్థిని తన్మయ తప్పిపోయింది. మిస్సింగ్‌కు గల కారణాలు తెలియకపోవడంతో తన్మయ తల్లిదండ్రులు 4వ తేదినే అనంతపురం వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే తన్మయ ఆనవాళ్లు దొరకడం లేదు. ఈ నేపథ్యంలో ఆదివారం రోజు అనంతపురం జిల్లా కూడేరు మండలం శివారులోని ప్రముఖ ప్రైవేట్ స్కూల్ సమీపంలో తన్మయ శవమై కనిపించింది. దీంతో సంఘటన స్థలంలో తన్మయ మృతదేహాన్ని పరిశీలిస్తే దుండగులు దారుణంగా, పైశాచికంగా వ్యవహరించినట్లు అర్థమవుతోంది. బీరు సీసాలతో కొట్టి పెట్రోల్ పోసి కాల్చి వేసినట్లు తెలుస్తోంది. నగరంలోని వివేకానంద కాలనీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న తన్మయను దుండగులు దారుణంగా హత్య చేయడం విద్యార్థుల కళ్లల్లో ఆందోళన కనిపిస్తోంది. ఒకరిపై అనుమానం ఉందని విద్యార్థిని తల్లిదండ్రులు చెప్పినప్పటికీ పోలీసులు పట్టుకోలేదని, ఈ సంఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆ విద్యార్థిని తల్లిదండ్రులతోపాటు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంలో వన్‌టౌన్ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ స్పందిస్తూ విద్యార్థి తన్మయ కనపడటం లేదని 4వ తేదీన తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తే అదే రోజు మిస్సింగ్‌కేసు నమోదుచేసి విచారణ చేపట్టామన్నారు. అనుమానితున్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని విద్యార్థిని ముగ్గురు యువకులతో పరిచయం ఉన్నట్లు సమాచారం ఉందని, వారి కోసం గాలిస్తున్నామన్నారు. ఒకరిని అదుపులోకి తీసుకున్నామని, మరో ఇద్దరి కోసం గలిస్తున్నట్లు ఆయన తెలిపారు. కూడేరు ప్రాంతంలో మణిపాల్ స్కూల్ వెనుకభాగంలో బీరు బాటిల్‌తో విద్యార్థి తల పగలగొట్టి హత్య చేశారని, ఈ హత్య సంఘటనలో ఎంత మంది ఉన్నారన్నది విచారణ తరువాత తేలుస్తుందని సిఐ తెలిపారు.

# అధిక ప్రాధాన్యం

>> చిన సేవలను ఆయన ఈసందర్భంగా ప్రస్తావించారు. నిరుపేదలు, రైతులు, యువత లక్ష్యంగా అనేక సంక్షేమ, ఆర్థికలబ్ది పథకాలను అమలుకు తెచ్చినట్లు మోడీ వివరించారు. మహిళల సంక్షేమంకోసమే 1.81 లక్షలకోట్ల రూపాయలతో మిషన్‌పోషన్ 2.0.,గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, కౌమారదశ బాలికలు, పిల్లలకు పోషకాహారం వంటి వాటిని గణనీయంగా అమలుచేసినట్లు మోడీ తన విడియోలో వివరించారు. అంగన్‌వాడికింద వేలాదిగా అంగన్‌వాడీ కేంద్రాలను అప్‌గ్రేడ్‌చేసినట్లు చెప్పుకొచ్చారు. లింగనిష్పత్తి బేరీజు వేస్తూ బాలికల విద్య కూడా పెరిగింది. సుకన్య సమృద్ధియోజనలో 4.2 కోట్లకుపైగా కుటుంబాలు తమ కుమార్తెల భవిష్యత్తును సురక్షితంగా ఉంచడంలో సహాయపడిందని అన్నారు. ప్రధాని ముద్రయోజనతో 52కోట్లకుపైగా రుణఖాతాల్లో 68శాతం మహిళలకే మంజూరుచేసినట్లు తెలిపారు. స్టాండ్‌అప్ ఇండియాకింద మంజూరుచేసిన రుణాల్లో 83శాతం మహిళా వ్యవస్థాపకులకే అందించామని, దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, లక్‌పతి దీదీ కార్యాచరణద్వారా 1.48 కోట్లకుపైగా గ్రామీణ మహిళలు లక్షాధికారులయ్యేందుకు తోడ్పాటునిచ్చినట్లు ఎన్డీయే కూటమి ప్రభుత్వం 11 ఏళ్ల ప్రగతినివేదికను విడుదలచేసింది. జమ్ముకాశ్మీర్‌లో 370వ అధికరణం రద్దు, ట్రిపుల్ తలాక్‌రద్దు, చట్టబద్ధమైన వివాహ వయస్సు 21ఏళ్లకు పెంచడం, 26 వారాలా ప్రసూతి సెలవు, సమాన ఆస్తిహక్కులు అన్నీ వమిళలక చట్టబద్ధంగా సామాజికంగా సాధికారత కల్పించే మైలురాయిగా మార్పులు తెచ్చినట్లు మోడీ ప్రస్తావించారు.

# అమరావతిపై నీచ వ్యాఖ్యలా?

>> నడయాడిన ప్రాంతమిది. మహాయాన బౌద్ధం ముఖ్య సంప్రదాయంగా ఆ ధర్మం విస్తరించింది. ఆ సంప్రదాయంతోపాటు ఇతర సంప్రదాయాలూ ఇక్కడ ఆదరణ పొందాయి. కాబట్టే ఈ ప్రాంతాన్ని బౌద్ధులు పవిత్రంగా భావిస్తారు. నాటి అమరావతి శిల్పకళారీతి.. బౌద్ధం విస్తరించిన శ్రీలంక, ఆగ్నేయాసియా దేశాల్లో అదరణ పొందింది. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన ఈ ప్రాంతంపై నీచ వ్యాఖ్యలు చేసే వ్యక్తులు ఆ ధర్మాలను విశ్వసించేవారి గురించి ఎప్పుడైనా ఆలోచించారా కుల ముద్రలు వేశారు... మహిళలను అవమానిస్తున్నారు. రాజధానిపై గత పాలకుడు, ఆయన సహచరులు కుత్సితమైన వ్యాఖ్యలు చేస్తూ అమరావతి ప్రతిష్టను దిగజార్చాలని చూశారు. రాజధానిని శ్మశానంతో పోల్చారు. కుల ముద్ర వేశారు. భూములు ఇచ్చిన రైతులు దీక్షలు చేస్తే తమ రాజకీయ బలంతో అణచివేసే ప్రయత్నం చేసి కేసులుపెట్టి వేధించారు. రాజధాని కోసం భూములు ఇచ్చినవారిలో 32 శాతం ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల రైతులు ఉన్నారు. తాము భూములు ఇచ్చాము, రాజధాని ఇక్కడే ఉండాలని దీక్షలు చేసిన సదరు సామాజిక వర్గంవారిపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయించి ఇక్కట్ల పాల్జేసింది గత ప్రభుత్వం. 14 శాతం బీసీ రైతులు, 20 శాతం రెడ్డి సామాజిక వర్గం, 18 శాతం కమ్మ, 9 శాతం కాపు, 3 శాతం ముస్లిం రైతులు భూములు ఇచ్చారు. టీవీ ఛానెల్ ద్వారా రాజధాని ప్రాంత మహిళలపై నీచ వ్యాఖ్యలు చేయించారు. అంటే అక్కడ ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర సామాజిక వర్గాల మహిళలందరినీ అవమానించడమే కదా? అమరావతి ప్రాంత చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతను అవహేళన చేయడమే కదా? ఈ ప్రాంతంపై కక్షపూరితంగా, ప్రజా రాజధానిగా అభివృద్ధి చేస్తున్న ప్రాంతంపై చెడు ముద్ర వేయడమే ఆ ముఠా దురుద్దేశంగా కనిపి స్తోంది. ఈ విధంగా కుట్రలు చేసి దుష్ప్రచారం చేసిన వ్యక్తులపైనా, వారి వెనుక ఉన్నవారిపైనా రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. నీచ వ్యాఖ్యలు చేసినవారిపై చట్ట ప్రకారం చర్యలకు పోలీసులు ముందుకు వెళ్తారు. రాష్ట్ర రాజధాని మీద కుట్రలు చేసేవారిపై కఠిన చర్యలు తప్పవు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అభివృద్ధి చేస్తున్న అమరావతి ప్రాంతంపై ఒక ఛానెల్‌లో విశ్లేషకుడు, జర్నలిస్టు ముసుగులో ఒక వ్యక్తి చేసిన దారుణ వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృతమైన కుట్ర దాగి ఉంది. ఈ విషయాన్ని ప్రజలు, అధికార యంత్రాంగం లోతుగావిశ్లేషించాలి. ఆ మాటలను ఒక వ్యక్తి చేసిన వ్యాఖ్యలుగా చూడవద్దు. ఆ ఛానెల్ కూడా ఆ వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు, అవి సదరు వ్యక్తి అభిప్రాయం, మాకు మహిళలంటే ఎంతో గౌరవం అంటూ తప్పించుకోలేదు. వాటిని ప్రసారం చేయడమే కాదు చర్చ సందర్భంలో కనీసం ఖండించి, తప్పుబట్టలేదు. అంటే ఆ చర్చ వెనుక నీచ భాషతో రాజధాని ప్రాంతాన్ని, అక్కడ నివసిస్తున్న మహిళలను, ఈ ప్రాంత చారిత్రక నేపథ్యాన్ని, విలసిల్లిన బౌద్ధాన్నీ అవమానించి అవహేళన చేయాలనే కుటిల యత్నం దాగి ఉందనే విషయాన్ని అందరూ గుర్తించాలి అన్నారు.

# సహించం

>> సిఎం చంద్రబాబు సమావేశంలో వివరించారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా విశాఖపట్నంను అభివృద్ధి చేస్తున్నామని, విశాఖ మోడల్‌ను అమరావతి, తిరుపతి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలని కోరారు. డిజిటల్ గవర్నెన్సులో గూగుల్ ఎఐ టెక్నాలజీ వినియోగిస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్‌బుక్ క్రియేట్ చేస్తున్నామని వివరించారు. టాటా ఇన్నోవేషన్ హబ్, ఎఐ ఆధారిత పాలనతో రాష్ట్రం స్టార్టప్‌లకు, ఉద్యోగ సృష్టికి మార్గదర్శకంగా మారిందని అభిప్రాయపడ్డారు.

పెట్టుబడులు, తయారీ, ఎగుమతులు, ఉద్యోగ సృష్టివంటి అంశాలపై దృష్టిపెట్టి, పిపిపి ప్రాజెక్టులకు కేంద్రం వయబిలిటీ గ్యాఫ్ ఫండింగ్‌కు మద్దతుగా ఉండటంతో జిడిపి వృద్ధికి దోహదపడుతుందని సిఎం అన్నారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్‌తో దేశంలో వృద్ధుల శాతాన్ని తగ్గించుకునే అవకాశం ఉందన్నారు. ఈఉద్దేశంతోనే స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన రద్దు, మాతృత్వ సెలవులు పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. వికసిత భారత్2047కి ఎపి వాటాగా 2047 కల్లా 2.4 లక్షల కోట్ల డాలర్ల జీఎస్‌డీపీ సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సిఎం వెల్లడించారు. ఇందుకోసం చతుర్ముఖ వ్యూహం అనుసరించనున్నట్లు తెలిపారు. తూర్పు తీరాన్ని ఆధారంగా చేసుకొని రాష్ట్రాన్ని ఆగ్నేయా సియా ముఖద్వారంగామారుస్తామని ప్రకటించారు.

# రూ. 8.5 కోట్లు

>> రంలో వచ్చాక ఎన్టీఆర్ సుజల పథకానికి పేరు, రంగులు మార్చారు. అయితే ప్రజలకు మాత్రం నాణ్యమైన తాగునీటిని అందించడంలో విఫలయ్యారు. నీటి ధరసైతం రూ5లకు పెంచినా కేవలం కొన్ని చోట్ల మాత్రమే నీటిని సరఫరా చేయడంతో ప్రజలు పెదవి విరిచారు. ఎన్టీఆర్ సుజల ప్లాంట్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో నీటి పంపిణీ వ్యవస్థ చాలావరకు తగ్గిపోయింది. మరలా సిఎంగా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టడంతో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఎన్టీఆర్ సుజలప్లాంట్ల పునరుద్ధరణకు దాదాపు రూ 11కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపగా ప్రభుత్వం రూ.8.5కోట్లను మంజూరు చేసింది.

## వారం - వర్జ్యం

తేది : 09-06-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
త్రయోదశి ఉ.9.35
విశాఖ మ.3.29
వర్జ్యం రా.7.54-9.40
దు.ము.1) మ.12.34-1.26, 2) మ.3.11-4.03
శుభ సమయం : ఉ.5.30-6.15
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** కాంట్రాక్టులు పొందుతారు. సాహిత్యాలపై ఆసక్తిచూపుతారు. సంతానం నూతన ప్రయత్నాలు పొందుతారు.

**వృషభం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి పట్టింది బంగారంగా వుంటుంది.

**మిథునం:** కోర్టుకేసుల నుండి బయటపడతారు. ఇంటి నిర్మాణ ఆలోచనలు ముమ్మరంచేస్తారు.

**కర్కాటకం :** ఇతరుల విషయంలో జోక్యం తగదు. విద్యార్థులు అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**సింహం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. సోదరుల నుండి కీలక సమాచారం.

**కన్య :** రాజకీయ, పారిశ్రామిక, సినిమా రంగాలలోని వారు అనూహ్య మైన అవకాశాలు పొందుతారు.

**తుల :** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి.

**వృశ్చికం:** సంఘంలో గౌరవమర్యాదలు పొందుతారు. విలువైన వస్త్ర, ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**ధనుస్సు:** చిరకాల సమస్యల నుండి బయటపడతారు. ఆరోగ్య, వాహనాల విషయాలలో చాలా జాగ్రత్త అవసరం.

**మకరం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సోదరుల నుండి ధన లాభం పొందుతారు.

**కుంభం:** ఉద్యోగాలలో చికాకులు ఎదురైనా అధికమిస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 25 జిల్లాల్లో క్రికెట్ స్టేడియంలు

>> ఎసిఎ అపెక్స్ సభ్యులతో పాటు, డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు, ఇంటర్నేషనల్ ప్లేయర్స్ పాల్గొన్నారు. జనరల్ బాడీ మీటింగ్ అనంతరం ఎసిఎ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్, అపెక్స్ సభ్యులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎసిఎ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ 72వ యాన్యువల్ జనరల్ బాడీ మీటింగ్‌కి ఎసిఎ సభ్యులందరూ హాజరయ్యారన్నారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఏకగ్రీవంగా ఆమోదించటం జరిగిందన్నారు. ఎసిఎ అధ్యక్షుడిగా తన ఆధ్వర్యంలో జరిగిన మొదటి యాన్యువల్ జనరల్ బాడీ మీటింగ్ చాలా బాగా జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. ఎనిమిది నెలల క్రితం ఎంపికైన ఎసిఎ అపెక్స్ బాడీ ఎన్నికైన దగ్గర నుంచి క్రీడాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. వైజాగ్ లో ఎసిఎవిడిసిఎ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఐపిఎల్ మ్యాచులు జరిగే విధంగా స్టేడియంను కేవలం 45 రోజుల్లో ఆధునీకరణ పనులు పూర్తి చేశామన్నారు. వైజాగ్‌లో నాలుగు ఐపిఎల్ మ్యాచులు కేటాయించాలనికోరగా, సమయభావంవల్ల రెండుమ్యాచులు మాత్రం జరిగాయన్నారు. స్టేడియం ఆధునీకరణ పనులు చూసి బిసిసిఐ ప్రతినిధులు, ఐసిసిఐ చైర్మన్ జైషా కూడా సంతృప్తి వ్యక్తం చేయటంతో పాటు, జైషా బిసిసిఐకి వైజాగ్ స్టేడియంకి మరిన్నీ మ్యాచులు కేటాయించాలని సూచించటం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా వైజాగ్ స్టేడియంలో ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచులు 5 శాంక్షన్ అయినట్లు తెలిపారు. అదే విధంగా ఇంటర్నేషనల్ వన్డే క్రికెట్ మ్యాచ్ శాంక్షన్ కాబోతుందని తెలిపారు. ఎసిఎలో రాబోయే కాలంలో క్రీడాకారులను తయారు చేయటమే కాకుండా క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలు, వసతులు కల్పించి వారిని ప్రోత్సహించటమే ధ్యేయంగా పనిచేయనుందన్నారు. రాష్ట్రంలో క్రికెట్ మ్యాచుల నిర్వహణకు ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయాల్సిన అవసరం వుందన్నారు. వైజాగ్ లాంటి మంచి స్టేడియం తయారు చేస్తేనే క్రికెట్ మ్యాచులు జరగటంతోపాటు ఫ్రాంఛైజీలుకూడా ఆసక్తి చూపిస్తాయన్నారు. వైజాగ్ స్టేడియంను మరింతగా రెడీచేసి మరిన్నీ మ్యాచులు, మరిన్నీ ఫ్రాంఛైజీలువచ్చే విధంగా కృషి చేస్తామన్నారు...గత ఎనిమిది నెలలుగా ఎసిఎ చేసినకృషిని జనరల్ బాడీ మీటింగ్ వచ్చిన సభ్యులు అభినందించారన్నారు. క్రికెట్ క్లబ్‌లు కూడా క్రికెట్ పోటీలు నిర్వహించాలని కోరగా సభ్యులు ఆ ప్రతిపాదనను ఏకగ్రీవంగా అంగీకరించారని తెలిపారు.. ఇక నుంచి అన్ని జిల్లా క్రికెట్ అసోసియేషన్స్ గ్రౌండ్స్‌లో ఏడాదిలో 200రోజులు క్రికెట్ మ్యాచ్‌లు జరిగే విధంగా ప్రణాళిక రూపొందించటం జరిగిందన్నారు. అంతర్జాతీయ క్రికెట్ స్టేడియానికి 65 ఎకరాలు అమరావతి రాజధాని ప్రాంతంలో నిర్మించబోయే స్పోర్ట్స్ సిటీలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వుంటుందని ఎసిఎ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ క్రికెట్ స్టేడియం గురించి రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతున్నట్లు తెలిపారు. మంచి వసతులు వున్న స్టేడియం అంతర్జాతీయ స్థాయిలో వుండేవిధంగా నిర్మించాలని సంకల్పంతో సిఎం చంద్రబాబు వున్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని 65 ఎకరాలు అడగటం జరిగిందన్నారు. అహ్మదాబాద్ స్టేడియం తర్వాత లక్షమంది వీక్షించే విధంగా అమరావతి రాజధాని ప్రాంతంలో స్టేడియం నిర్మించాలనేది ఎసిఎ ఆలోచన అని చెప్పారు. ఇప్పటికే ఈ అంశంపై ఎసిఎ సెక్రటరీ సానా సతీష్, మంత్రి నారా లోకేష్ సహాయంతో ఐసీసీఐ చైర్మన్ జైషా, బిసిసిఐతో ప్రాథమిక చర్చలు చేయటం జరిగిందన్నారు. త్వరలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కి స్థలం రాగానే దానిపై నిర్ణయం జరుగుతుంది. బిసిసిఐ సూత్ర ప్రాయంగా అంగీకారం తెలిపిందన్నారు.

**తొలిసారి రాష్ట్రంలో వరల్డ్ కప్ క్రికెట్ పోటీలు :**

సానా సతీష్ ఈ సమావేశంలో ప్రతి జిల్లాలో క్రికెట్ స్టేడియం కోసం ప్రత్యేకంగా చర్చించటం జరిగిందని ఎసిఎ సెక్రటరీ సానా సతీష్ తెలిపారు. ప్రతి జిల్లాలో క్రికెట్ గ్రౌండ్ డెవలప్ చేయాలని డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ వాళ్లు ప్రపోజల్ ఇవ్వటం జరిగిందని, ఆవిధంగా ఎసిఎ కృషి చేస్తుందన్నారు. ఎపిలో తొలిసారి వరల్డ్ కప్ పోటీలు జరగనుండటం ఆనందంగా వుందన్నారు. ఉమెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ పోటీలు సెప్టెంబర్ అక్టోబర్‌లో జరుగుతాయన్నారు. ఐదు మ్యాచులు కేటాయించినందుకు బిసిసిఐ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎసిఎ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్లకు ఏడాదికి ఇచ్చే ఫండ్‌ను రూ. డబుల్ చేయటం జరిగిందన్నారు. లోకల్ క్రికెట్ డెవలప్మెంట్ కోసం ఇచ్చే ఫండ్‌ను 20 లక్షల నుంచి 40 లక్షలు పెంచటం జరిగిందన్నారు.దీనివల్ల క్రికెట్ మరింతగా అభివృద్ధి చెందుతుందని. ఎక్కువగా క్రికెట్‌పోటీలుజరుగుతాయన్నారు. వైజాగ్ స్టేడియం 45 రోజుల్లో ఆధునీకరణ పనులు పూర్తి అయ్యే విధంగా సహకరించినందుకు అపెక్స్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పి.వెంకట రమా ప్రశాంత్, ట్రెజరర్ దండుమూడి శ్రీనివాసరావు, కౌన్సిలర్ దంతు విష్ణు తేజ, మేల్ రిప్రజెంటేటివ్ ప్రసన్న కుమార్, ఫిమేల్ రిప్రజెంటేటివ్ గీత , ఇంటర్నేషనల్ ప్లేయర్స్ ఎమ్మెస్ కే ప్రసాద్, ఆర్. కల్పన డిస్ట్రిక్ క్రికెటర్ అసోసియేషన్ ప్రతినిధులు, అపెక్స్ సభ్యులు పాల్గొన్నారు.



ఆదివారం మచిలీపట్నం బీచ్‌లో నిర్వహించిన దశావతారం నృత్య రూపకంలో దృశ్యం

# మచిలీపట్నం బీచ్‌కు జాతీయ ఖ్యాతి

>> కార్యక్రమాలను వేలాదిగా తిలకించటం గర్వంగా ఉందన్నారు. బీచ్‌లో రక్షణ ఏర్పాట్లపై అధికారులు తీసుకుంటున్న శ్రద్ధ అభినందనీయమన్నారు. అనంతరం కయా కింగ్ పోటీలను మంత్రి రవీంద్ర తిలకించారు.. ఈ సందర్భంగా అర్జున అవార్డు గ్రహీత, కయా కింగ్ కోచ్ జయంత కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ అంతర్జాతీయ పోటీలను సైతం మంగినపూడి బీచ్ లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తామన్నారు. క్రీడ ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని టూరిజం హబ్‌గా, స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న సిఎం ఆదేశాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ ప్రాంతంలో వాటర్ స్పోర్ట్స్ క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని వారిలోని ప్రతిభను వెలికి తీసి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే సంక్షేమ, అభివృద్ధిపై దృష్టి పెట్టడంతో మన రాష్ట్రానికి పెట్టుబడులు తరలి వస్తున్నాయన్నారు. మంగినపూడి బీచ్ పేరు దేశమంతా మార్మోగిపోయేలా ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. మచిలీపట్నం నుండి బీచ్ వరకు ఉచిత బస్సులు ఏర్పాటు చేశామన్నారు. మచిలీపట్నం బీచ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బీచ్ ఫెస్టివల్‌కి నిర్వహణకు సంబంధించి సిఎం నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారన్నారు. అమరావతి మహిళలపై జరుగుతున్న దుష్ప్రచారంపై మాట్లాడుతూ దుర్మార్గమైన వ్యక్తులు ఇటువంటి మాటలు మాట్లాడతారన్నారు. మున్సిపల్ వ్యవహారాలశాఖ మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్‌ని ఎంతో అద్భుతంగా చేస్తున్నారన్నారు. 2018లో నిర్వహించిన బీచ్ ఫెస్టివల్ కి 10 లక్షల మంది వచ్చారన్నారు... ఈసారి 20 లక్షల మంది పర్యాటకులు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థ సారథి మాట్లాడుతూ కృష్ణాజిల్లా వాసిని అయినా బీచ్ ఫెస్టివల్ ఇంత ఘనంగా చేస్తారని ఎప్పుడూ చూడలేదన్నారు. కేవలం 5 రోజులకే ఇంత మంది పర్యాటకులు వస్తే ఇక్కడ శాశ్వత ఏర్పాట్లు చేస్తే ఎంత మంది నిత్యం వస్తారన్నారు. టూరిజం అభివృద్ధి చేస్తే రాష్ట్ర జిడిపి పెరుగుతుందన్నారు.

**భారీగా తరలి వస్తున్న పర్యాటకులు**

మంగినపూడి సముద్ర తీరంలో ఉత్సవాలు కోలాహలం కొనసాగుతున్నాయి. మసులా బీచ్ ఫెస్టివల్ 3వ రోజూ రెట్టించిన ఉత్సాహంతో పర్యాటకుల సందడి చేశారు. ప్రజలు ఎండను సైతం లెక్క చేయకుండా.. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా.. హెలీ రైడ్, పార గ్లైడింగ్ ను ఎక్కి సరికొత్త అనుభూతి చెందారు. వాటిలో రైడింగ్ చేసేందుకు పర్యాటకులు అధిక సంఖ్యలో క్యూ కడుతున్నారు. మరోవైపు చిన్నారులే కాకుండా పెద్దలు సైతం గుర్రపు స్వారీ చేసేందుకు ఆసక్తి చూపారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల

# ఎపి సిఎం, డి.సిఎం సంతాపం

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపికి చెందినప్పటికి హైదరాబాద్‌లో స్థిరపడిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'ఎక్స్' పోస్టులో వెల్లడించారు.ఆయన మృతి ఆశనిపాతం అన్నారు. టిడిపితో ఆయన రాజకీయ జీవితం ఆరంభమైందన్నారు. టిడిపి తరుపునే ఆయన మొదట ఎంఎల్ఎగా గెలిచారన్నారు.రాష్ట్ర విభజననంతర పరిస్థితులు, ఇతర అంశాల కారణంగా రాజకీయంగా మరో పార్టీ నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారన్నారు.గోపినాథ్ సైద్ధాంతికంగా టిడిపి పట్ల పరిపూర్ణ అభిమానం కలిగి ఉండేవారన్నారు.ఆయన నిబద్ధత కలిగిన ప్రజానేత అన్నారు.

మాగంటి మృతి పట్ల ఎపి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేసారు.గోపినాథ్ మరణం జీర్ణించుకోలేని పరిస్థితన్నారు.గోపినాథ్ మృతి పట్ల మంత్రి నారా లోకేష్ సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి నివాళిని అర్పించారు గోపినాథ్ కృష్ణాజిల్లాకు చెందినవారు. హైదరాబాద్‌లో స్థిరపడ్డారు.ఆయన మృతికి విజయవాడ తూర్పు శాసనసభ్యుడు గద్దె రామ్మోహనరావు,నందిగామ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య, గన్నవరం శాసనసభ్యుడు యార్లగడ్డ వెంకట్రావు. మైలవరం ఎంఎల్ఏ వసంత కృష్ణప్రసాద్ విచారం వ్యక్తం చేసారు.

# ఆరువేలు దాటిన కరోనా కేసులు

>> శాఖ సూచించింది. ప్రస్తుతం కేరళలో అత్యధికంగా 1950, గుజరాత్ 822, బంగాల్ 693, ఢిల్లీ 686, మహారాష్ట్ర 595 కేసులు నమోదయ్యాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో 81, తెలంగాణలో 10 కొవిడ్ కేసులు నమోదయ్యాయి. కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలోనే అన్ని రాష్ట్రాల్లో వైద్య సౌకర్యాల తనిఖీ కోసం మాక్ డ్రిల్ నిర్వహించాలని అన్ని రాష్ట్రాలకు సూచించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. అంతేకాకుండా ఆక్సిజన్, ఐసోలేషన్ వార్డులు, వెంటిలేటర్లు, అత్యవసర వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై అంచనా వేసేందుకు ఇటీవల హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సునీతా శర్మ అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కొవిడ్ కేసులు పెరుగుతున్న కారణంగా పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని చర్యలను తీసుకుంటున్నమని డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ సునీత శర్మ పేర్కొన్నారు. విపత్తు నిర్వహణ సెల్, అత్యవసర నిర్వహణ సెల్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్,ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రులు, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రైల్వే విద్యుదీకరణకు రూ. 6150 కోట్లు

>> ద్వారా 25రాష్ట్రాలలో విద్యుదీకరణ వందశాతం మైలురాయిని అధిగమించింది. అలాగే రాజస్థాన్‌లో 98.57 శాతం,కర్ణాటక 96.49శాతం, తమిళనాడు-95.69శాతం, గోవా-91.44శాతం, అస్సాం-86.31 శాతం చొప్పున మొత్తం 68.952లు ఆర్‌కెఎంలను మణిపూర్-13కి.మీల మేర పూర్తి చేయాల్సి ఉంది. వెరసి మొత్తంగా 68,952ఆర్‌కెఎంలను విద్యుదీకరించడం ద్వారా 98.88బ్రాడ్‌గేజ్ రూట్ కి.మీలను విద్యుదీకరించారు. మిగిలిన రైలు మార్గాన్ని 2026నాటికి దేశవ్యాప్తంగా వందశాతం విద్యుదీకరించనున్నట్లు రైల్వే బోర్డు అధికార వర్గాలు తెలిపాయి. రైల్వే జోన్‌ల వారిగా పరిశీలిస్తే సెంట్రల్ రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే,ఈస్ట్ సెంట్రల్ రైల్వే,కొంకణ్ రైల్వే,మెట్రో రైల్వే,నార్త్ సెంట్రల్ రైల్వే,నార్త్ ఈస్ట్రన్ రైల్వే, నార్ధన్ రైల్వే,దక్షిణ మధ్య రైల్వే,సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే,ఆగ్నేయ రైల్వే, వెస్ట్ సెంట్రల్ రైల్వే,వెస్ట్రన్ రైల్వే జోన్‌లలో వందశాతం విద్యుదీకరణ పూర్తి కాగా నార్త్ వెస్ట్రన్ రైల్వేలో 98శాతం, సదరన్ రైల్వే-97,నైరుతి రైల్వే 95శాతం, ఈశాన్య సరిహద్దు రైల్వేలో 92శాతం మేర మొత్తం భారతీయ రైల్వేలో 98.88 విద్యుదీకరణ పూర్తి అయ్యింది.

## వచ్చే యేడాది జూన్ నుంచి బందరు పోర్టు కార్యకలాపాలు!

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** బందరు పోర్టు కార్యకలాపాలు వచ్చే ఏడాది జూన్ నుంచి ప్రారంభమవుతాయని గనులు, భూగర్భం, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ఆదివారం మసూల బీచ్ ఫెస్టివల్ ముగింపు కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్య ప్రసాద్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. 2014లో కొత్తగా ఎమ్మెల్యే అయిన తరువాత బందరు అభివృద్ధికి ఏం చేయాలి అని ఆలోచించానన్నారు. టూరిజం పెరిగితే ఆ రాష్ట్ర జిడిపి పెరుగుతుందని చెప్పారు. కొన్ని దేశాలు టూరిజంపై ఆధారపడి ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 2026 జూన్ తరువాత పోర్టు నుంచి కార్యకలాపాలు ప్రారంభమవుతాయన్నారు. పల్లె తుమ్మలపాలెం వద్ద 7 వేల ఎకరాలు భూమి ఉందని.. అక్కడ క్రిటికల్ మినరల్ ప్లాంట్‌ను తీసుకువస్తామని చెప్పారు. తనపై అక్రమ కేసు పెట్టి 54 రోజులు రాజమండ్రి జైలులో పెట్టారని వివరించారు. ఆ సమయంలో బాధపడ్డానని.. నిద్రలేని రాత్రులు గడిపానని ఆయన గుర్తు చేసుకున్నారు.

9-6Pg3exHMNWJQEL_9-6Pg3exHMNWJQEL.qxd 6/9/2025 12:58 AM Page 1



# ప్రైవేటు ఎలక్ట్రీషియన్లకు సేఫ్టీకిట్లు

## 325 మందికి పంపిణీ చేసిన డిసిఎం పవన్‌కళ్యాణ్



ప్రైవేటు ఎలక్ట్రీషియన్లకు సేఫ్టీ కిట్లు పంపిణీ అనంతరం వారితో పవన్ కళ్యాణ్

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రమ జీవుల స్వేదమే దేశానికి నిజమైన సంపదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.వారి అభ్యున్నతి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు ప్రాణాలు పణంగాపెట్టి పని చేసే ఎలక్ట్రీషియన్లకు రక్షణ, భద్రత చాలా ముఖ్యమని అన్నారు. నిరుద్యోగ యువత కోసం పిఠాపురం నియోజకవర్గంలో ప్రతి మూడు నెలలకోసారి జాబ్ మేళా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఆదివారం జనసేన క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 325 మంది ప్రైవేటు ఎలక్ట్రీషియన్లతో సమావేశమయ్యారు. పని ప్రదేశాల్లో వారి రక్షణ, భద్రత కోసం సేఫ్టీ కిట్లను అందజేశారు. ఈ సేఫ్టీ కిట్ లో ఎలక్ట్రికల్ పనులకు అవసరమైన టూల్ కిట్, రబ్బర్ హ్యాండ్ గ్లౌవ్స్, షూస్, జాకెట్ ఉన్నాయి. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "గత ఏప్రిల్ నెలలో పిఠాపురం నియోజకవర్గం మల్లం గ్రామంలో ఎలక్ట్రీషియన్ గా పని చేసే దళిత యువకుడు పల్లపు సురేష్ ప్రమాదవశాత్తు మరణించడం చాలా కలచి వేసింది. ఒకరి ఇంట్లో విద్యుత్ మరమ్మత్తు పనులు చేస్తూ విద్యుదాఘాతానికి గురై సురేష్ మరణించారు. ఆయన మరణంతో కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయి నిరాధారంగా మారింది. ఒక వైపు ప్రాణం కోల్పోయి ఆ కుటుంబం దుఃఖములో ఉంటే మరోవైపు గ్రామంలో అనేక స్పర్ధలకు దారి తీసింది. రాజకీయ లబ్ధి కోసం ఆలోచించే వారు ఇలాంటి గొడవలను పెంచి పెద్దవిగా చేస్తారు. మేం మాత్రం ఇలాంటి సమస్యలను ఎలా పరిష్కరించాలి అని ఆలోచన చేస్తాము. ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసే వారికి రక్షణ, భద్రత కల్పించాలని వ్యక్తిగతంగా కోరుకునేవాడిని. సురేష్ మరణం వెనుకనున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే రెండు అంశాలు స్పష్టమయ్యాయి. ఒకటి ఆయన పేదరికం. విద్యుత్ పనులు చేసేటప్పుడు వాడే రక్షణ పరికరాలు ఆయన దగ్గర లేకపోవడంతో మరణించారు. రెండవది ప్రమాదవశాత్తు ఆయన చనిపోతే ఆతని కుటుంబానికి ఆదుకునేందుకు సరైన ఆర్థిక భద్రత లేకపోవడం. ఇటువంటి సంఘటన మళ్లీ పునరావృతం కాకూడదనే నిశ్చయంతో పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న 325 మంది ప్రైవేటు ఎలక్ట్రీషియన్లకు రక్షణ పరికరాల కిట్లను అందజేస్తున్నాము. విద్యుత్ సంబంధిత పనులు చేసేటప్పుడు ఈ రక్షణ పరికరాలను తప్పనిసరిగా వాడాలని ఎలక్ట్రీషియన్లను కోరుతున్నాను. పని ప్రదేశంలో విద్యుత్ షాక్ తో మరొకరు చనిపోకూడదు. రక్షణ ఏర్పాట్లు చేసినా ప్రాణం కోల్పోయే ప్రమాదం ఉంటే కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన ద్వారా రూ.2 లక్షలు, చంద్రన్న బీమా ద్వారా మరో రూ. 2 లక్షలు అందించే ఏర్పాట్లు చేశాం. గత ప్రభుత్వ వ్యవస్థలను అస్తవ్యస్తంగా మార్చేసింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని దారి మళ్లించింది. వ్యవస్థలను గాడిలో పెట్టడంతోపాటు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామన్నారు. పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ మాట్లాడుతూ"మూడు నెలల క్రిందట ఆటో ఢీకొని ముగ్గురు ఉపాధి శ్రామికులు మరణించారు. వారికి ప్రభుత్వ జీవో ప్రకారం చెరో రూ.50 వేలు పరిహారం అందించాం. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ పదేళ్లుగా కొనసాగుతున్న జీవోను సవరించి బాధిత కుటుంబాలకు రూ. 2 లక్షలు పరిహారం అందేలా చేశారు. అలాగే రూ. 2 లక్షలు సరిపోవని భావించిన పవన్ కళ్యాణ్ వారం రోజులపాటు ఒక డ్రైవ్ లా కోటి మంది ఉపాధి శ్రామికులకు ఇన్సూరెన్స్ చేయించారు. భవిష్యత్తులో ఉపాధి శ్రామికులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ.4 లక్షలు పరిహారం అందేలా ఏర్పాట్లు చేశారు. పిఠాపురం నియోజకవర్గంలో సురేష్ అనే ఎలక్ట్రీషియన్ ప్రమాదవశాత్తు మరణిస్తే... ఇలాంటి మరణాలు మళ్లీ సంభవించకూడదని నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లకు సేఫ్టీ కిట్లు పంపిణీ చేశారు. అలాగే వారికి రూ. 4 లక్షల పరిహారం అందేలా ఏర్పాట్లు చేస్తున్నారు. కాకినాడ జిల్లా కలెక్టర్ శ్రీ సగిలి షాన్ మోహన్ మాట్లాడుతూ"భవన నిర్మాణ కార్మికుల కోసం సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కార్మికులకు ప్రైవేట్ ఇన్సూరెన్స్ లేకపోయినా ఈ బోర్డు నుంచి పరిహారం ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తోంది. అలాగే ఈ రంగంలో పని చేసే యువతకు ప్రత్యేకంగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తామన్నారు.

**కానూరులో సెలూన్ను ప్రారంభించిన డిప్యూటీ సిఎం పవన్కళ్యాణ్:** కృష్ణాజిల్లా పెనమలూరు నియోజక వర్గం కానూరులో ఓ సెలూన్ షాపు ప్రారంభోత్సవంలో ఏపీ డిప్యూటీ సిఎం పవన్కళ్యాణ్ పాల్గొన్నారు. పవన్‌తో పాటు గన్నవరం ఎంఎల్‌ఏ యార్లగడ్డ వెంకట్రావు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్‌ను చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు.

# మెప్మాకు 9 జాతీయ స్థాయి స్కోచ్ అవార్డులు

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి చెందిన మెప్మాకు 9 స్కోచ్ ప్లాటినం అవార్డులు లభించాయి. పట్టణాల్లో పేదరిక నివారణకు కృషి చేసినందుకు ఇవి దక్కాయి. సెప్టెంబర్ 20న ఢిల్లీలో స్కోచ్ అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. ఏపీలో మెప్మా ఆధ్వర్యంలో స్వయంశక్తి సంఘాలు అనేక మహిళాభ్యున్నతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి.ఆర్థిక స్వావలంబన దిశలో పురోగతిలో ఉన్నాయి.ఆర్థికరంగాల్లో లాభాలను ఆర్జిస్తున్నాయి.మెప్మా స్వయం ఉపాధి సంఘాల ఉత్పత్తులు జాతీయ స్థాయిలో గుర్తింపు సాధిస్తున్నాయి. బ్యాంకర్లు వీరికి మంచి ప్రోత్సాహం అందిస్తున్నారు.ఈ క్రమంలో మెప్మాకు 9 స్కోచ్ అవార్డులు లభించాయి.ఈ కార్యక్రమంలో మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్‌భరత్ వీటిని అందుకోనున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2007 జూలైలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఏర్పాటైంది. నగరపాలిక, పురపాలికల్లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల్లోని మహిళలతో సంఘాలను ఏర్పాటు చేసి వారికి పొదుపుతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా వర్గాలు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాల గడువు10 వరకు పొడిగింపు

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలోని నాలుగు ట్రిపుల్ ఐటీల్లో 2025-2026 విద్యా సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తుల గడువును ఈ నెల 10 వరకు పొడిగించారు. దీంతో అర్జీల సంఖ్య పెరిగి సీట్లకు మరింత పోటీ పెరగనుంది. మరో వైపు ట్రిపుల్ ఐటీలకు ఎంపికయ్యే విద్యార్థుల జాబితాను ఈ నెల 20 లోపు ప్రకటించేందుకు అధికారులు సన్నాహాలు చేపట్టారు. ఆర్జీయూకేటీ పరిధిలోని ఒంగోలు,ఇడుపులపాయ, నూజివీడు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీల్లో 4400 సీట్లకు తెలుగు రాష్ట్రాలకు చెందిన 49,201 మంది విద్యార్థులు అర్జీలు చేసుకున్నారు. ఇందులో బాలురు 21,216 మంది, బాలికలు 27,985 మంది ఉన్నారు. పదో తరగతి మార్కులు ఆధారంగా విద్యార్థులకు ట్రిపుల్ ఐటీల్లో సీట్లను కేటాయించనున్నారు. ఒక్కో ట్రిపుల్ ఐటీలో 1100 సీట్లు ఉన్నాయి. ఇందులో వేంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్‌వీయూ) పరిధిలోని చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల విద్యార్థులకు 34.38 శాతం సీట్లు, మిగిలిన జిల్లాలన్నింటినీ ఆంధ్రా విశ్వవిద్యాలయం ఏరియాగా పరిగణించి 65.62 శాతం సీట్లు కేటాయించారు.

ఇటీవల 10వ తరగతి మార్కుల స్పాట్ వ్యాల్యూయేషన్‌లో చాలా తప్పులు జరిగాయి. మార్కుల పునఃమూల్యాంకనం, రీకౌంటింగ్‌కు విద్యార్థులు పెద్ద సంఖ్యలో అర్జీలు చేసుకున్నారు. చాలా మంది ఫెయిల్ అయిన విద్యార్థులు కూడా పునఃమూల్యాంకనంలో ఉత్తీర్ణులయ్యారు. ఈ పరిస్థితుల్లో ట్రిపుల్ ఐటీ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకొనే గడువు మే 20తోనే ముగిసింది. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా ట్రిపుల్ ఐటీ ప్రవేశాల గడువును జూన్ 10 వరకు పొడిగించినట్లు ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ డాక్టర్ సండ్ర అమరేంద్రకుమార్ పేర్కొన్నారు. దీంతో మరింత మంది విద్యార్థులు సీట్ల కోసం అర్జీలు చేసుకోనున్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితా ఈ నెల 5న విడుదల చేయాల్సి ఉంది. అయితే మారిన షెడ్యూల్ కారణంగా జూన్ 20వ తేదీ లోగా జాబితా ప్రకటించే అవకాశం ఉందని యూనివర్సిటీ అధికారులు వెల్లడించారు.

# హెచ్‌ఏఎంఎస్ఏ రిజిస్ట్రేషన్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేయాలి

## ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన కమిటీ

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపీ హెచ్ఏఎంఎస్ఏ) సభ్యత్వ నమోదు ఇతర వ్యవహారాల్లో అవకతవకలు జరిగినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ విచారణలో తేలింది. ఏపీ గవర్నమెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ అసోసియేషన్ చేసిన ఫిర్యాదుపై రాష్ట్ర ప్రజారోగ్య శాఖ సంచాలకులు పద్మావతి ఏర్పాటు చేసిన కమిటీ విచారణ జరిపింది. ఇందులో అసోసియేషన్ వివిధ రకాల అవకతవకలకు పాల్పడినట్లు తేలింది. దీనిపై ప్రభుత్వానికి కమిటీ సమర్పించిన నివేదికలో ప్రస్తుత సాధారణ బదిలీల్లో అవకతవకలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా ఈ అసోసియేషన్ రిజిస్ట్రేషన్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేయాలని సిఫార్సు చేశారు. 'అసోసియేషన్‌లో అర్హత లేని వారికి సభ్యత్వం కల్పించారు. ఉద్యోగ విరమణ చేసిన వారు,పొరుగు సేవల సిబ్బంది,చనిపోయిన వారి పేర్లు కూడా సభ్యత్వ జాబితాలో ఉన్నాయి.

సంస్థాగత ఎన్నికల ప్రక్రియ లోనూ అవకతవకలు చోటుచేసుకున్నాయి. ప్రస్తుత సాధారణ బదిలీలను దృష్టిలో పెట్టుకుని పలువురికి ఆఫీసు బేరర్లగా సర్టిఫికెట్లు జారీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి,అని కమిటీ తన నివేదికలో పేర్కొంది. ఇందులో వాస్తవం లేదని అసోసియేషన్ ప్రతినిధులు వివరణ ఇచ్చారు. ఫిర్యాదులపై రెండు వారాల గడువు ఇస్తే ఆధారాలు చూపిస్తామని ప్రభుత్వాన్ని కోరాం. మా అసోసియేషన్ కార్యకలాపాలు పారదర్శకంగా జరుగుతున్నాయి అని వారు తెలిపారు.

# ఇఏపిసెట్ ఫలితాలలో తిరుమల విద్యార్థుల ప్రభంజనం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జూన్ 8 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఏపీఇ ఏపీసెట్ ఫలితాలలో తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ కాతేరులోని తిరుమల ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు ఇంజనీరింగ్ లో రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు, అగ్రికల్చర్ లో రాష్ట్ర స్థాయి ఎనిమిదవ ర్యాంకును సాధించారని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు.ఇంజనీరింగ్ విభాగంలో కె.యశ్వంత్ సాత్విక్ స్టేట్ 3 వ ర్యాంకు,ఎ.శ్రీహర్ష 20వ ర్యాంకును, ఎస్.యశ్వంత్ రాజా 26వ ర్యాంకును, సిహెచ్ సాయి కేశవరామ్ 27వ ర్యాంకును,వి తేజశ్రీ 31 వ ర్యాంకును,కె.ప్రణీత్ 36వ ర్యాంకును సాధించారని, అగ్రికల్చర్ విభాగంలో డి కిరీటి రాష్ట్రస్థాయి 8వ



ర్యాంకును,యమ్ సంతోష్ రెడ్డి 12వ ర్యాంకును,ఎల్ అభిషేక్ 39వ ర్యాంకును, కే. నాగసాయి పవన్ 47వ ర్యాంకును కైవసం చేసుకున్నారని తెలిపారు. ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగాలలో కలిపి 100 లోపు 19 మంది,1000 లోపు 288 మంది,2000 లోపు 620 మంది, 5000 లోపు1385 మంది, పదివేల లోపు 2189 మంది ర్యాంకులు సాధించారని తిరుమల రావు తెలిపారు.ఈ విజయాలకు కారణమైన అధ్యాపకులను విద్యార్థులను అకాడమిక్ డైరెక్టర్ జి సతీష్ బాబు ప్రిన్సిపల్ వి.శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.

# మహిళలను అమానించిన వారిపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాలి:ఐద్వా

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలను అవమాన పరుస్తూ మాట్లాడిన జర్నలిస్టులపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి విచారించాలని ఐద్వా రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. రాజధాని అమరావతిని వేశ్యల రాజధానిగా కించపర్చడాన్ని, హేళన చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు బి ప్రభావతి, డి రమాదేవి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజధాని అమరావతిని వేశ్యల రాజధానిగా, ఎయిడ్స్ రోగుల కేంద్రంగా మాట్లాడటం మహిళలను అవమానపర్చడం కాదా? అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని విడగొట్టి రాజధాని నిర్మించకుండా కేంద్రం, మూడు రాజధానుల పేరుతో జగన్ ప్రభుత్వం మహిళలను రోడ్డెక్కించి వీధుల పాలు చేశారని విమర్శించారు. భూములిచ్చిన రైతులు తీవ్ర బాధలు పడ్డారని పేర్కొన్నారు. రాజధాని నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలను వేశ్యలుగా, ఎయిడ్స్ రోగులంటూ మాట్లాడి జర్నలిస్టు వృత్తికే కళంకమని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు, మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# ముగ్గురాయి అమ్మకాల టెండర్ల వేలం రద్దు

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) ముగ్గురాయి అమ్మకాల టెండర్లలో కాంట్రాక్ట్ సంస్థలు సిండికేటయి ధర పెరగకుండా చేయడంతో చివరి నిమిషంలో టెండర్లు రద్దు చేసిన విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ టెండర్లు జనవరిలో నిర్వహించారు. అప్పట్లో ఫార్వర్డ్ వేలం జరుగుతుండగా ఆకస్మికంగా టెండర్లు రద్దు చేశారు. ఇలా ఎందుకు చేశారనే వివరాలేమీ అప్పట్లో బయటకు వెల్లడించలేదు. అన్నమయ్య జిల్లా ఓబుళవారిపల్లె మండలం లోని మంగంపేటలో ఏపీఎండీసికి ముగ్గురాయి గనులు ఉన్నాయి. ఇక్కడ తవ్వితీసే వివిధ గ్రేడ్‌ల ముగ్గురాయి ఏడాది పాటు అమ్మకాలకు గత డిసెంబర్‌లో టెండర్లు పిలిచారు. ఎ-గ్రేడ్ లక్ష టన్నులు,బి-గ్రేడ్ 5 లక్షల టన్నులు,సి,డి-గ్రేడ్‌లు కలిపి 20 లక్షల టన్నులకు బిడ్లు ఆహ్వానించారు.

# తోతాపురి కేజీకి రూ.8 ఇవ్వలేం

## మామిడి కొనుగోలుకు ముందుకు రాని ప్రాసెసింగ్ యూనిట్లు

## ఇతర రాష్ట్రాల నుండి తక్కువ ధరకు లభ్యంతో ఈ దుస్థితి

**చిత్తూరు, జూన్ 8 ప్రభాతవార్త:** ఈ సీజన్‌లో తోతాపురి మామిడి కేజీకి రూ.12 చెల్లించాలని, ఇందులో ప్రాసెసింగ్ యూనిట్లు ఒక కేజీ తోతాపురి మామిడిపై రూ.8, ప్రభుత్వం ఒక కేజీ తోతాపురిపై రూ.4 రైతుకు చెల్లించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత ఏడాది తోతాపురి మామిడి ధరతో పోల్చితే రైతుకు ఇది ఏ మాత్రం గిట్టుబాటు కాకపోయినా ప్రస్తుతం మామిడి అధికంగా దిగుబడి వుండటం, ఇతర రాష్ట్రాల నుండి దీనికంటే తక్కువ ధరకు ఇక్కడి ప్రాసెసింగ్ యూనిట్లకు తోతాపురి మామిడి సరఫరా చేయడానికి అక్కడి వ్యాపారులు సిద్ధంగా వుండటంతో ప్రభుత్వం ప్రకటించిన మేరకు తోతాపురి మామిడికి గిట్టుబాటు ధర లభిస్తే చాలని జిల్లా రైతాంగం భావించింది. అయితే ఫ్యాక్టరీల యాజమానులు రైతుల నుండి ఒక కేజీ తోతాపురం రూ.8కి కొనుగోలు చేయడానికి పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఇప్పటికే తోతాపురి సీజన్ ప్రారంభం కావడంతో జిల్లా వ్యాప్తంగా తోతాపురి రకం మామిడి విక్రయాలు ఇప్పటికే భారీగా జరగాలి. అయితే జిల్లాలో ఎక్కడా తోతాపురి మామిడి విక్రయాలు జరుగుతున్నట్లు కన్పించడం లేదు. ఈ పరిస్థితుల్లో మరో రెండు రోజులు వేచి చూసి ఫ్యాక్టరీల యాజమానులు తోతాపురి మామిడి కొనుగోలు చేయడానికి సిద్ధం అవుతారని రైతులు పేర్కొంటున్నారు. చిత్తూరు జిల్లాకు తమిళనాడు రాష్ట్రం సరిహద్దుగా వుండటంతో తమిళనాడు సరిహద్దు ప్రాంతాల్లో రైతులు భారీగా మామిడి పంట సాగు చేస్తారు. అయితే అక్కడ తోతాపురి రకం మామిడికి సరైన గిట్టుబాటు ధర వుండదు. తమిళనాడు రాష్ట్రంలో ఒక కేజీ తోతాపురి మామిడి రూ.4 నుండి రూ.5 వరకు పలుకుతుంది. అదే ఆంధ్రకు తీసుకువచ్చి తోతాపురి మామిడిని పల్ప్ ఫ్యాక్టరీలకు విక్రయిస్తే రూ.6 నుండి రూ.7 వరకు వెళ్తుంది. ఒక కేజీపై 2 రూపాయలు అదనంగా లభిస్తే ఒక టన్నుకు 2 వేల రూపాయలు, నాలుగు టన్నులకు 8 వేల రూపాయలు రైతుకు అదనంగా లభించే అవకాశం వుంటుంది. దీంతో తమిళనాడు రైతులు ఇక్కడి ఫ్యాక్టరీలకు తోతాపురి మామిడిని సరఫరా చేయడానికి మక్కువ చూపుతారు. అయితే జిల్లా అధికార యంత్రాంగం జిల్లా రైతాంగంకు ఇటు ధర. అటు మామిడి విక్రయాలపై న్యాయం చేయాలని నిర్ణయించి తమిళనాడు రాష్ట్రం నుండి జిల్లాకు మామిడి రవాణా కాకుండా పక్కా ఏర్పాట్లు చేస్తున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తమిళనాడు నుండి రాష్ట్రానికి మామిడి దిగుమతి అయితే అక్కడే అడ్డుకుని ఆ మామిడి కాయలను అటు నుండి అటే తమిళనాడు రాష్ట్రంకు పంపించాలని అధికారులు నిర్ణయించారు. తమిళనాడు మామిడి జిల్లాలోకి రాకుండా చేస్తే జిల్లాలో సాగు అయిన తోతాపురి మామిడిని ఫ్యాక్టరీలు కొనుగోలు చేయడం, అలాగే ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుంది. అలా కాకుండా తమిళనాడు రాష్ట్రం నుండి మామిడి దిగుమతిని చూసిచూడనట్లు వదిలేస్తే జిల్లాలోని మామిడి రైతులు పుట్టిమునిగిపోతారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మొత్తం 47 ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు వున్నాయి. ఇందులో గత ఏడాది ఏడు ఫ్యాక్టరీలు పల్ప్ తయారు చేయలేదు. అంటే గత సీజన్‌లో 40 పల్ప్ ఫ్యాక్టరీలు మాత్రమే పల్ప్ తయారు చేశాయి. ఈ సీజన్‌లో గత ఏడాది పల్ప్ తయారు చేసిన 40 ఫ్యాక్టరీల్లో ఎన్ని ఫ్యాక్టరీలు పల్ప్ తయారు చేస్తాయనే విషయంపై స్పష్టత లేదు. ఇందులో మరో ఆరు, ఏడు ఫ్యాక్టరీలు ఈ సీజన్‌లో మూతపడే అవకాశం వున్నాయి. జిల్లాలోని ఐదారు పెద్ద ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు మినహాయించి మిగిలిన ఏ ఒక్క ఫ్యాక్టరీ సొంతంగా మామిడి రైతుల నుండి కాయలు కొనుగోలు చేసి పల్ప్ తయారు చేసి మార్కెట్‌లో విక్రయించే స్థాయి లేదు. ఇక్కడున్న కొన్ని ఫ్యాక్టరీలకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ నుండి పల్ప్ తయారీకి అర్డర్ రావాలి. ఆ అర్డర్ మేరకు ఫ్యాక్టరీల యాజమానులు పల్ప్ తీసి వాటిని నిల్వ చేసి ఆర్డర్ ఇచ్చిన వారికి పంపుతారు. జిల్లాలో గత ఏడాది పల్ప్ తయారీ ఎక్కువగా వుండటం, అంతర్జాతీయంగా నెలకొన్న పలు సమస్యలతో జిల్లాలో ఫ్యాక్టరీలు తయారు చేసిన పల్ప్ విదేశాలకు వెళ్ళలేదు. ప్రస్తుతం ఈ ఫ్యాక్టరీల వద్దే గత ఏడాది పల్ప్ పెద్ద ఎత్తున నిల్వ వుంది. ఈ సీజన్ మళ్ళీ ప్రారంభం కావడం, పల్ప్ చేయాలని జాతీయ, అంతర్జాతీయ సంస్థల నుండి ఆర్డర్లు రాకపోవడం, గత ఏడాది పల్ప్ స్టాక్ వుండటం, రైతుల నుండి మామిడిని ఎక్కువ ధరకు కొనుగోలు చేయాల్సి వుండటంతో ఫ్యాక్టరీలు తోతాపురి రకం మామిడిని పల్ప్‌కు కొనుగోలు చేయడానికి సంశయిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో మరో రెండు మూడు రోజుల్లో పల్ప్ ఫ్యాక్టరీలు ప్రారంభంకానున్నారు. ఇప్పటికే కొన్ని ఫ్యాక్టరీ రైతుల నుండి మామిడి కొనుగోలు చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఒకటి రెండు రోజుల్లో జిల్లాలో తోతాపురి పల్ప్ తయారీ ప్రారంభం అయ్యే అవకాశం కన్పిస్తోంది.




## విజయవాడ వైజాగ్ రైల్వే సెక్షన్ లో

# రూ.374 కోట్లతో 8 రైల్వే ఓవర్ బ్రిడ్జ్ లు

**రాజంపేట అర్బన్, జూన్8 ప్రభాతవార్త:** వైజాగ్ కొత్త రైల్వే జోన్ ఏర్పాటైన నేపథ్యంలో అభివృద్ధి పనులు వూపందుకున్నాయి. తాజాగా ఆదివారం ఈ సెక్షన్లో ఒకేరోజు 8 రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించేందుకు 374 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది. అంతేకాకుండా టెండర్లు కూడా పిలిచింది. నిడదవోలు చాగల్లు మధ్య లెవెల్ క్రాసింగ్ 324 వద్ద రెండు లైన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు టెండర్లు జారీ అయ్యాయి. అలాగే దీని పక్కనే మరో లేవల్ క్రాసింగ్ 388 మధ్య కూడా మరో ఆర్ఓబి మంజూరయింది. అదే విధంగా లెవెల్ క్రాసింగ్ 355 కు దెందులూరు భీమడోలు మధ్య మరో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ మంజూరు అయింది. అలాగే తాడేపల్లి గూడెం నవాబ్ పాలెం మధ్య లెవెల్ క్రాసింగ్ 378 వద్ద మరో ఆర్ఓబి నిర్మిస్తారు. ఈ నాలుగు ఆర్వోబి ల నిర్మాణానికి 166.79 కోట్లతో టెండర్లు పిలిచారు. అంతేకాకుండా లెవెల్ క్రాసింగ్ నెంబర్ 404 వద్ద కడియం ద్వారంపూడి పక్కనే ఉన్న 407, 409, లెవెల్ క్రాసింగ్ వద్ద కూడా రెండు లైన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి లు నిర్మిస్తారు. అదే విధంగా లెవెల్ క్రాసింగ్ 455 వద్ద అనపర్తి బిక్కవోలు మధ్య మరో ఆర్ఓబి నిర్మిస్తారు. ఈ నాలుగు ఆర్ఓబిల నిర్మాణానికి 207.96 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి.ఈ మేరకు 8రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు పిలిచారు. 18 నెలల్లో ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జిలునిర్మాణంపూర్తిచేయాలని రైల్వేబోర్డు ఆదేశించింది.

# 48 ఎర్రచందనం దుంగలు స్వాధీనం, నలుగురు అరెస్టు

## అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి అటవీ ప్రాంతంలో ఘటన

## మోటారు సైకిల్ స్వాధీనం

**తిరుపతి కార్పొరేషన్, జూన్ 8, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా తంబల్లపల్లి అటవీప్రాంతంలో 48 ఎర్రచందనం దుంగలతో పాటు ఒక మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకుని, నలుగురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి. శ్రీనివాస్ ఆదేశాలతో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ చిరంజీవులుకు




చెందిన ఆర్ఎస్ఐ మురళీధరరెడ్డి టీమ్ శనివారం అన్నమయ్య జిల్లా బురకాయల కోట అటవీ ప్రాంతం చేరుకుని, స్థానిక అటవీ అధికారులు జయప్రసాదరావు, మోహన్ రెడ్డి, షబీన్ తాజ్‌ల సహకారంతో వేపూరి కోట ఫారెస్ట్ బీటు పరిధిలో దంపింగ్ పాయింట్ల తనిఖీ చేపట్టారు. ఆదివారం తెల్లవారుజామున వీరు అన్నగారి పల్లి సమీపంలోని వంకగట్టు వద్ద ఒక మోటారు సైకిల్ కనిపించింది. దానిని సమీపించడంతో అప్పటికే అక్కడ గుమికూడి ఉన్న కొందరు పారిపోవ దానికి ప్రయత్నించారు. వారిని వెంబడించి నలుగురిని పట్టుకున్నారు.

ఆప్రాంతంలో తనిఖీ చేయగా అక్కడ 48 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని అన్నమయ్య జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు. వారితో పాటు ఎర్రచందనం దుంగలు, మోటారు సైకిల్ ను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుపతి వాసులకు సీప్లేన్ టూర్

**తిరుపతి,జూన్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో కూడా సీప్లేన్ పర్యాటకం అభివృద్ధిచేసేందుకు రాష్ట్రప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇందుకు అనుగుణంగా తిరుపతి వాసులకు,తిరుమలకు వచ్చే యాత్రికులకు కొత్త అను భూతిని అందించేందుకు ఆలోచన చేస్తోందని సమా చారం. ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ మరింత అభివృద్ధి దిశగా వేస్తున్న అడుగుల్లో తిరుపతిలో సీప్లేన్ సేవలు అందుబాటులోకి తీసుకువస్తే పర్యాటకరంగం అభి వృద్ధి, ఉపాధి అవకాశాలు.హోటళ్ళ విస్తరణకు అవకాశం ఉంటుందనేది ఆలోచన. ఈ సీప్లేన్ ప్రాజెక్టు ప్రారంభమైతే తిరుపతికి మరింత ప్రచారం లభిస్తుంది. జలాశయాలమీద ల్యాండింగ్,టేకాఫ్ వీలుగా ఇప్పటికే రాష్ట్రంలో శ్రీశైలం-విజయవాడ మధ్య సీప్లేన్ సేవలు అందుబాటులో ఉన్నాయి. కేంద్రప్రభుత్వం ఉడాన్ పథకం ద్వారా సీప్లేన్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తిరుపతి-చంద్రగిరి సమీపంలోని కల్యాణ "డ్యామ్‌లో సీప్లేన్ అభివృద్ధిచేయనున్నట్లు తెలుస్తోంది. తిరుపతి వాసులకేగాక ఇక్కడకు వచ్చే యాత్రికులకు కూడా ఈ ఆనందం సాకారంకానుందనేది పర్యాటక వర్గాల సమాచారం. ఈ సేవలకు పర్యావరణ అను మతులు, భద్రతా ప్రమాణాలు, నీటిమట్టం స్థిరంగా ఉండే పరిస్థితులు, ఇతర మౌళిక సదుపాయాలను గమనించనున్నారు. శేషాచలం అటవీప్రాంతంలోని తిరుపతి -భాకరాపేట అడవుల మధ్యలో కల్యాణి డ్యామ్ ప్రకృతి సౌందర్యానికి నిలయంగా ఉంది. ఈ ప్రాంతం జలవిమానాశ్రయంగా మారితే భక్తులకు కొత్త అనుభూతిని కలిగిస్తుంది. తిరుపతి నగరజనాభా ఐదారులక్షలమందికిపైగానే ఉంది.


**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)**
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

**E PROCUREMENT TENDER NOTICE**

| S.No | NIT No | Name of the Work |
|---|---|---|
| 1 | 34/MAU61/736/ 2025-LEG-MAU61, Dt: 06/06/2025 | Request for Qualification for Empanelment of Legal Firms for APCRDA for a contract period of two years. |
| 2 | 40/MAU61-EE0ED (OTH)/5/2025-DP, Dt:06/06/2025 | **Expression of Interest** from Reputed Firms involved in Co-working Industry including developers, operators, investors, and technology partners. |
| 3 | 41/MAU61-EE0ED (OTH)/4/2025-DP, Dt:06/06/2025 | **Expression of Interest** from Reputed Firms involved in Media-related activities such as Film and TV production companies, Digital Media Innovators, Academic Institutions for Media for establishing their business in Amaravati Capital City, Andhra Pradesh. |
| 4 | 42/MAU61-EE0ED (OTH)/4/2025-DP, Dt:06/06/2025 | **Expression of Interest** from Reputed Firms involved in Health-related activities such as Integrated Healthcare Providers, Medical Colleges, Biotech Companies, and Wellness Centers etc. for establishing their business in Amaravati Capital City, Andhra Pradesh. |

The bid can be downloaded on AP e-procurement portal from **09.06.2025 to 24.06.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **24.06.2025 up to 15.00 Hrs**, Technical bid opening **24.06.2025 @ 16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in.**

Sd/- Commissioner, APCRDA, Vijayawada



pnb Housing Finance Limited — Ghar Ki Baat

**అనుబంధం-IV-A**
**స్థిరాస్తి(లు) యొక్క ఇ-వేలం అమ్మకపు ప్రకటన**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ద్వారా చదువదగు రూల్ 8(6) నిర్దేశిత ఇ-వేలం-స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

రిజిస్టర్డ్ కార్యాలయం : 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22, K.G. మార్గ్, న్యూఢిల్లీ-110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్ : www.pnbhousing.com
విజయవాడ బ్రాంచ్ : # 39-3-1, 2వ అంతస్తు, ఆంజనేయులు జ్యూయెల్లర్స్ పైన, MG రోడ్, విజయవాడ-520010

| రుణం నెం. /రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత /హామీదారు(లు) / చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ చేయబడుచున్న మొత్తం & తేదీ (B) | స్వాధీనత తరహా (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరములు (D) | రిజర్వు వెల (RP) (E) | EMD (RP యొక్క 10%) (F) | బిడ్ సమర్పణకు చివరి తేదీ(G) | బిడ్ ఇంక్రిమెంటల్ రేట్ (H) | ఇన్‌స్పెక్షన్ తేదీ మరియు సమయం (I) | వేలం తేదీ మరియు సమయం (J) | తెలిసిన ఋణభారాలు/ కోర్టు కేసులు ఉన్నట్లయితే (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VJWD/1017/444986, B.O.: విజయవాడ వెంకట రాజేశ్వర పొనుగోటి/ వెంకట కొండా రెడ్డి పొనుగోటి /S V K పెయింట్స్ | రూ.2844797.94 16.09.2019 నాటికి | భౌతికంగా స్వాధీనత | ఫ్లాట్ నెం.3, అయ్యప్ప టవర్స్, పిన్నమనేని కళాశాల దగ్గర, విస్సన్నపేట, కృష్ణా, ఆంధ్రప్రదేశ్, ఇండియా, 521101 | రూ. 1494000 | రూ. 149400 | 23.06.2025 | రూ. 10000 | 13.06.2025 ఉ.11గం.ల నుండి సా.5గం.ల | 24.06.2025 మ.02గం.ల నుండి మ.03గం.ల | తెలియదు |
| HOU/VJWD/1019/748567, B.O.: విజయవాడ చిట్టిమల శంకర్ నాగు/ చిట్టిమల పుష్పావతి/ఎలక్ట్రికల్ వర్క్స్ | రూ.2826382.45 08.04.2021 నాటికి | | ఫ్లాట్ నెం.411, 3వ అంతస్తు, బృందావన్ ప్లాట్ 1, ఇబ్రహీంపట్నం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్, ఇండియా, 521456. | రూ. 2768000 | రూ. 276800 | 23.06.2025 | రూ. 10000 | 13.06.2025 ఉ.11గం.ల నుండి సా.5గం.ల | 24.06.2025 మ.02గం.ల నుండి మ.03గం.ల | తెలియదు |

4. ఇట్టి ఇ-వేలం ద్వారా అమ్మకం విషయంలో తన కార్పొరేట్ కార్యాలయం ప్లాట్ నం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గుర్గావ్, హర్యానా 122003 యందు గల M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ... www.bankeauctions.com ... PNBHFL యొక్క అధీకృత అధికారి ... మొబైల్ నం.9703801419,9948462888, లేదా www.pnbhousing.com ను సంప్రదించగలరు.

ప్రదేశము: విజయవాడ, తేదీ: 09.06.2025 — సం/- అధీకృత అధికారి, M/s PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

గొప్పవారి గొప్పతనం వారు తమకంటే తక్కువ వారితో వ్యవహరించే తీరును బట్టి ఉంటుంది.

న-కార్లయల్

# ఎవరిదీ పాపం?

భారతావనికి తొక్కిసలాటలు, తోపులాటలు, రద్దీలలో అపశ్రుతులు కొత్తేమీ కాదు. అవన్నీ సకల సాకల్యంగా జరిగే విషయాలూ కాదు. ఎక్కడికక్కడే, ఎప్పటికప్పుడే అన్నట్లు దులపరించుకుపోవడమే దీనికంతకూ కారణం. ప్రమాదాలు వాటి పర్యవసానాలపై అధ్యయనం చేస్తే కొంతలో కొంత వాటిని నివారించగలమేమో! కానీ ఎవరూ అంత హోమ్ వర్క్ చేయడానికి ముందుకు రాకపోవడం వల్లనే మరో ప్రమాదాన్ని ఆహ్వానిస్తున్నట్లయింది. అక్కడ ముందు ప్రణాళికలు లేకనో సరైన భద్రతా ఏర్పాట్లు చేసుకోలేకపోవడం వల్లనో చివరికి మానవ తప్పిదాలుగా తేల్చేస్తున్నాము. ఒక విషాదాంతం మరో విషాదానికి తెర తీయకుండా జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమవుతున్నాం. తాజాగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద ఆర్సీబీ జట్టు విజయోత్సవ వేడుకల సందర్భంగా అపశ్రుతి చోటు చేసుకుంది. ఆ రోజున స్టేడియంలో ఏం జరిగింది? పర్యవసానం ఏమిటి? బలైంది ఎవరు, బాధ్యులు ఎవరు? అన్న ప్రశ్నలు జనాన్ని ముఖ్యంగా క్రీడాభిమానుల్ని వేధిస్తున్నాయి. 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం తొలిసారి ఐపిఎల్ టైటిల్ నెగ్గిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు విజయోత్సవాలకు నిర్వహిస్తున్న బెంగుళూరు చిన్నస్వామి స్టేడియంలో అసంఖ్యాక క్రీడాభిమానులతో కిక్కిరిసిపోయింది. పరిస్థితి అదుపు తప్పి జరిగిన భారీ తొక్కిసలాటలో 11 మంది మృతి చెందారు. 56 మందికి పైగా గాయపడ్డారు. అదే సమయంలో వర్షం కురవడంతో తొక్కిసలాట మొదలై పలువురు మృత్యువాత పడినట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల కాలంలో దక్షిణాదిన జరిగిన పెద్ద విషాదాంతాల్లో ఒకటి. సన్నాహాలకు కనీస సమయం లేకుండా ఆదరా బాదరాగా నిర్వాహకులు సోషల్ మీడియాలో పోస్ట్‌చేసి పిలిచినా అత్యుత్సాహంతో కేవలం 35 వేల మంది పట్టే సామర్థ్యమే ఉండగా రెండున్నర లక్షల మంది చిన్న స్వామి స్టేడియంకు చేరుకున్నారు. ఇక్కడ వ్యవధి లేకుండా చిన్న పిలుపుకే ఇంతమంది వచ్చారంటే, మరింత విస్తృత ప్రచారంతో పిలిస్తే ఇంకెంత మంది వచ్చేవారో. ఎప్పుడైనా ఇదే సమస్య వచ్చేది. గెలుపుతో వచ్చే ఆనందోత్సవాలు అటువంటివి. ఎప్పుడైనా వెల్లువలా వచ్చే జనాన్ని అదుపు చేయడం కష్టమే మరి. ఇందులో పావులయ్యేది పోలీస్ యంత్రాంగమే. ఇలాంటప్పుడు బాధ్యులను గుర్తించే విషయంలో సంయమనము అవసరమే. సాధారణ దృష్టితో పలు అంశాలను పరిశీలనలోకి తీసుకోవాలి. ఇవన్నీ మామూలే అని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పెదవి విరచడం హర్షించలేం. కుంభమేళా తొక్కిసలాట ప్రస్తావన తీసుకొచ్చారు. భద్రత ఏర్పాట్ల కోసం 1000 సిబ్బంది ఉన్నారే తప్ప ఎంతమంది ఈ వేడుకలకు వస్తారనే అంచనా కానీ, ఎంతమంది భద్రతా సిబ్బంది అవసరమౌతారు? అన్న అంశాలపై ప్రభుత్వం వద్ద ప్రణాళిక ఏమీ ఉన్నట్లు లేదు. ఈ సత్కార సభలో నిర్వహణలో కొన్ని లోపాలు ఉన్నాయని అందులో నుండి గుణపాఠాలు నేర్చుకోవాలని బిసిసి కార్యదర్శి దేవజిత్ సైకియా అభిప్రాయపడ్డారు. ఎవరైతే క్రీడా సక్తితో ఉత్సవాలకు వచ్చారో వారే ఈ విషాదంలో బలయ్యారు. మృతులందరిలో 13 నుంచి 34 ఏళ్ళ వారు ఉన్నారు. అందరూ యువకులే వారిలో ముగ్గురు మహిళలు ఉన్నారు. ఆర్సీబీ యాజమాన్యంతో పాటు ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీ డీఎన్ఏ ఎంటర్టైన్మెంట్స్, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌లపై ప్రభుత్వం కేసు నమోదు చేసింది. దీని విషయంలో హైకోర్టు కూడా జోక్యం చేసుకుంది. తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు చేయాలని బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో తాజాగా బెంగళూరు పోలీస్ కమిషనర్ తదితర పోలీసు అధికారులను సస్పెండ్ చేసిన మరుసటి రోజునే ముఖ్యమంత్రి రాజకీయ కార్యదర్శి బదలీ చేసింది. బాధ్యులను నిర్ణయించడంలో ప్రభుత్వం చాకచక్యంగా నిర్ణయించక పోవడం ఇందులో చెప్పుకోవాలి. పోలీస్ కమిషనర్ బి.దయానంద అనుమతి నిరాకరించారు. కాగా రెండు ప్రదేశాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి అనుమతి ఇవ్వాల్సిందిగా ముఖ్యమంత్రి రాజకీయ కార్యదర్శి గోవిందరాజ్ కమిషనర్‌పై ఒత్తిడి తేవడం ఇందులో విశేషంగా చెప్పుకోవాల్సిన విషయం. ఇలాంటి రాజకీయ ఒత్తిడి వలన కూడా అధికారులు ఆలోచించలేని పరిస్థితి ఉందని అర్థం చేసుకోవచ్చు. ఇంటెలిజెన్స్ చీఫ్ హేమంత్ నింబాల్కర్, మరి కొందరు పోలీస్ అధికారులపై కూడా బదలీ వేటు పడింది. నలుగురిని అరెస్ట్ చేసారు. ఎవరికి వారే తమకేమీ బాధ్యత లేదంటున్నారు. ఇక్కడ బాధ్యులను గుర్తించడమే పెద్ద సమస్య. బాధ్యులెవరో నిర్ణయించే క్రమంలో పాటించాల్సిన పరిమితులను, బాధ్యులను కేంద్రమే నిర్ణయించాలి. లేకుంటే అమాయకులు బలి అవుతారు. ఈ ప్రమాదానికి కర్ణాటక ప్రభుత్వం వైఫల్యమే కారణమంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఢిల్లీ రైల్వేస్టేషన్లో, కుంభమేళాలో, బెంగళూరులో తొక్కిసలాట.. ఈ ఘటనలో డజన్ల కొద్దీ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. కానీ, ఇంతవరకూ ఎవరూ బాధ్యత తీసుకోలేదు. రాజీనామాలు చేయలేదు. పాఠాలు నేర్చుకోలేదు. అభిమాన పారవశ్యంలో తన్మయులైన జనం తండోపతండాలుగా రావడం అంచనాలకు మించి వస్తున్న జన సమూహాలను అదుపు చేయలేక నోరు వెళ్ళబెట్టే పాలకమన్యులున్నంత వరకు తొక్కిసలాటల పర్యవసానం విషాద గీతమే! ●

గత చరిత్రను స్మరించడం అంటే ప్రస్తుతపు చరిత్రను మరువకుండా ఉండటానికే.



అంబేద్కర్

జాతీయ ప్రగతి అంటే వ్యక్తుల శ్రమ, శక్తి, నిజాయితీ. జాతీయ పతనం అంటే వ్యక్తుల సోమరితనం, స్వార్థం, దుర్గుణం.



జార్జి బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### ఆహార కల్తీతో అనారోగ్యం

ఆహార కల్తీ ప్రజల ప్రాణాలకు సంకటంగా మారింది తాజాగా ఎర్రగడ్డ ప్రభుత్వ మానసిక చికిత్సలయంలో కలుషిత ఆహారం తిని ఒకరు మృతిచెందగా సుమారు 92మంది అస్వస్థతకు గురవడం తీవ్ర ఆందోళన గురి చేస్తుంది. రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు పరమాన్నం తిన్న రోజున రోగులు అనారోగ్యంకి గురైనారని అధికారులు చెబుతున్నారు. పాలతో పాటు ఇతర నాసిరకం పదార్థాలువాడారనే కోణంలో పరిశీలిస్తున్నారు. ఆసుపత్రులకు సరఫరా చేసే ఆహార పదార్థాలు సైతం తక్కువ నాణ్యతతో కూడిన పదార్థాల వినియోగిస్తున్నారు. దీంతో వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. పరిమితికి మించి వాడితే ఆస్తమా, దీర్ఘకాలంలో క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఎర్రగడ్డ లాంటి ఘటనలు మరోమారు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్‌పల్లి జిల్లా

### ఫించను పెంచి ఇవ్వండి

కాంగ్రెసు పార్టీ చేసిన ఎన్నికల వాగ్దానాలలో ముఖ్యమైన వృద్ధాప్య ఫించన్ను అప్పట్లో బి.ఆర్.ఎస్. ఇచ్చే 2016 రూపాయలను 4000 కు పదవిలోకి వచ్చిన వెంటనే పెంచుతామని వాగ్దానం చేసింది. కాని ఈరోజు వరకు ఈ ప్రస్తావన ఇంతవరకు ఏ సందర్భాన తేలేదు. బి.ఆర్ ఎస్.నాయకులు పదేపదే గుర్తుచేస్తున్నా ప్రభుత్వం పట్టించుకొన్న పాపాన పోలేదు. కాని రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలముందు ఈ ఫించను పెంచుతారని వార్తలొచ్చాయి. ఇది ఎంతవరకు వాస్తవ రూపం దాలుస్తుందో తెలియదు. బి.ఆర్.ఎస్. పార్టీ కనుక తిరిగి పదవిలోకి వచ్చుంటే ఇంకో వెయ్యి రూపాయలు కలిసుండేది.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ప్రణాళిక ముఖ్యం

ఆర్‌సిబి క్రికెట్ ఉదంతం చాలా బాధాకర విషయం. స్టేడియం కెపాసిటీ ఎంత, ఫ్రీగాపాస్‌లు ఇచ్చింది ఎంత అప్పటికి ముందే స్టేడియంను చేరినఅభిమానులు ఎంతమంది ఎలా కంట్రోల్ చెయ్యాలి అనే స్పష్టమైన ప్లాన్ లేక జరిగిన ఉదంతమే. అసలు ఈఫంక్షన్ గురించి మాకు తెలియదు అని ఒకరు, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు 5000 మంది పోలీసులను పెట్టాం మాది తప్పులేదని ఒకరు.

- గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### నిర్లక్ష్యం తగదు

ఇటీవలి బెంగుళూరులోని చిన్న స్వామి స్టేడియంలో ఐపీఎల్ విజేతల సన్మాన కార్యక్రమం సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటన చాలా బాధాకరం. ఉత్సాహంగా స్టేడియానికి తరలి వచ్చిన వేలాదిమంది అభిమానుల్లో 11మంది మృతి, పలువురికి తీవ్ర గాయాలుకావడం, కొందరి పరిస్థితి విషమంగా మారడం అమానుషసంఘటన. ఈఘటనలో నిర్వాహకుల నిర్లక్ష్యం, క్రమశిక్షణ లేకపోవడం, సరైన భద్రతాఏర్పాట్లు చేపట్టకపోవడం వల్లే ఈ విషాదం సంభవించిందని అనిపిస్తుంది. ఇలాంటి పెద్ద కార్యక్రమాల నిర్వహణలో పునరావృతంకాని విధంగా ముందస్తు ప్రణాళిక, పోలీసులు ఇతర విభాగాల సమన్వయం అత్యవసరం. టికెట్ లేని వారిని అదుపులోకి తీసుకోవడం, ప్రవేశ ద్వారాల వద్ద నిబంధనల నిర్వహణ, అత్యవసర వైద్య సదుపాయాలు వంటి అంశాలపై సన్నద్ధత ఉండాల్సింది. కానీ ఈ కార్యక్రమంలో ఆ మౌలిక ఏర్పాట్లే లేవనిపించాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రత్యేక క్యాబినెట్ అవసరం

నూతన పరిపాలన సంస్కరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మొదటి శనివారం, మూడవ శనివారం 2 సార్లు క్యాబినెట్ సమావేశ నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం తీసుకున్న నిర్ణయం చాలా సంతోషకరం. అదే తరహాలో ఒక క్యాబినెట్ సమావేశమును ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వికలాంగుల ఆర్థిక, సామాజిక, రాజకీయ, సమస్యలను కూడా పరిష్కరించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి. ఉద్యోగ వికలాంగులసమస్యలను కూడా పరిష్కరించడం కోసం ప్రభుత్వం చొరవ తీసుకోవాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### ఇంగ్లీషుకు ఉన్న ప్రాముఖ్యతే వేరు

మనిషికి నాగరికత నేర్పేది నిలకడగా ఉంచేది క్రమశిక్షణతో జీవితం గడపగలిగేది చేసేది లెక్కలు మాత్రమే. లెక్కలు ఏ దేశంలోనైనా ఎక్కడైనా కూడా ఇంగ్లీషులోనే చెప్తారు. తెలుగు మీడియంలో చెప్పాల్సిన అవసరం లేదు. రెండు ప్లస్ మూడు అంటారు. ఎప్పుడూ టూప్లస్ త్రీఅంటారు. రెండు ను మూడు తో కూడుము అనరు. ప్లస్ అనేది ఇంగ్లీష్, మైనస్ అనేది ఇంగ్లీష్. ఇంగ్లీష్ లాంగ్వేజ్ ని లెక్కల్లో నైనా ఫిజిక్స్ లోనైనా అవాయిడ్ చేయడం చాలా కష్టం. సైన్స్ టీచింగ్‌లో ఇంగ్లీష్ లాంగ్వేజ్‌ను అవాయిడ్ చేయడం చాలా కష్టం.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# లడక్ డిమాండ్లను కేంద్రం పరిష్కరించాలి

*లడక్ వాసులు నిరంతరం చేస్తున్న ఉద్యమాల వల్ల కేంద్రప్రభుత్వం 2023లో హైపవర్ కమిటీని నిత్యానంద్‌రాయి నాయకత్వంలో (మినిస్టర్ ఆఫ్ స్టేట్) డిమాండ్ల పరిష్కారం కోసం నియమించింది కూడా. లడక్ ప్రజల డిమాండ్లను సానుకూల ధోరణిలో పరిష్కరించాల్సిన అవసరం ప్రస్తుతం భారత దేశానికి ఉన్నదని చెప్పక తప్పదు. స్ట్రాటజిక్‌గా లడక్ భారత సరిహద్దు దేశాల మధ్య ఉన్నది. చైనా ఇప్పటికే లడక్‌లోని కొంతభాగం మీద కన్నేసి కలుపుకోటానికి వేచి ఉందని అంతర్జాతీయ నిపుణులు భారత్‌ను హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం పాకిస్థాన్ విషయంలో భారత్ ప్రధాన మంత్రి మోడీ వ్యక్తపర్చిన దృఢవైఖరి గమనంలో తీసుకున్నప్పుడు లడక్ ప్రత్యేకతను భౌగోళికంగా గర్తించటమే కాకుండా అక్కడి ప్రజల మనోభావాలకు అనుగుణంగా సరైన నిర్ణయాలు సత్వరం తీసుకోవాలి. లడక్‌ను యూనియన్ టెరిటరీగా ప్రకటించటం ఒక్కటే సరిపోదు. లడక్ వాసులు మానసికంగా, భౌగోళికంగా భారత్ పౌరులుగా కలిసి మెలిసి మనగల్గుతేనే మరో అద్భుత సీమ మనదీ అని గర్వంగా చెప్పుకోగలం.*



రావులపాటి సీతారాంరావు

భారతేశంలో భూభాగమైన లడక్, పాకిస్థాన్, చైనా సరిహద్దులలో కీలకమైన జంక్షన్‌గా ఉన్నది లడక్ జనాభా 2.74 లక్షలు (2011సెన్సస్ ప్రకారం). అయితే లడక్ వాసులు చాలా సమస్యలు కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కారం కోరుతున్నారు. భాష, సంస్కృతి, భూభాగం మనదేశ ఇతర ప్రాంతాలతో పోల్చుకుంటే భిన్నంగా ఉండటం చేత కొన్ని ప్రత్యేక వెసులుబాట్లు లడక్ ప్రజలు ముఖ్యంగా 2019 సంవత్సరం నుంచి డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్లు ఆర్టికల్ 370 ప్రకారం స్పెషల్ స్టేటస్ జమ్మూకాశ్మీర్‌కు తొలిగించి యూనియన్ టెరిటరీస్‌గా భావించబడిన తర్వాత బాగా వెలుగులోకి వస్తున్నాయి. మొదట్లో లడక్, ఇండియన్ యూనియన్‌లో కలిసిన తర్వాత జమ్మూకాశ్మీర్‌లో ఒక భాగంగా పరిపాలించబడింది. 1979లో లడక్ జిల్లా రెండుగా విభజింపబడి (లెహ్, కార్గిల్‌గా)న తర్వాత చాలా సంవత్సరాలకు అంటే 2019లో ఈ రెండు జిల్లాలను బేస్‌చేసుకొని లడక్ యూనియన్ టెరిటరీగా ఏర్పడిందన్న విషయం చాలా మందికి తెలిసి ఉన్నా లడక్ ప్రస్తావన వచ్చింది కాబట్టి ఈ విషయం మళ్లీ జ్ఞప్తి చేయటంలో తప్పులేదు. జమ్మూకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్ట నిబంధనల ప్రకారం లడక్ శాసన సభ లేదా ఎన్నికైన ప్రభుత్వం లేకుండా కేంద్రపాలిత ప్రాంతంగా నిర్వహించబడుతున్నది. భారత రాష్ట్రపతి నియమించిన లెఫ్టినెంట్ గవర్నర్, ప్రభుత్వ అధిపతిగా ఉంటారు. ఆయనకు భారత పాలనా సేవకు చెందిన పౌరసేవకులు సహాయం చేస్తారు. లడక్ వ్యూహాత్మకంగా ముఖ్యమైనది కాబట్టి భారత సైన్యం ఈ ప్రాంతంలో బలమైన ఉనికిని కొనసాగిస్తున్నది. భారత్ ప్రభుత్వ కొత్త రిజర్వేషన్ పాలసీ ప్రకారం లడక్ భాష డొమసైల్, హిల్ కౌన్సిల్స్ ఏర్పాటు కంపోజిషన్ యూనియన్ టెరిటరీలో 85 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాంతం వారికే చెందుతాయి. నిబంధనలు ఏర్పరిచినప్పుడు నార్త్ ఈస్ట్‌లోని రాష్ట్రాలకు మరింత క్లారిటీ రిజర్వేషన్ నియామకాల్లో రావచ్చు అని అనుకుంటున్నారు. మిజోరాంలో 92 శాతం, అరుణచల్ ప్రదేశ్‌లో 80 శాతం



జాబ్ రిజర్వేషన్లు ఉన్నాయి. అయితే కొన్ని విషయాలలో లడక్ ప్రజలకు అసంతృప్తి ఉన్న మాట వాస్తవం. లడక్‌లో డొమసైల్‌గా పరిగణించబడటానికి ఒక పౌరుడు 15 సంవత్సరాలు గాప్ లేకుండా 2019 నుండి అక్కడ ఉండాలి. 2019లో లడక్ స్పెషల్ స్టేటస్ కోల్పోయిన తర్వాత డొమసైల్‌గా ఈ నిబంధన ప్రకారం 2034లోనే పరిగణించబడుతాడు. జమ్మూ, కాశ్మీర్ విషయంలో మాత్రం 15 సంవత్సరాలు రిజిష్టర్డ్ మైగ్రెంట్‌గా వుంటే డొమసైల్ అర్హత ఉన్నట్లుగానే పరిగణించటం జరుగుతుంది. ఈ భేదం లడక్ వాసులకు ఇబ్బందిగా మారుతున్నది. హిల్ కౌన్సిల్స్‌లో మహిళలకు 1/3 సీట్లు రిజర్వేషన్ నియమానుసారం పొందుతారు. ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ, భోటి, పుర్గీ, అఫిషియల్ భాషలుగా ఉన్నాయి. లడక్‌వాసులకు ఈ నిబంధనలు సంతృప్తి కలిగించడం లేదు. వాళ్ల డిమాండ్లు పూర్తిగా నెరవేరటం లేదని వారి వాదనగా ఉంది. లడక్ సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్లు కొన్ని డిమాండ్లతో ముందుకు వస్తున్నాయి. పూర్తి రాష్ట్ర హోదాతోపాటు రాజ్యాంగం ఆరవ షెడ్యూల్డ్‌లో కలపటం (దానివల్ల ప్రత్యేక రక్షణ ఇతర రాష్ట్రాలలోని గిరిజన వాసులకు లభ్యపడుతుంది) మరొక లోక్‌సభసీట్‌తో పాటు ప్రత్యేక పబ్లిక్‌సర్వీసు కమిషన్ లడక్‌కుకోరుతున్నారు. ముందే చెప్పినట్లు 2.74 లక్షల జనాభా ఉన్న లడక్‌వాసుల ప్రత్యేక గుర్తింపు వారి సంస్కృతికి, ఉద్యోగాల కల్పన కోసం రాజ్యాంగ రక్షణ ప్రత్యేకంగా ఈ అయిదు సంవత్సరాల నుంచి ప్రొటెస్టులు కొనసాగిస్తూ డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్ల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ ప్రత్యేకంగా పార్లమెంటరీ ప్యానెల్‌కు లడక్‌లో ఉన్న 1,275 గెజెటెడ్ ఉద్యోగాలను ఈ సంవత్సరంనే కాదు 2019లో కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పడినప్పుడు నుంచి భర్తీ చేయలేదనితెల్పటం విశేషం. లడక్ వాసులు నిరంతరం చేస్తున్న ఉద్యమాల వల్ల కేంద్రప్రభుత్వం 2023లో హైపవర్ కమిటీని నిత్యానంద్‌రాయి నాయకత్వంలో (మినిస్టర్ ఆఫ్ స్టేట్) డిమాండ్ల పరిష్కారం కోసం నియమించింది కూడా. లడక్ ప్రజల డిమాండ్లను సానుకూల ధోరణిలో పరిష్కరించాల్సిన అవసరం ప్రస్తుతం భారత దేశానికి ఉన్నదని చెప్పక తప్పదు. స్ట్రాటజిక్‌గా లడక్ భారత సరిహద్దు దేశాల మధ్య ఉన్నది. చైనా ఇప్పటికే లడక్‌లోని కొంతభాగం మీద కన్నేసి కలుపుకోటానికి వేచి ఉందని అంతర్జాతీయ నిపుణులు భారత్‌ను హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం పాకిస్థాన్ విషయంలో భారత్ ప్రధాన మంత్రి మోడీ వ్యక్తపర్చిన దృఢవైఖరి గమనంలో తీసుకున్నప్పుడు లడక్ ప్రత్యేకతను భౌగోళికంగా గర్తించటమే కాకుండా అక్కడి ప్రజల మనోభావాలకు అనుగుణంగా సరైన నిర్ణయాలు సత్వరం తీసుకోవాలి. లడక్‌ను యూనియన్ టెరిటరీగా ప్రకటించటం ఒక్కటే సరిపోదు. లడక్ వాసులు మానసికంగా, భౌగోళికంగా భారత్ పౌరులుగా కలిసి మెలిసి మనగల్గుతేనే మరో అద్భుత సీమ మనదీ అని గర్వంగా చెప్పుకోగలం. ●

# కుమ్ములాటలతో కుదేలవుతున్న పార్టీలు


భాస్కర్ యలకంటి

తెలంగాణ రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీలు అసమ్మతి స్వరాలతో, అసంతృప్తి జ్వాలలతో, అంతర్గత కుమ్ములాటలతో సతమతమవుతున్నాయి. ఉద్యమ పార్టీగా ప్రత్యేకతను సంతరించుకుని సుమారు పది సంవత్సరాలు అధికారాన్ని చెలాయించిన బిఆర్ఎస్, ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో గత పది సంవత్సరాలుగా అధికార పీఠాన్ని కైవసం చేసుకుని తిరిగి ఎర్రకోటపై కాషాయ జెండానెగరేసి మూడోసారి ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకున్న బిజెపిలు తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు అంతర్గత కుమ్ములాటలతో అతలాకుతలమవుతున్నాయి. అంతర్గత ప్రజాస్వామ్యం కాస్త ఎక్కువేనని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీలో ఇలాంటివి సహజమే అయిననూ క్రమశిక్షణకు మారుపేరుగా భావించే బిజెపి, ఏకఛత్రాధిపత్యం కింద నడిచే ప్రాంతీయ పార్టీ అయిన బిఆర్ఎస్‌లో కూడా రాజకీయ రచ్చ కొనసాగుతుండడం విమర్శకులను సైతం విస్మయపరుస్తున్నది. ఢిల్లీ కేంద్రంగా రాజకీయాలు నడిచే ప్రధాన జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్‌లలో ఆశావహుల సంఖ్య కాస్త ఎక్కువే కావడం వల్ల వారంతా రాజకీయ పదవుల కొరకు, అధికార పదవుల కొరకు తహతహలాడడం సహజంగానే కనపడుతున్నది. తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ కేబినెట్ విస్తరణ అప్పుడు ఇప్పుడు అంటూ ఎప్పటికప్పుడు దాటవేత ధోరణిని ప్రదర్శిస్తున్నది. ఢిల్లీ చుట్టూ తిరిగినా, హైదరాబాదులో చర్చలు జరిపినా ఫలితాలు మాత్రం తేలడం లేదు. కేబినెట్ బెర్తు కేటాయించకపోతే తమ దారి తాము చూసుకుంటామని కొందరు ఎమ్మెల్యేలు బాహటంగానే తమ సన్నిహితుల దగ్గర వాపోతుండడంతో పార్టీలో కలకలం రేపుతున్నది. ఇటీవల నియమించిన కమిటీల్లో సామాజిక కోణం బహిర్గతం అవుతున్నప్పటికీ సీనియర్ జూనియర్ అనే విభేదం మాత్రం అంతర్గతంగా అగ్గి రాజేస్తూనే ఉన్నది. మరోవైపు మహిళా కాంగ్రెస్ నేతలు గాంధీభవన్లో తమకు సరిపడా ప్రాధాన్యత లభించడం లేదని ఇటీవల ధర్నాకు దిగడం కూడా చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ బిజెపిలో నాయకత్వ లేమి స్పష్టంగా కనబడుతున్నప్పటికీ ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీలలో తన సత్తా చాటడం ఆ పార్టీకి కాస్త ఊరటనిచ్చినప్పటికీ అంతర్గత కుమ్ములాటలతో అతలాకుతలమవుతున్నది. సాధారణంగా బిజెపిలో అంతర్గత విభేదాలు బహిర్గతం కావు. ఎన్ని విభేదాలు చోటు చేసుకున్నా, ఎంతటి వివాదం రాజుకున్నా భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పటికీ లోలోపలే పరిష్కారం జరుగుతుంది. కానీ అందుకు విరుద్ధంగా తెలంగాణ బిజెపిలో మాత్రం బాహాటంగానే విభేదాలు పొడచూపుతున్నాయి. పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు గ్రూపులుగా విడిపోయి వ్యవహారాలు నడిపిస్తున్నారని చర్చ జోరుగా సాగుతోంది. ఎమ్మెల్యేల మధ్య సఖ్యత కొరవడిందని, ఎంపీలలోనూ ఏ ఇద్దరు ఒకే వేదికను పంచుకునే పరిస్థితి లేదని పార్టీ వర్గాలే బాహాటంగా వ్యాఖ్యానిస్తున్నాయి. ఇదిలా ఉండగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపిక విషయంలో ఇప్పటికే పెద్ద రచ్చ నడుస్తున్నది. దీంతో రాష్ట్ర అధ్యక్షుడి బాధ్యతలను ఎవరికి అప్పగించాలో అధిష్టానానికి తలనొప్పిగా మారిపోయింది. ఒక పక్క కేంద్ర మంత్రిగా మరోపక్క రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు ఇంకా కిషన్ రెడ్డియే నిర్వహించడం బట్టి ఆ పార్టీలో ఉన్న పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇదిలా ఉండగా పార్టీ జిల్లా అధ్యక్షుల ఎంపిక వ్యవహారంలో కూడా అసమ్మతి గళాలు ఇప్పటికీ వినపడుతూనే ఉన్నాయి. ఇక బిఆర్ఎస్ పార్టీలో కవిత వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఆమె పలు ప్రశ్నలను సంధిస్తూ, వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుండడంతో పార్టీ శ్రేణులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. పార్టీ నాయకుడిని నేరుగా విమర్శించకుండా ఆ నాయకుడి చుట్టూ ఉన్న కోటరీపై లేఖ రూపంలో విమర్శనాస్త్రాలను సంధించడం పార్టీలో ముదురుతున్న ముసలానికి అద్దం పడుతున్నది. అటు బిఆర్ఎస్ పార్టీనే కాకుండా ఇటు రాష్ట్ర రాజకీయ వర్గాలను సైతం విస్మయానికి గురి చేస్తున్నది. వరంగల్‌లో పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కావడంతో ఊపు మీద ఉన్న బిఆర్ఎస్‌కు ఇది అశనిపాతంలా మారిందని రాజకీయ పండితులు వ్యాఖ్యానిస్తున్నారు. బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేయడమో లేక బిజెపితో పొత్తు కుదుర్చుకోవడమో జరుగుతుందని దాన్ని వ్యతిరేకిస్తున్నందుననే తనను బయటకు పంపించే ప్రయత్నం జరుగుతున్నదని కవిత చేస్తున్న వ్యాఖ్యలు అధినేత కేసీఆర్‌ను సైతం ఇరుకున పెడుతున్నాయి. ఇదిలా ఉండగా ఎన్నడూ లేని విధంగా హరీష్ ఇంటికి కేటీఆర్ వెళ్లడం రాజకీయ చర్చకు దారితీస్తున్నది. ఈ వారసత్వ రాజకీయాలు కింది కేడర్‌కు తలనొప్పిగా మారిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అధికారం చేపట్టిన పార్టీలో ఆశావహుల సంఖ్య అధికంగా ఉండడం సహజం. దాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ అధిష్టానం చాకచక్యంగా వ్యవహరించి, వారిని బుజ్జగించి వారి మధ్య సమన్వయ సహకారాన్ని నెలకొల్పాలి. అంతేగానీ రోట్లో నూకలు పోసి కుక్కలకు కొట్లాట పెట్టినట్టు చేయరాదు. అధిష్టానాన్ని ధిక్కరిస్తూ వ్యవహరిస్తే కొరడా ఝుళిపించి గాడిలో పెట్టాలి. ఇక బిజెపిలో రాజాసింగ్ వ్యవహారం రోజురోజుకు తలనొప్పిగా మారుతున్నది. బిఆర్ఎస్‌లో కవిత వ్యవహారం ఆ పార్టీల పెద్దలకు కొరకరాని కొయ్యగా తయారవుతున్నది. అధికారంలోకి వచ్చి సంవత్సరం ఆరు నెలలు కావస్తున్ననూ పాలన ఇంకాగాడిన పడినట్లు కనపడడం లేదు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలు అరకొరగానే అమలుకు నోచుకుంటున్నాయి. దానికితోడు పార్టీలోని విభేదాలు పార్టీని మరింత ఇరకాటంలో నెట్టుతున్నది. ఇదిలా ఉండగా అధికార పార్టీని ఎండగట్టాల్సిన ప్రతిపక్ష పార్టీలైన బిజెపి, బిఆర్ఎస్‌లు అంతర్గత కుమ్ములాటలతో పార్టీని చక్కదిద్దుకోవడానికే సమయం సరిపోతున్నది. ●

# ఒత్తిడి పెంచే చదువులకు స్వస్తి పలికేదెప్పుడు?

డి జె మోహన రావు

ఒకప్పుడు రాజస్థాన్‌లోని కోట నగరం మన దేశంలో ఎంతోమంది విద్యార్థులకు ఒక ఆశాకిరణం. కష్టపడి చదివి, పెద్ద పెద్ద ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల్లో సీట్లు సంపాదించవచ్చనే ఒక నమ్మకాన్ని ఇచ్చేది. అందుకే లక్షలాది మంది యువత ఇక్కడికి పరుగులు తీశారు, దీంతో 'కోట' మన దేశానికి 'కోచింగ్ రాజధాని'గా మారిపోయింది. కానీ, ఈ వెలుగుల వెనుక ఒక చీకటి నిజం దాగి ఉంది. అదే విద్యార్థుల ఆత్మహత్యలు. అవును, చదువుల ఒత్తిడి తట్టుకోలేక ఎంతో మంది పిల్లలు తమ ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇది కోటా కీర్తికి ఒక మాయని మచ్చగా మారింది. ఒక్క 2023లోనే 26 మంది పిల్లలు చనిపోయారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. 2024లో 17 మంది, ఇక 2025 మే 23 నాటికే 14 మంది మరణించారన్న వార్తలు మన గుండెల్ని పిండేస్తున్నాయి. ఈ దారుణాలు చూసి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా కల్పించుకోవాల్సి వచ్చింది. ఇటీవలే, మే 23, 2025న, సుప్రీంకోర్టు రాజస్థాన్ ప్రభుత్వాన్ని నిలదీసింది. 'ఒక రాష్ట్రంగా మీరేంచేస్తున్నారు? ఈ పిల్లలు కోటాలోనే ఎందుకు చనిపోతున్నారు? మీకిది పట్టదా?' అంటూ తీవ్రంగా ప్రశ్నించింది. ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటున్నా, పిల్లల చావులు ఆగడం లేదని కోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. అంటే, ఎక్కడో మన వ్యవస్థలోనే లోపం ఉందని స్పష్టమవుతోంది కదా? పైపైన మెరుగులు కాకుండా, సమస్య మూలాల్లోకి వెళ్లి పరిష్కరించాలని సుప్రీంకోర్టు చెప్పినట్టే ఉంది. అసలు కోటా ఎందుకంత ఫేమస్ అయింది? జేఈఈ (ఇంజనీరింగ్), నీట్ (మెడిసిన్) వంటి కష్టమైన పరీక్షలకు ఇక్కడ ఇచ్చే కోచింగే దానికి కారణం. ఇవి మామూలు బడులు కావు, కేవలం ఈ పరీక్షల్లో నెగ్గడానికే శిక్షణ ఇచ్చే కేంద్రాలు. 1980 90లలో కొందరు ముందుచూపున్నవాళ్లు ఈ కోచింగ్ మొదలుపెట్టారు. వి.కె. బన్సల్ అనే ఇంజనీర్ మొదట కొంతమందికి లెక్కలు చెప్పడం మొదలుపెట్టి, కోటా కోచింగ్ పరిశ్రమకు పునాది వేశారు. ఆయన దగ్గర చదివిన వాళ్లు ఐఐటీల్లో సీట్లు కొట్టడంతో, బన్సల్ క్లాసెస్ పెద్ద సక్సెస్ అయింది. దాన్ని చూసి ఎన్నో సంస్థలు పుట్టుకొచ్చాయి. ప్రశాంత వాతావరణం, తక్కువ ఖర్చు కూడా కోటాకు ప్లస్ అయ్యాయి. మరి, కోచింగ్ తీసుకుంటే సీటు గ్యారెంటీనా? ప్రతీ ఏటా టాప్ ర్యాంకర్లు కోటా నుంచే వస్తుంటారు. వాళ్ల ఫోటోలతో పెద్ద పెద్ద హోర్డింగులు మనల్ని ఊరిస్తుంటాయి. కానీ, నిజం చెప్పాలంటే, కోచింగ్‌లో చేరిన వాళ్లలో మహా అయితే 2నుంచి 5శాతం మందికే మంచి కాలేజీల్లో సీట్లు వస్తాయి. చాలామంది కలలు కల్లలవుతాయి. సంస్థలు కేవలం టాపర్లను చూపించి అందరినీ ఆకర్షిస్తాయి. ఈ 'కోటా కల' వెనుక పిల్లల మానసిక ఆరోగ్యం దారుణంగా దెబ్బతింటోంది. అధికారికంగా 250 కోచింగ్ సెంటర్లున్నా, లెక్కల్లోకి రానివి ఇంకా చాలా ఉన్నా



యి. పెద్ద సెంటర్లలో వసతులు బాగున్నా, హాస్టళ్లు, పీజీ (పేయింగ్ గెస్ట్)లు మాత్రం ఇరుకుగా, కనీస సౌకర్యాలు లేకుండా, ముఖ్యంగా మానసిక ఆరోగ్యసలహాలు ఇచ్చేవారు లేకుండా ఉంటున్నాయి. ఆటపాటలు, సొంత సమయం అన్నీ చదువుకే బలి. ఈ పిల్లలు పడే ఒత్తిడి అంతా ఇంతా కాదు. రోజుకు 12 నుంచి 18 గంటల చదువు, ప్రతీవారం పరీక్షలు, అందరి ముందు ర్యాంకుల ప్రకటన ఇవన్నీ నిరంతరం భయాన్ని, ఆందోళనను పెంచుతాయి. చాలామంది తల్లిదండ్రులు తమ జీవితకాల సంపాదనను పిల్లల చదువు కోసం పెడతారు. ఆ భారం పిల్లలపై పడుతుంది. దీనికి తోడు, ఇంజనీరింగ్, మెడిసిన్ చదివితేనే గొప్ప అనే సామాజిక ఒత్తిడి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుంది. తెలివైన వాళ్లంతా ఒకేచోట చేరడం వల్ల పోటీ పెరిగి, పోలికలు మొదలవుతాయి. చాలామందికి అదే మొదటిసారి ఇల్లు వదిలి రావడం, దాంతో ఒంటరితనం, ఇంటి బెంగ వేధిస్తాయి. లాభాల కోసం నడిచే కోచింగ్ సెంటర్లు కూడా పిల్లల శక్తికి మించి వారిపై ఒత్తిడి తెస్తాయి. పరీక్షల్లో ఫెయిలైతే జీవితంలో ఫెయిలైనట్టే అనే భావన వారిని కుంగదీస్తుంది. పోలీసు రికార్డులు చూస్తే 2020లో 4 (కరోనా వల్ల తక్కువ), 2021లో 15, 2022లో 15, 2023లో ఏకంగా 26, 2024లో 17, ఇక 2025 మే 23 నాటికి 14 మంది పిల్లలు ప్రాణాలు తీసుకున్నారు. ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, ఈ సంక్షోభం ఆగకపోగా, కొన్నిసార్లు పెరుగుతోందంటే వ్యవస్థలో లోపం స్పష్టంగా కనిపిస్తోంది. అందని అంచనాలు, తీవ్రమైన ఆందోళన, ఒంటరితనం, మానసిక సమస్యల గురించి బయటకు చెప్పుకోలేనిపరిస్థితి, నిరంతర చదువుతో అలసట, ఒత్తిడిని తట్టుకునే నైపుణ్యాలు లేకపోవడం, సరైన మానసిక ఆరోగ్య సాయం అందకపోవడం ఇవన్నీ కారణాలే. కౌన్సెలర్లు ఉన్నా, విద్యార్థుల సంఖ్యకు సరిపోవడం లేదు. రాజస్థాన్ ప్రభుత్వం, కోచింగ్ సంస్థలు కొన్ని కొత్త రూల్స్ పెట్టాయి. వారానికో సెలవు, సెలవుల తర్వాత పరీక్షలు పెట్టకూడదు, పిల్లల్ని ర్యాంకుల బట్టి వేరుచేయొద్దు, మానసిక సలహాలు ఇవ్వాలి, ఫీజు వాపసు సులువుగా ఉండాలి అని. హాస్టళ్లలో స్ప్రింగ్‌ఫ్యాన్లు, బాల్కనీలకు వలలు కట్టారు. 'దర్వాజే పే దస్తక్', పోలీసుల 'కాళికా స్క్వాడ్', 'కలెక్టర్‌తో రాత్రి భోజనం' వంటి కార్యక్రమాలు పెట్టినా, ఇవన్నీ పైపైన పూతలేనని, అసలు సమస్యను పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఈ చర్యలు మంచివే అయినా, అసలు సమస్య అయిన తీవ్రమైన పోటీ, తల్లిదండ్రుల అవాస్తవిక అంచనాలు, కోచింగ్ సెంటర్ల వ్యాపార ధోరణి వంటివి మారడం లేదు. జేఈఈ, నీట్‌లకే అతి ప్రాధాన్యం తగ్గించి, ఇతర వృత్తివిద్య, నైపుణ్య కోర్సులను ప్రోత్సహించాలి. బట్టీ చదువు కాకుండా, ఆలోచించేలా, జీవిత నైపుణ్యాలు నేర్పేలా సిలబస్ ఉండాలి. తల్లిదండ్రులు, సమాజం పిల్లలపై అవాస్తవిక అంచనాలు తగ్గించుకోవాలి. మార్కులకంటే మానసిక ఆరోగ్యంముఖ్యం. మానసిక సాయం తీసుకోవడాన్ని ప్రోత్సహించాలి. ప్రతి కోచింగ్ సెంటర్, స్కూల్‌లో కౌన్సెలర్లు ఉండాలి. ఒత్తిడి తగ్గించే కార్యక్రమాలు, ఇరవై నాలుగు గంటలూ అందుబాటు లో హెల్ప్‌లైన్లు అవసరం. కోచింగ్ సెంటర్ల తప్పుడు ప్రకటనలను నిషేధించాలి. పిల్లల బాగోగులను పట్టించుకునే విధంగా ఉండాలి. నచ్చకపోతే ఫీజు వాపసు పారదర్శకంగా ఉండాలి. విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం, ఆటపాటలకు, ఇతర వ్యాపకాలకు సమయం ఉండాలి. కోటాలో ఈ లేత ప్రాణాలు రాలిపోవడం చూస్తుంటే, చదువు పేరుతో పిల్లల మానసిక ఆరోగ్యాన్ని గాలికొదిలేస్తే ఎంత ప్రమాదమో అర్థమవుతోంది. ఈ విషాదాలకు ముగింపు పలకాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. ●

# మహిళల వ్యక్తిత్వంపై దాడిని ఉపేక్షించేది లేదు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 8:** ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి మనది అని, స్త్రీమూర్తులను ఆరాధించే సమాజం మనది అని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఇది మన సంప్రదాయమని, మన భారతీయ జీవన విధానం అన్నారు. ముఖ్యంగా మన తెలుగు ప్రజల విషయానికొస్తే ఆడబిడ్డను, అమ్మను ఎంతో ఆదరణతో చూస్తామన్నారు. అలాంటి మన రాష్ట్రంలో రాజకీయ కక్షతో, మీడియా విశ్లేషణల




**-రాజకీయ, మీడియా ముసుగులో మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వారిపై అత్యంత కఠిన చర్యలు**
**-సిఎం చంద్రబాబునాయుడు**

పేరుతో నిస్సిగ్గుగా ఏకంగా మన తల్లులు, చెల్లెళ్లపై దారుణ వ్యాఖ్యలు చేయటం క్షమించరాని నేరం అని పేర్కొన్నారు. వాళ్లు ఎప్పుడూ అనుసరించే ఈ విష సంస్కృతిపై తిరుగుబాటుగా గత ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చినా వారి వైఖరిలో మార్పు రాలేదనేది సుస్పష్టం అన్నారు. రాజధాని గురించి , ఆ ప్రాంత మహిళల వ్యక్తిత్వాలను అవమానించేలా వేశ్యలు అంటూ చేసిన దారుణ వ్యాఖ్యలను ఉపేక్షించే ప్రసకినత లేదన్నారు. రాజకీయ, మీడియా ముసుగులో జరుగుతున్న ఇలాంటి వికృత పోకడలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. తన సొంత మీడియా ఛానల్ ద్వారా జరిగిన ఈ దారుణాన్ని ఒక మాజీ సిఎంగా ఉన్న వ్యక్తి ఇప్పటికీ ఖండించకపోవటం, స్త్రీ జాతికి క్షమాపణ చెప్పకపోవటం మరింత విచారకరం అన్నారు. రాజధానిపై విషం చిమ్మే కుట్రలో గట్టు దాటి మహిళల మనోభావాలను గాయపరిచిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గత విధ్వంస ప్రభుత్వంపై రాజధాని మహిళల పోరాటాన్ని మనసులో పెట్టుకుని ఆ ప్రాంత మహిళలపై ఉద్దేశ్యపూర్వకంగా, నీచాతినీచంగా చేసిన ఈ వ్యాఖ్యలు మొత్తం మహిళా సమాజన్నే అవమానించటం, మహిళలను గౌరవించే, వారి ఆత్మగౌరవానికి అండగా నిలిచే 'కూటమి' ప్రభుత్వం ఈ నీచ సంస్కృతికి చెక్ పెట్టే బాధ్యత తీసుకుంటుందన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీలక్ష్మీనరసింహ- ఆంజనేయ హవనం

గుంటూరు కల్చరల్, జూన్ 8, ప్రభాతవార్త : స్థానిక కృష్ణనగరలోని శ్రీగోదా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ నిర్వాహకులు ధనకుదరం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో జరుగుతున్న క్రమంలో ఆదివారం ఉదయం సుప్రభాత సేవతో



ప్రారంభించి బాలభోగ నివేదన, నిరాజనం తీర్థప్రసాద గోష్టి అనంతరం లోకకళ్యాణాన్ని కాంక్షిస్తూ నిత్యహోమాల్లో భాగంగా శ్రీ లక్ష్మీనరసింహా-ఆంజనేయ హవనం పూర్ణాహుతి నిర్వహించారు. సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణ అనంతరం ఉత్సవ మూర్తులను కనుల పండువగా అలంకరించి విశేష శోభాయాత్ర నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ సోమవారం ఉదయం మహా పూర్ణాహుతి, తిరుప్పావడ సేవ, విశేష అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు.

## క్యాన్సర్‌ను అవగాహనతోనే జయించాలి

గుంటూరు కల్చరల్, జూన్ 8, ప్రభాతవార్త : క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సంస్థ కార్యాలయంలో ఆరోగ్యసభ నిర్వహించారు. కిమ్స్ చక్ర క్యాన్సర్ సెంటర్ కన్సల్టెంట్ అంకాలజిస్ట్ డాక్టర్ టి. మహతి ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఆరోగ్యసభలో డాక్టర్ మహతి మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి గుర్తించినప్పుడు అధైర్యపడక వెంటనే తగు వైద్యుని సంప్రదించి చికిత్స తీసుకున్నవారి జీవితం ఆనందంగా గడపవచ్చన్నారు. ఇటీవల ఈ క్యాన్సర్ వ్యాధికి సంబంధించి అనేక అధునాతన వైద్యపద్ధతులు వచ్చాయని కావున అధైర్య పడాల్సిన పనిలేదన్నారు. సమావేశానికి హాజరైన సభికులు లేవనెత్తిన క్యాన్సర్‌కు సంబంధించిన సందేహాలను నివృత్తిచేశారు. అనంతరం సంస్థ సభ్యులు డాక్టర్ మహతిని ఘనంగా సత్కరించారు. ఆరోగ్యసభకు టి.వి. సాయిరామ్ కోఆరిడ్నేటర్‌గా వ్యవహరించగా, అనవేమా ట్రస్ట్ అధ్యక్షుడు చల్లా అంజిరెడ్డి, ఆరోగ్య విషయాలవిశ్లేషకుడు వి.వి. రావు, స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆర్గనైజర్ శ్రీనివాసరావు, కిమ్స్ చక్ర క్యాన్సర్ సెంటర్ పి.ఆర్.ఓ. వైవి రెడ్డి లు పాల్గొని ప్రసంగించారు.




## 10న అవగాహన...లో మనమూ పాడుదాం రండి కార్యక్రమం

గుంటూరు కల్చరల్, జూన్ 8, ప్రభాతవార్త : అవగాహన సంస్థ ఆధ్వర్యంలో గత 15సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న మనమూ పాడుదాం రండి కార్యక్రమం జూన్ 10వ తేది మంగళవారం సాయంత్రం 6గంటలకు జరగనుంది. ఔత్సాహిక గాయనీ గాయకుల కోసం ప్రత్యేకంగా నిర్వహించబడుతున్న ఈ మనమూ పాడుదాం రండి కార్యక్రమంలో సినిమా, ప్రైవేటు గీతాలు, పద్యాలు ఆలాపించవచ్చని వయస్సు, అనుభవంతో సంబంధం లేకుండా ఎవరైనా వచ్చి పాటలు, పద్యాలు ఆలాపించవచ్చని సంస్థ ప్రకటిస్తుంది. ప్రతినెలా ఇద్దరు సీనియర్ గాయనీ గాయకులకు సత్కారం ఉంటుందని కొత్తగా పాడటానికి వచ్చేవారికి, మహిళా గాయనీమణులకు ముందుగా అవకాశం ఇవ్వబడుతుంది. మంచిపాటలు పాడుదాం. విందాం రండి అంటూ నిర్వహించబడుతున్న కార్యక్రమానికి హాజరు కావలసిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## బిఎన్ఐ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

గుంటూరు విద్య, జూన్ 8, ప్రభాతవార్త : వ్యాపారస్తుల పరస్పర ప్రోత్సాహంతో వారి ఆర్థికాభివృద్ధి, వ్యాపారాభివృద్ధి ధ్యేయంగా గత 7సంవత్సరాలుగా పనిచేస్తున్న బిఎన్ఐ ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. బిఎన్ఐ ప్రాజెక్ట్ చైర్మన్ విద్యాదరరావు, కె. శేషు, పొట్రు వీరయ్య చౌదరి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ సజీలా విచ్చేశారు. కార్యక్రమంలో హిందూ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి మరియు కరస్పాండెంట్ ఎస్. మధుసూదన్‌రావు, ప్రిన్సిపాల్ ఎం.వి. నాగభూషణం లు తమ పూర్తి సహాయ సహకారాలు అందించారు. బిఎన్ఐ గుంటూరు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శేఖర్‌బాబు కార్యక్రమ ఏర్పాట్లు పర్యవేక్షించారు. బిఎన్ఐ గుంటూరు కి చెందిన 300మంది సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ప్రపంచ రైతు నేత...ఆచార్య ఎన్జీరంగా

పొన్నూరు, జూన్ 8, ప్రభాతవార్త: రైతాంగ సమస్యల పరిష్కారానికి తనదైన శైలిలో నినదించి ప్రపంచ రైతు నేతగా ఆచార్య ఎన్జీ రంగా గుర్తింపు పొందారని వ్యవసాయ సలహా మండలి జిల్లా మాజీ డైరెక్టర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొద్దులూరి రంగారావు అన్నారు. ఆచార్య ఎన్జీ రంగా 30వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఐలాండ్ సెంటర్‌లోని రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా రంగా సమాధివద్ద కూడా పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొద్దులూరి మాట్లాడుతూ మా చిన్నతనంలోనే పాఠశాలల్లో మహాత్మాగాంధీకి జై...నెహ్రూకి జై...రంగాకి జై అని పిలిచేవారని గుర్తు చేశారు. నెహ్రు తర్వాత ప్రధానమంత్రి ఎవరంటే ఠక్కున రంగా అనేవారన్నారు. భారత పార్లమెంట్‌లో 60సంవత్సరాలు ఎంపిగా ఉన్న ఏకైక రైతు నేత రంగా మాత్రమేనన్నారు. రంగాజీ పార్లమెంట్‌లో ఉండగా రైతాంగ సమస్యలకు, రైతులకు ప్రథమ ప్రాధాన్యత అని అందరూ ప్రధానులు అనేవారన్నారు. ప్రతి ఒక్కరూ ఆచార్య ఎన్జీరంగా ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. వెలగా సుబ్బారావు, ఆకుల జానకీబాబు, గోగినేని అనిల్‌కుమార్, గురుబాలు, కంచర్ల రాజేష్‌బాబు, ముతినేని మధుబాబు, పెదపూడి



అమరావతి వార్త



## రాజధాని మహిళలకు క్షమాపణ చెప్పాలి...



తాడేపల్లి, జూన్ 8, ప్రభాతవార్త : అమరావతి రాజధాని మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సెల్‌లో అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ డిమాండ్ చేశారు. యర్రబాలెంలో ఆదివారం టిడిపి సీనియర్ నాయకులు చావలి ఉల్లయ్య కార్యాలయంలో ఆయన మాట్లాడారు. టివి డిబెట్‌లో జర్నలిస్టులు కెఎస్ఆర్, కృష్ణంరాజులు రాజధాని మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యను ఆయన ఖండించారు. అమరావతి జేఏసి మహిళలు రాజధాని కోసం శాంతియుతంగా ఉద్యమాలు చేస్తుంటే ఆనాడు రాజ్యాంగాన్ని ఉల్లంఘించి మహిళలను పోలీసులచే కొట్టించారన్నారు. .టిడిపి సీనియర్ నాయకులు చావలి ఉల్లయ్య ,రాష్ట్ర సివిల్ సప్లయి కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్ధసారధి, టిడిపి నాయకులు ఆలా వెంకట నారాయణ, కటకం వాసు, గుమ్మడి కోటేశ్వరరావు, సంగేపు సురేష్‌కుమార్ పాల్గొన్నారు.





ఆదివారం హైదరాబాద్‌లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ రచించిన 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణలో పాల్గొన్న సిఎం చంద్రబాబునాయుడు




**వెబ్ కౌన్సెలింగ్ వద్దు:** ఎస్జీటీ ఉపాధ్యాయుల బదిలీలను మాన్యువల్ పద్ధతిలోనే నిర్వహించాలని కోరుతూ ఆదివారం డిఇఒ కార్యాలయాన్ని ముట్టడించిన ఉపాధ్యాయ సంఘాల నేతలు, చిత్రంలో ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి హాజరైన ఉపాధ్యాయులు (గుంటూరు విద్య-ప్రభాతవార్త)

## తెలుగుదేశంతోనే ఆర్యవైశ్యుల అభివృద్ధి : ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట, జూన్ 8 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీతోనే ఆర్యవైశ్యుల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. ఆదివారం అట్టహాసంగా టిడిపి ప్రోగ్రాం కమిటీ ఛైర్మన్ టి సత్యనారాయణ పదవి బాధ్యతల ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య సభకు



అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తన విజయంలో ఆర్యవైశ్యుల పాత్ర ఎంతో కీలకంగా ఉందన్నారు. ప్రారంభం నుండి టిడిపికి, వ్యక్తిగతంగా తనకు ఆర్యవైశ్యులు అండగా ఉండటం జరిగిందన్నారు. వ్యవసాయంతో పాటు వ్యాపారం అభివృద్ధి చెందితే సమాజం ముందుకు వెళుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆర్యవైశ్యులకు అండగా నిలిచి వారి వ్యాపారాలకు తగిన సహకారం అందిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ పట్టణంలో 19,705ఓట్ల మెజార్టీ వచ్చేందుకు ఆర్యవైశ్యులు సహకారం ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథలయాల సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## తీరంలో కొట్టుకుపోతున్న వ్యక్తి ప్రాణాలను రక్షించిన పోలీసులు

బాపట్ల, జూన్8, ప్రభాతవార్త: బాపట్ల సూర్యలంక సముద్ర తీరంలో వ్యక్తి కొట్టుకుపోతున్న యువకుడిని రూరల్, మెరైన్ పోలీసులు రక్షించిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం వివరాలలోకి వెళితే బట్టిప్రోలు మండలం అద్దేపల్లి గ్రామానికి చెందిన చేబ్రోలు కిషోర్ ఆదివారం ఉదయం సూర్య లంక సముద్ర తీరంలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు అకస్మాత్తుగా వచ్చిన సుడిలో చిక్కుకొని సముద్రంలో మునిగిపోయాడు. పరిస్థితులను గమనించిన విధులలో ఉన్న ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్ళు వెంటనే స్పందించి తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా హుటాహుటిన సముద్రంలోకి దూకి చేబ్రోలు కిషోర్ ప్రాణాలను రక్షించి ఒడ్డుకు చేర్చి, ప్రథమ చికిత్స అందించారు. ఈ సందర్భంగా కిషోర్‌ను రక్షించిన సిబ్బంది రూరల్ హెడ్ కానిస్టేబుల్ పోతురాజు, నాగరాజు, నరసింహ, గజఈతగాళ్ళను యాత్రికులు మేరైన్ ఎస్సై శ్రీనివాసరావు అభినందించారు.



## కోటప్పకొండ రెడ్ల సత్రం 25సంవత్సరాల సిల్వర్ జూబ్లీ వేడుకలు

నరసరావుపేట , జూన్ 8 ప్రభాతవార్త : మండలంలోని కోటప్పకొండ రెడ్ల సత్రం 25సంవత్సరాల సిల్వర్‌జూబ్లీ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. సత్రం కమిటి సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. డాక్టర్



గోపిరెడ్డి మాట్లాడుతూ గత 25సంవత్సరాలుగా సత్రం కమిటి సభ్యులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. నియోజకవర్గంతో పాటు ఇతర ప్రాంతాలలో ఉన్న కుల పెద్దలు అందిస్తున్న సహకారం ఎంతో ఉందని తెలిపారు. సత్రంలోని యోగి వేమారెడ్డి విగ్రహానికి తొలుత డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి నివాళి తెలిపారు. అదే విధంగా సత్రంలో ఉన్న పెద్దలను ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డితో పాటు నాయకులు భవనం రాఘవరెడ్డి, కొమ్మసాని కమలాకర్‌రెడ్డి, యన్నం రాధాకృష్ణారెడ్డి, మాగులూరి రమణారెడ్డి , అన్నెం పున్నారెడ్డి, మాజీ ఎంపిపి తన్నీరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మాగంటి గోపీనాధ్‌కు నివాళులర్పించి న మంత్రి నారా లోకేష్ దంపతులు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 8:** హైదరాబాద్ జూబ్లిహిల్స్‌లో ఎమ్మెల్యే మాగంటి గోపీనాధ్ భౌతికాయాన్ని ఎపి రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు సందర్శించి



నివాళులర్పించారు. మాదాపూర్‌లోని ఆయన నివాసానికి చేరుకుని అంజలి ఘటించారు. అనంతరం గోపీనాధ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పెదనందిపాడులో అట్టహాసంగా రాష్ట్రస్థాయి కర్రసాము పోటీలు

పెదనందిపాడు, జూన్ 8, ప్రభాతవార్త: పెదనందిపాడులో 'కూటమి' నాయకుడు, దాత రావి శివరామకృష్ణయ్య సహకారంతో స్థానిక జడ్పీ పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసి రాష్ట్రస్థాయి కర్రసాము పోటీలను పెదనందిపాడుకు చెందిన కర్రసాము సీనియర్ క్రీడాకారుడు నిమ్మగడ్డ





సత్యనారాయణ ప్రారంభించారు. ఈపోటీల్లో 6 జిల్లాల నుంచి 136 మంది కర్రసాము క్రీడాకారులు పాల్గొన్నారని కమిటీ కన్వీనర్ మామిళ్లపల్లి రమేష్‌బాబు తెలిపారు. అమలాపురానికి చెందిన 12 ఏళ్ల బాలిక రాయుడు జోత్స్న ఈ పోటీల్లో నైపుణ్యత చూపి నాలుగు స్వర్ణ, ఒక వెండి బహుమతులతోపాటు ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్య ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. జోత్స్నకు ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఇంటర్నేషనల్ రిఫరీగా సిహెచ్ శ్రీరామ్ వ్యవహరించగా, కార్యక్రమంలో దివ్వి నాగరాజు, నూతి శ్రీనివాసరావు, పొత్తూరి సత్యనారాయణ, పేరయ్య, అప్పారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## ఏపి ఈ ఏపి సెట్-2025లో సత్తా చాటిన భాష్యం విద్యార్థులు

గుంటూరు విద్య, జూన్ 8, ప్రభాతవార్త : ఏపి ఈ ఏపి సెట్-2025 ఫలితాల్లో భాష్యం విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారని భాష్యం విద్యాసంస్థల చైరమ్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. ఆదివారం విడుదలైన ఫలితాల్లో టి. విక్రమ్ లెవీ స్టేట్ 6వ ర్యాంకు, కె. పార్ధసారధి 19వ ర్యాంకు, ఎ. నోషిక్ సాయి 25, యు. తారికశ్రీ 28, కె. విక్రాంత్ 32, ఎస్కె అబ్దుల్ రహీమ్ 32, సిహెచ్ మణికంఠ 38, ఎస్. వెంకటసాయి చక్రి 42, డి. జస్వంత్ బాలాజి 49, వి, మహేష్ చంద్ర 56, షేక్ వసీమా 60, వి. అన్విత్ చేతన్ 67, కె. యశ్వంత్ 71, డి. సుభాష్ 73, యు. మణికంఠ నాయుడు 74, పి. లక్ష్మీనారాయణ 82, ఎస్. ప్రేమ్ జడ్సన్ ప్రసన్న 95, జి. సాయి మనోజ్ఞ 98, సిహెచ్ నాగ వెంకట నీరజ్ 99, ఎన్. సుజీత్ 100వ ర్యాంకు వంటి 100లోపు 20 స్టేట్ ర్యాంకులతో భాష్యం ది బెస్ట్ అని నిరూపించారని రామకృష్ణ పేర్కొన్నారు. భాష్యం విద్యార్థి టాప్ టెన్‌లో ర్యాంకు కైవశం చేసుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. భాష్యం ఐఐటి జేఈఈ అకాడమీ, మెడెక్స్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో తిరుగులేని ఫలితాలు సాధించారన్నారు. జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో కూడా భాష్యం విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. రాష్ట్రస్థాయి ఈఏపి సెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు భాష్యం విద్యాసంస్థల చైరమ్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్‌రామ్‌లు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.



## సీసీ రోడ్డు నిర్మాణానికి మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి భూమిపూజ

మాచర్ల, జూన్ 8 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలోని కిడ్స్ పాఠశాల వద్ద నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వనమహోత్సవంలో భాగంగా కిడ్స్ పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవతలు నడయాడిన నేల, సాక్ష్యాత్తు అమరలింగేశ్వరుడు కొలువుదీరిన పుణ్యక్షేత్రం ఏపీ రాజధానిని కండకావరంతో వేశ్యల రాజధాని అంటారా అని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.



**గ్రీన్ మాచర్లకు సహకరించాలి:** మాచర్ల పరిసరాల పరిశుభ్రతతోపాటు పచ్చదనంతో పట్టణం విలసిల్లేలా అందరూ సహకరించాలని ఎమ్మెల్యే జూలకంటి కోరారు. పట్టణ నవీకరణకు, పచ్చదనానికి ప్రజలు అధికారులు, పారిశ్రామిక వేత్తలు, రాజకీయాలకు అతీతంగా మేదావులు, బాధ్యతగా వ్యవహరించినప్పుడే గ్రీన్ మాచర్ల సాధ్యపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, ఛైర్మన్ మదార్‌సాహెబ్, మాచర్ల కేసీపీ జనరల్ మేనేజరు వెంకటరమణ, తెదేపా పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, యెనుముల కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 27న రాబోతున్న 'కన్నప్ప' ను ఆశీర్వదించండి

## గుంటూరులో జరిగిన ప్రీ రిలీజ్ వేడుకలో డా. మోహన్ బాబు



**డైనమిక్ హీరో** విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' విడుదలకు సిద్ధమవుతోంది. డాక్టర్ ఎం. మోహన్ బాబుతో పాటుగా ఈ చిత్రంలో విష్ణు మంచు, ప్రీతి ముకుందన్, అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్ లాల్, ముఖేష్ రిషి, కాజల్ అగర్వాల్ ముఖ్య పాత్రల్లో నటించారు. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై డా. మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. జూన్ 27వ తేదీన ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ వేగవంతం చేసిన టీమ్ జూన్ 7న గుంటూరులో ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో..

డా. మోహన్ బాబు మాట్లాడుతూ.. 'మా అమ్మకి పుట్టుకతో రెండు చెవులు వినిపించేవి కావు. అందరూ నా వాయిస్‌ని మెచ్చుకుంటుంటే ఆ మాటలు మా తల్లికి వినిపిస్తే ఎంత బాగుండేది అనుకునేవాడిని. జీవితంలో భయం అనేది ఉండకూడదు, తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడకూడదు, మా విద్యాలయాల్లో విద్యార్థులకు అదే నేర్పిస్తున్నాను. కన్నప్ప సినిమాని ఆ పరమేశ్వరుడు ఆశీర్వదించాడు. నా కంటే చిన్నవాడు, నా బావ ప్రభాస్‌కు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మామధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం ఉంది. మానవత్వం, మంచి హృదయం ఉన్నవాడు ప్రభాస్. ఇండియాలోనే కాదు, వరల్డ్ వైడ్‌గా ఉన్న టాప్ హీరోలలో ప్రభాస్ ఒకడు. సినిమాలో నటించాలని కోరిన వెంటనే ఓకే చెప్పారు.మోహన్ లాల్ వర్సటైల్ యాక్టర్. కన్నప్పలో చేయమని అడిగిన వెంటనే చేస్తానని అన్నారు. శరత్ కుమార్, అక్షయ్ కుమార్, బ్రహ్మానందం.. ఇలా అందరినీ ఆ భగవంతుడే ఈ సినిమాలోకి రప్పించాడు. ప్రభుదేవా డ్యాన్స్ మాస్టర్‌గా ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నారు. జూన్ 27న రాబోతోన్న 'కన్నప్ప'ను ఆశీర్వ దించండి' అన్నారు. విష్ణు మంచు మాట్లాడుతూ.. .. 'కన్నప్ప' ఫస్ట్ రోడ్‌షో గుంటూరులోనే జరిగింది. ఈ సినిమా తీయడానికి, నేను ఇక్కడ నిలబడటానికి చాలామంది సాయం చేసారు. నాకు మా నాన్న దేవుడు.. ఆయన లేకపోతే నేను లేను. ఈ జర్నీ స్టార్ట్ చేసినప్పటి నుంచి నిన్నటి వరకూ కూడా బ్రహ్మానందం గారు ఈ సినిమా విషయంలో ధైర్యం చెబుతూనే ఉన్నారు. ప్రభుదేవా ఒక కొరియోగ్రాఫర్‌గా, నటుడిగా, డైరెక్టర్‌గా సక్సెస్ చూసారు. ఆయన పనులన్నీ మానుకొని కన్నప్ప సినిమాకి మూడు పాటలు చేయాల్సిన అవసరం లేదు. అయినా మా కోసం చేశారు. డైరెక్టర్ ముఖేష్ సింగ్ భాష రాకపోయినా 'కన్నప్ప' సినిమా చేయడానికి వెంటనే ఒప్పుకున్నారు. సినిమా ఎప్పుడు చేస్తామో తెలియకుండానే 2017లోనే ఈ ప్రాజెక్ట్ చేయడానికి మ్యూజిక్ డైరెక్టర్ ఒప్పుకున్నారు. నా మిత్రుడు ప్రభాస్‌కి నేను ఎప్పటికీ రుణపడి ఉంటా. అతను కన్నప్ప సినిమా చేయడానికి కారణం.. నాన్న మీద ఆయనకు ఉన్న ప్రేమ, గౌరవం. నాన్న కోసం ప్రభాస్ ఈ సినిమా చేసారు కానీ, నాకోసం చేయలేదు. ఈ కాలంలోనూ పెద్దల పట్ల గౌరవం, స్నేహానికి విలువ ఉందనడానికి ప్రభాస్ ఒక ఉదాహరణ. మీరందరూ అతని స్టార్ డమ్‌నికాదు, అతని వ్యక్తిత్వాన్ని ప్రేమించండి. జీవితంలో ఒక సందర్భంలో మనందరికీ దేవుడు నిజంగానే ఉన్నాడా అనే డౌట్ ఉంటుంది. అక్కడి నుంచే భక్తి పుడుతుంది. దేవుడికి దాసోహం అవుతాం. కన్నప్ప సినిమా కూడా అంతే. ఈ ప్రయాణం ఒక వ్యక్తిగా నన్ను చాలా మార్చింది. దాదాపు 50 ఏళ్ల తర్వాత కన్నప్ప కథను చిత్రీకరించాం. యాభై ఏళ్ల తర్వాత కన్నప్ప కథను మరోసారి చెప్పరా అని శివుడు నన్ను ఎన్నుకున్నాడని నేను భావిస్తున్నా. కన్నప్పను ఎన్నో సంవత్సరాలుగా ఒక బిడ్డగా చూసుకున్నాం. జూన్ 27న మీ ముందుకు తీసుకొస్తున్నాం. అందరూ ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.

బ్రహ్మానందం మాట్లాడుతూ.. .. 'కన్నప్ప' చిత్రంలో విష్ణు బాబు అద్భుతంగా ఉన్నారు. గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. నిర్మాతగా మోహన్ బాబు పేరు ఉంటుంది.. కానీ నిర్మాతగా, హీరోగా విష్ణు చాలా కష్టపడ్డారు. ఈ చిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. రఘు బాబు మాట్లాడుతూ.. .. 'కన్నప్ప సినిమా ఒక రేంజ్. ఈ సినిమాను కనువిందు చేసేలా న్యూజిలాండ్‌లో తీశారు. అబ్బురపరిచే లొకేషన్స్‌లో తీశారు. కామెడీ, యాక్షన్, ఎంటర్ టైన్ మెంట్ అన్నీ కలిసి ఉండే భక్తి సినిమా కన్నప్ప. ఈ షూటింగ్ లో బాగా ఎంజాయ్ చేశాం. సినిమా చూశాక మీరు కూడా ఎంజాయ్ చేస్తారు' అన్నారు.

# 'అఖండ 2: తాండవం'

## ఫస్ట్ లుక్ టీజర్ 9న రిలీజ్



**గాడ్ ఆఫ్ మాసెస్** నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ 'అఖండ 2: తాండవం' కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. ఈ హైఆక్టేన్ సీక్వెల్ కథ, స్కేల్, నిర్మాణం, సాంకేతిక నైపుణ్యం.. ప్రతి అంశంలో అఖండను మించి ఉంటుదని హామీ ఇస్తోంది. ప్రతిష్టాత్మకమైన 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట అత్యంత భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎం. తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు. తాజాగా కర్స్ డబుల్ అప్‌డేట్‌లతో సర్ప్రైజ్ చేశారు. అఖండ 2 ఫస్ట్ లుక్, టీజర్ జూన్ 9న, బాలకృష్ణ పుట్టినరోజుకు ఒక రోజు ముందు విడుదల కానున్నాయి. ఈ పోస్టర్‌లో నంది, డమరుకంతో కూడిన త్రిశూలం కనిపిస్తుంది, దాని నేపథ్యంలో విశ్వ దిక్సూచి ఉంటుంది. ఈ పోస్టర్ చాలా క్యురియాసిటీని క్రియేట్ చేస్తోంది. సినిమా షూటింగ్ షెడ్యూల్ ప్రకారం జరుగుతోంది. టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తుంది. డైనమిక్ ఆది పినిశెట్టి ఇంటెన్స్ పాత్రని పోషిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తోంది. సంగీత సంచలనం థమన్ సంగీతం అందిస్తున్నారు, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ ది రాంప్రసాద్ డీవోపీగా పని చేస్తున్నారు. ఎడిటర్ తమ్మిరాజు. ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్. దసరా కానుకగా సెప్టెంబర్ 25న 'అఖండ 2' పాన్ ఇండియా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. నటీనటులు: గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సంయుక్త, ఆది పినిశెట్టి సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపి ఆచంట, బ్యానర్: 14 రీల్స్ ప్లస్, సమర్పణ: ఎం తేజస్విని నందమూరి, సంగీతం: థమన్ ఎస్, డీవోపీ: ది రాంప్రసాద్, సంతోష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కోటి పరుచూరి, ఆర్ట్: ఏఎస్ ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, ఫైట్స్: రామ్‌లక్ష్మణ్, పీఆర్వో: వంశీశేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో

# 'ఎన్‌బికె 111' అనౌన్స్‌మెంట్

**గాడ్ ఆఫ్ మాసెస్** నందమూరి బాలకృష్ణ వరుస బ్లాక్ బస్టర్లతో దూసుకుపోతున్నారు. ఆయన పుట్టినరోజు (జూన్ 10) పురస్కరించుకొని బాలకృష్ణ 111వ చిత్రం అధికారికంగా ప్రకటించారు. 'ఎన్‌బికె 111' చిత్రానికి బ్లాక్ బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తారు. భారీ బ్లాక్ బస్టర్ హిట్ వీరసింహారెడ్డి తర్వాత ఇది వారి సెకెండ్ కొలాబరేషన్. ప్రస్తుతం 'పెద్ది'వంటి పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మిస్తున్న వెంకట సతీష్ కిలారు, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో ఈ కొత్త ప్రాజెక్ట్‌ను మ్యాసీవ్ స్కేల్ లో నిర్మించనున్నారు. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో ఉగ్ర సింహం ఫెరోషియస్ ఇమేజ్ వుంది. దాని ముఖంలో సగం లోహ కవచం, మిగిలిన సగం వైల్డ్ గా కనిపిస్తోంది. ఈ అద్భుతమైన ఇమేజ్



బాలకృష్ణ ఈ చిత్రంలో పోషించబోయే ఇంటెన్స్ పవర్ ఫుల్ క్యారెక్టర్‌ని ప్రజెంట్ చేస్తోంది. మాస్, కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లతో అదరగొట్టే దర్శకుడు గోపీచంద్ మలినేని తొలిసారిగా హిస్టారికల్ బ్యాక్ డ్రాప్‌లోకి అడుగుపెట్టనున్నారు. బాలకృష్ణ కోసం ఆయన ఇంతకు ముందు చూడని అవతార్‌ను రూపొందిస్తున్నారు. ఇది గ్రాండియర్, హిస్టరీ, హైఆక్టేన్ యాక్షన్‌ను బ్లెండ్ చేసే ఒక ఎపిక్ స్టోరీ. పవర్ ఫుల్ అండ్ యూనిక్ గా వుండబోతున్న ఈ స్క్రిప్ట్ ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ చివరి దశలో ఉంది. మిగిలిన తారాగణం, సాంకేతిక సిబ్బందిని మేకర్స్ త్వరలో అనౌన్స్ చేస్తారు.

# 'కట్టలన్' కీలక పాత్రలో సునీల్

**బిగ్గెస్ట్ పాన్ ఇండియా బ్లాక్** బస్టర్ మార్కో విజయం తర్వాత క్యూబ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాత షరీఫ్ మహమ్మద్, తన తదుపరిప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా 'కట్టలన్'ను అనౌన్స్ చేశారు. ఇదిపాన్‌ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న హైయాక్షన్ థ్రిల్లర్. ప్రముఖ నటుడు ఆంటోనీ వర్గీస్ (పేపే) హీరోగా నటిస్తున్నారు. దర్శకత్వం పాల్ జార్జ్. ఈ చిత్రంలో కీలక పాత్రలో సునీల్ నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. సునీల్ స్టయిలీష్ లుక్‌లో కనిపిస్తున్న అనౌన్స్ మెంట్ పోస్టర్ అదిరిపోయింది. ఈ మూవీకి కాంతార 2 ఫేం అజనీష్ లోకనాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు.ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ సంచలనంగా మారింది. వర్షంలో తడిచిన పేపే, చుట్టూ పడి ఉన్న మృతదేహాలు, ఏనుగు దంతాల మధ్య నిలబడి వుండటం కథలో ఉండబోయే వైలెన్స్ సూచిస్తోంది. మార్కో స్థాయిని మించి ఉండబోతోందని సంకేతాలు ఇస్తోంది. జైలర్, లియో, జవాన్, కూలీ లాంటి చిత్రాలకు టైటిల్ ఎం ట్స్ డిజైన్ చేసిన ఐడెంట్ ల్యాబ్స్ ఈ సినిమాకి కూడా టైటిల్ డిజైన్ చేశారు.



# 'సర్దార్ 2' షూటింగ్ పూర్తి

**హీరో కార్తి** తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయిన 'సర్దార్'కి సీక్వెల్ 'సర్దార్ 2'తో ప్రేక్షకులు ముందుకు రానున్నారు. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ 'సర్దార్2' కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ గ్రాండ్‌గా నిర్మిస్తోంది. తాజాగా ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా టీం అందరూ సెట్‌లో కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేసుకున్న ఫోటోలని మేకర్స్ షేర్ చేశారు. ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో మాళవిక మోహన్, ఆషికా రంగనాథ్, రజిషా విజయన్ ఫిమేల్ లీడ్స్‌గా నటిస్తుండగా ఎస్‌జె సూర్య ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు.'సర్దార్ 2' భారీ బడ్జెట్‌తో హ్యూజ్ స్కేల్‌లోతెరకెక్కుతోంది. ఈ సినిమాకి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. 'సర్దార్ 2' చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ సి విలియమ్స్ ఫోటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్ నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్. విజయ్ వేలుకుట్టి ఎడిటర్. తిశి పాల్ పాండి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఎ వెంకటేష్ సహ నిర్మాతగా, ఎస్. లక్ష్మణ్ కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



# 'సోలో బాయ్' జూలై 4న విడుదల!

**బిగ్ బాస్ షోతో** పాపులర్ అయిన యంగ్ హీరో గౌతమ్ తాజా చిత్రం 'సోలో బాయ్' ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. నవీన్ కుమార్ దర్శకత్వంలో సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సతీష్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్వేతా అవస్తి, రమ్య పసుపులేటి హీరోయిన్లుగా మెరవనున్నారు. ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లో పోసాని కృష్ణ మురళి, అనిత చౌదరి, అరుణ్ కుమార్, ఆర్కే మామ, షఫీ, డాక్టర్ భద్రం వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన 'సోలో బాయ్' ఫస్ట్ లుక్ పోస్టర్, సాంగ్ సినీ లవర్స్‌ను ఆకర్షిస్తున్నాయి. తాజాగా రిలీజైన పోస్టర్‌లో గౌతమ్.. రమ్య పసుపులేటితో కలిసి కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో రొమాంటిక్ లుక్‌లో ఆకట్టుకున్నాడు. ఈ పోస్టర్ యూత్‌లో హైప్ క్రియేట్ చేస్తోంది. మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని జూలై 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. యూత్‌ఫుల్ కథతో, రొమాంటిక్ వైబ్‌తో, ఎంటర్‌టైన్‌మెంట్ డోస్‌తో ఈ సినిమా ప్రేక్షకులను ఫుల్ ఎంగేజ్ చేయనుంది. గతంలో 'ఆకాశ వీధుల్లో' చిత్రంతో ఆకట్టుకున్న గౌతమ్ మరోసారి హీరోగా ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నాడో చూడాలి!



# నంబర్ వన్ రేసులో మమిత బైజు

**నెక్స్ట్ కోలీవుడ్‌లో** నెంబర్ వన్ హీరోయిన్ ఎవరు? నెంబర్ వన్ రేస్ గురించి తెలియదు కానీ, ఇప్పుడున్న లైనప్ చూస్తుంటే మాత్రం మమిత బైజు కొన్నేళ్ల పాటు హల్‌చల్ చేయడం ఖాయమనే మాటలు వినిపిస్తున్నాయి. ప్రేమలు హీరోయిన్ తెలుగులో ఎంట్రీ ఇవ్వడంలో ఆలస్యమైనా, మన దగ్గర కూడా క్రేజ్‌ని హోల్డ్ చేయడంలో మాత్రం దిట్టే అని అంటున్నారు నెటిజన్లు. కొత్త సినిమాల టాపిక్ వచ్చిన ప్రతిసారీ క్రేజ్ ఉన్న హీరోయిన్లను గురించి మాట్లాడుకోవడం అలవాటు. ఇప్పుడు మమిత బైజు గురించి కూడా కోలీవుడ్‌లో అలాంటి టాపిక్కే నడుస్తోంది. ఫోర్త్ కమింగ్ స్టార్ హీరోల సినిమాల్లో నాయికగా మమిత పేరే స్ట్రాంగ్‌గా వినిపిస్తోంది. ప్రేమలు సినిమాతో పాపులారిటీ సంపాదించుకున్నారు మమిత బైజు. తెలుగులో వరుస సినిమాలతో హల్‌చల్ చేసే అవకాశాలు చాలానే ఉన్నాయనే టాక్ అప్పట్లో బాగా నడిచింది. బట్, సర్‌ప్రైజింగ్గా ఆమె కోలీవుడ్‌కే పరిమితమయ్యారు. ప్రస్తుతం విజయ్‌తో జననాయగన్ సినిమా చేస్తున్నారు మమిత. ఇటు తెలుగు ప్రొడక్షన్ హౌస్‌కి కూడా సైన్ చేశారు ఈ బ్యూటీ. ప్రదీప్ రంగనాథన్ నెక్స్ట్ సినిమాలో నాయికగా నటిస్తున్నారు మమిత బైజు. ఈ సినిమా ఓపెనింగ్ ఆ మధ్య జరిగింది. నెక్స్ట్ సూర్య సినిమాలోనూ హీరోయిన్‌గా నటిస్తున్నారు. పళని మురుగన్ ఆలయాన్ని దర్శించి పనులు మొదలుపెట్టేసింది టీమ్. సూర్య పక్కన ప్రేమలు బ్యూటీని ఎప్పుడెప్పుడు చూస్తామా అని వెయిట్ చేస్తున్నారు ఫ్యాన్స్.



# సరికొత్తగా 'పయనం' చిత్రం ప్రారంభం

**రోటి కపడా రొమాన్స్** చిత్రంతో కథానాయకుడిగా తనకంటూ ఓ గుర్తింపు పొందిన సుప్రజ్ హీరోగా, 'జనక అయితే గనక' చిత్రంలో తన అభినయంతో మెప్పించిన సంగీర్తన విపిన్ నాయికగా నటిస్తున్న నూతన చిత్రం 'పయనం' ఆదివారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఛాయచిత్రాలు పతాకంపై చందురామ్ దర్శకత్వంలో స్వర్ణ కమల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హీరో, హీరోయిన్లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్ క్లాప్ నివ్వగా, నటుడు, సంగీత దర్శకుడు రఘు కుంచె కెమెరా స్వీచాన్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'ఇదొక కొత్త కాన్సెప్ట్‌తో రూపొందిస్తున్న చిత్రమిది. డ్రామా సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రంలో ఆడియన్స్‌ను సర్‌ప్రైజ్ చేసే అంశాలు చాలా ఉంటాయి. అవసరాల శ్రీనివాస్ మా చిత్రంలో ఓ ముఖ్యపాత్రలో కనిపిస్తారు. అంతేకాదు ప్రతి పాత్ర ఎంతో సహజంగా ఉంటుంది' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ 'ఈతరం ప్రేక్షకులు మెచ్చే అంశాలతో రూపొందుతున్న ఓ వైవిధ్యమైన చిత్రమిది. మంచిర్యాల, తమిళనాడు, ఒరిస్సా పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ పూర్తిచేస్తాం. జూలై 7 నుండి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం' అన్నారు. సుప్రజ్, సంగీర్తన విపిన్, అవసరాల శ్రీనివాస్, రఘు కుంచె ఆమని, మైమ్ మధు, మెహబూబ్ భాషా తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచనా సహకారం, మాటలు, స్క్రీన్‌ప్లే: వీరా రెడ్డి, సతీష్ కుమార్ మూల, డీఓపీ: షోయబ్, సంగీతం: రఘు కుంచె, ఆర్ట్: రాజశేఖర్, కాస్ట్యూమ్ డిజైనర్: రూమ్ జైన్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: పి.భరత్ రెడ్డి, క థదర్శకత్వం: చందురామ్, నిర్మాత: స్వర్ణ కమల, బ్యానర్: ఛాయచిత్రాలు





## 'వైకాపాకు బుద్ధిని ప్రసాదించు దేవుడా'

పిట్టలవానిపాలెం,జూన్ 8,ప్రభాతవార్త: రాజధాని మహిళల గురించి సాక్షి టెలివిజన్ డిబేట్ కార్యక్రమంలో వి వి ఆర్ కృష్ణంరాజు చేసిన అసభ్యకరమైన మాటలు (వేశ్యల రాజధాని అని) క్షమించరానివని మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి



అన్నారు.ఆదివారం చందోలు పోలీస్ స్టేషన్‌లో వివిఆర్ కృషంరాజు చేసిన అసభ్యకరమైన మాటలపై కేసు నమెదు చేయాలని చందోలు ఎస్ఐ ఎం వెంకట శివకుమార్‌కు వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ పవిత్ర గంగా జలంతో నాటి ప్రధాని నరేంద్ర మోది చాలా పవిత్రంగా శంకుస్థాపన చేసిన ప్రజల రాజధానిగా పిలవ బడుతున్న అమరావతి రాజధాని గురించి రాజధాని మహిళల గురించి ఆయన అసభ్య పదజాలంతో కించపరిచారన్నారు. స్త్రీ జాతి ఆత్మగౌరవాన్ని, మొత్తం స్త్రీ సమాజాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడిన కృష్ణంరాజుని దేశద్రోహం కింద కేసు నమోదు చేయాలన్నారు.అదే విధంగా ఇలాంటి అసభ్యకరమైన విషయాలను పెంచి పోషిస్తున్న సాక్షి టీవీ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలన్నారు.ఈ కార్యాక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆఫ్జల్, మరియు పార్టీ సీనియర్ నాయకులు తదితరలు పాల్గొన్నారు.

## శ్రీగంగాపార్వతీ సమేత ముక్త్వేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణానికి శంకుస్థాపన

కొల్లిపర,జూన్ 8 ప్రభాతవార్త: మండల కేంద్రం కొల్లిపరలో వేంచేసియున్న శ్రీగంగాపార్వతీ సమేత ముక్త్వేశ్వరస్వామి దేవస్థానం పునః నిర్మాణానికి పండితులు..గ్రామ పెద్దలు శంఖుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఉదయం 7-42 గంటలకు స్వాతి నక్షత్రయుక్త మిధున నగ్న పుష్కరాంశమున శైవాగమ శాస్త్ర రీత్యా ప్రతిష్టాచార్యులు దుర్గారావు ఆద్వర్యంలో వేదపండితులు కొల్లిపర పిచ్చయ్యశర్మ,కొల్లిపర కుటుంబరావు,ముక్కామల





వెంకటరత్నశర్మ,సోమరాజుపల్లి నాగరాజు,కొల్లిపర నిరంజన్‌కుమార్‌శర్మ,పోగుల రామలింగేశ్వశర్మలు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శివాలయం నిర్మాణానికి శంఖుస్థాపన చేయటంతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.భక్తులకు గ్రామపెద్దలు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామపెద్దలు నెర్ల గురవారెడ్డి,ఆరిమండ బసవకుటుంబరెడి,బొంతు గోపాలరెడ్డి,కొల్లి పుల్లారెడ్డి,అవుతు బసివిరెడ్డి, గుదిబండి శ్రీనివాసరెడ్డి,భీమవరపు బసివిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తూములూరులో శ్రీగంగానమ్మతల్లి కొలుపులు

కొల్లిపర,జూన్ 8 ప్రభాతవార్త: మండల పరిధిలోని తూములూరులో వేంచేసిఉన్న శ్రీగంగానమ తల్లి అమ వారి కొలుపులను ఆదివారం ఘనంగా నిర్వహించారు.మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన శ్రీగంగానమ్మకు గ్రామస్తులు పాడిపంటలతో సౌభాగ్యవంతంగా వర్ధిల్లాలని కోరుతూ పూజలు చేసారు.మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి శ్రీగంగానమ్మ



అమ్మవారికి పసుపు,కుంకుమలతో పూజలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో పొంగళ్ళు నిర్వహించి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు.కొంతమంది భక్తులు అడుగుల మడుగులతో మేళతాళాలతో ఆలయానికి చేరుకుని తమ మొక్కుబడులు తీర్చుకున్నారు.పెద్దలు,,పిల్లలు,మహిళలు మెడలో గారెలు..బూరెలు దండలు వేసుకుని మొలకెత్తిన గింజల మూకుళ్ళతో మూకుమ్మడిగా తరలివచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి గంగానమ తల్లి చల్లగా చూడాలంటూ పూజలు నిర్వహించారు.కొలుపుల సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది.

## ఈఏపిసెట్ ఫలితాల్లో వడ్లమూడి విజ్ఞాన్ విద్యార్థుల ప్రభంజనం

పొన్నూరు, జూన్ 8,ప్రభాతవార్త: ఈఏపిసెట్ ఫలితాల్లో చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి అందరికంటే ముందు వరుసలో నిలిచారని విజ్ఞాన్ జూనియర్ కళాశాల సమన్వయకర్త గుదిమెళ్ళ శ్రీకూర్మనాథ్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుదిమెళ్ళ శ్రీకూర్మనాథ్ మాట్లాడుతూ వడ్లమూడిలోని విజ్ఞాన్ కళాశాలకు చెందిన ఎం.ఉమేష్ నారాయణన్(347),



ఎస్.డి.అర్షద్(565), వై.విష్ణు కార్తీక్(613), ఎస్.ప్రేమ్‌సాగర్(635), షేక్ ఎమ్రోజ్(736) వి.యశ వంత్ మణికంఠ(883), ఎం.కవిత(2735), జీవిఎ తేజస్వి(3008), విద్యాకళ(3415) ర్యాంకులు సాధించారని చెప్పారు. వెయ్యిలోపు ర్యాంకులు ఆరుగురు విద్యార్థులు, ఐదువేల లోపు ర్యాంకులు 25మంది విద్యార్థులు, 10వేలలోపు ర్యాంకులు 48మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ప్రణాళికాబద్ధమైన విద్యాబోధన వల్లే అన్ని పోటీ పరీక్షల్లో తమ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారన్నారు. ఉత్తమ ర్యాంకులతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య, విద్యాసంస్థల ఉపాధ్యక్షుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రిన్సిపాళ్ళు జె.మోహనరావు,వై.వెంకటేశ్వరరావు, సిబ్బంది అభినందించారు.

## కృష్ణంరాజుపై కఠిన చర్యలు తీసుకోవాలి...

గుంటూరు తూర్పు, కార్పోరేషన్, జూన్ 8,ప్రభాతవార్త: దేవతలు కొలువైన నేల....బుద్ధ భగవానుడు నడియాడిన పుణ్యభూమి. సంస్కృతి సంప్రదాయాలకు మణిహారంగా నిలిచిన అమరావతి రాజధాని మహిళలపై జర్నలిస్టు కృష్ణంరాజు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి గుడిపల్లి వాణి అన్నారు. ఆంధ్రప్రదేశ్ సెక్స్ వర్కర్లకు ప్రథమస్థానంలో ఉందని, వీరందరూ రాజధాని చుట్టూ ఉన్నారని సాక్షి చానల్ వేదికగా జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలపై ఆదివారం కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ వద్ద కృష్ణంరాజుకు వ్యతిరేకంగా



నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గుడిపల్లి వాణి మాట్లాడుతూ ప్రపంచ రాజధాని నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పునాదులు వేస్తే.... మూడు ముక్కలాటతో రాజధానిని జగన్ నీర్వర్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ రాజధాని నిర్మాణానికి వేగవంతంగా చర్యలు తీసుకొంటుంటే చూసి ఓర్వలేక, కడుపు మంటతో సాక్షి చానల్ వేదికగా అమరావతి మహిళలపై కృష్ణంరాజు నీచపు వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఇలాంటి దుష్ట పన్నాగాలకు తెరతీసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీల, కార్పోరేటర్ సమత, శనక్కాయల రాజకుమారి, పద్మావతి, శైలజ,

## ద్విచక్రవాహన దొంగల అరెస్టు

గుంటూరు తూర్పు కార్పోరేషన్, జూన్ 8,ప్రభాతవార్త: ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 22ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు నల్లపాడు పోలీస్ స్టేషన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు సంబంధించి



వివరాలను ఆదివారం గుంటూరు సౌత్ డిఎస్పీ జి.భానోదయ, నల్లపాడు సిఐ వంశీధర్ వెల్లడించారు. డిఎస్పీ భానోదయ మాట్లాడుతూ నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయశ్రీ హాస్పటల్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గుంటూరు వద్ద పార్కింగ్ చేసిన తన ద్విచక్ర వాహనాన్ని ఎవరో దొంగిలించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా స్థానికంగా లభించిన ఆధారాలతో నిందితులను గుర్తించామన్నారు. వారి వృత్తి ఆటో డ్రైవర్, బైక్ మెకానిక్ అయితే వారి ప్రవృత్తి మాత్రం ద్విచక్రవాహనాల దొంగతనం అని తెలిపారు. చల్లా అంజిబాబు గుంటూరు నగరంలో బైక్ మెకానిక్ షాపు నిర్వహిస్తూ 2012 నుండి దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఈ మధ్యకాలంలో పరిమిశెట్టి లక్ష్మణ్ తోడయ్యాడు. వీరు ఇరువురు చెడు వ్యసనాలకు బానిసలవడమే దొంగతనాలకు ప్రధాన కారణమని చెప్పారు. నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో-10 వాహనాలు, అరండల్‌పేట పిఎస్ పరిధిలో-3, పట్టాభిపురం పిఎస్ పరిధిలో-2, కొత్తపేట పిఎస్ పరిధిలో-2, లాలాపేట పిఎస్ పరిధిలో-2, పాత గుంటూరు పిఎస్ పరిధిలో-2 దొంగతనాలకు పాల్పడినట్లు చెప్పారు. ద్విచక్రవాహనాలను రికవరీ చేయడంలో కృషి చేసిన సిఐ కె.వంశీధర్, ఎస్సై పి. జనార్దన్, హెడ్‌కానిస్టేబుల్ కె.సుబ్బారావు, కానిస్టేబుళ్ళు షేక్ మస్తాన్ వలి, షేక్ నూరుల్లా, భిక్షు నాయక్, సాంబశివరావులను ఎస్పీ అభినందించారు. ఎస్పీ ఆదేశాల మేరకు సౌత్ డిఎస్పీ భానోదయ వారికి రివార్డులు అందించారు.

## సమస్యల పరిష్కారం కోసం దగ్గర లోని కార్యాలయంలో సంప్రదించవచ్చు : కమీషనర్ ధ్యానచంద్ర



విజయవాడ కార్పొరేషన్,జూన్ 8,ప్రభాతవార్త: నగరపాలక సంస్థకు చెందిన సమస్యల పరిష్కారం కోసం ప్రజలు దగ్గర లోని నగరపాలక సంస్థ కార్యాలయంలో సంప్రదించవచ్చని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఆదివారం ఆయన టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో కూడ నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని,అధికారులందరూ జోనల్ కార్యాలయంతో పాటు ప్రధాన కార్యాలయంలో కూడ అందుబాటులో ఉంటారని,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ప్రజలకు తెలియచేయాలి

విజయవాడ క్రైం,జూన్ 8,ప్రభాతవార్త: యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించేటట్లు నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే సదుద్దేశ్యంతో మొదలుపెట్టిన యోగాంధ్ర కార్యక్రమం ద్విగ్విజయంగా నిర్వహించాలన్నారు.ఆదివారం సాయంత్రం శాఖాధిపతులు,స్పెషల్ ఆఫీసర్లు,సిబ్బందితో ఆయన టెలికాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఒవిజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రధాన ర్యాలీ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి బెంజి సర్కిల్ వరకు జరగాలన్నారు. అందుకనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## నేర ప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తనతో మెలగాలి : పోలీసు అధికారులు


విజయవాడ క్రైం,జూన్ 3,ప్రభాతవార్త: నేర ప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తనతో మెలగాలని రౌడీషీటర్లకు,లా అండ్ ఆర్డర్,క్రైం సస్పెక్ట్‌లకు,చెడునడత కల్గిన వ్యక్తులకు పోలీసు అధికారులు సూచించారు. ఆదివారం ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధి లోని రౌడీషీటర్‌లకు,లా అండ్ ఆర్డర్,సస్పెక్ట్‌లకు కౌన్సిలింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎటువంటి అసాంఘిక,చట్ట వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనకుండా ఉండాలని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి,ఇతర మత్తు పదార్థాల వినియోగం,అక్రమ రవాణా



చేయకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీసు వారి నిఘాను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవ్వరైనా ఎక్కడైనా గొడవలు,ఇతర నేరాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## 87టిక్కీల పిడిఎస్ రైస్ స్వాధీనం..

ఎ కొండూరు, జూన్ 8, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం రేపూడి గ్రామానికి చెందిన మద్దిరెడ్డి నారాయణరెడ్డి అనే రైస్‌మిల్లు యజమానిపై తిరువూరు పిడిఎస్ టిడి శ్వేత, విసన్నపేట పిడిఎస్ డిటి నాగరాజు రెవిన్యూ సిబ్బంది పోలీసులు దాడి జరిపి మిల్లులో 35 టిక్కీలు బియ్యం మొక్కజొన్న మిక్సింగ్ చేసిన పిడిఎస్ రైస్‌ను రేపూడి నుండి విసన్నపేట మీదుగా నూజివీడు కోళ్ల ఫారాలకు తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని రైస్‌మిల్లు సీజ్ చేసినట్లు, తిరువూరు పిడిఎస్ డిటి శ్వేత ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. అలాగే రేపూడి రైస్‌మిల్లు నుండి మొక్కజొన్న పిడిఎస్ రైస్ మిక్సింగ్‌లో ట్రాక్టర్‌పై అక్రమంగా రవాణా చేస్తున్న 52 టిక్కీల పిడిఎస్ రైస్‌ను రేపూడి మిల్లు నుండి విసన్నపేట మీదుగా నూజివీడు తరలిస్తుండగా దాడిచేసి పట్టుకుని బియ్యాన్ని విసన్నపేట డీలర్ వద్ద ఉంచి ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి



మిల్లు యజమాని మద్దిరెడ్డి నారాయణరెడ్డిపై 6ఎ కేసు, క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు విసన్నపేట పిడిఎస్ టిడి నాగరాజు ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. ఈ దాడిలో ఎ కొండూరు ఆర్ఐ దివ్య ప్రసాద్ విఆర్వో వెంకటేశ్వరమ్మ, లక్ష్మయ్య, వెంకటేశ్వరరావు, పండుబాబు విఆర్వో పాల్గొన్నారు.

## అతావుల్లా బాబా దర్బార్‌లో బక్రీద్ పర్వదినం సందర్భంగా మహాదివ్య అన్నసమారాధన



ఎ కొండూరు, జూన్ 8, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ షరీఫ్‌లో బక్రీద్ పండుగ సందర్భంగా అలుపెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా హాజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బాబా ఆశీస్సులతో మహాదివ్య ప్రసాద వితరణ కార్యక్రమాన్ని పీఠాధిపతి ఖాజా బాబా కులమత వర్గ విచక్షణ లేకుండా దర్బార్‌కు వచ్చిన వేలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఎండి జాఫర్ సాధిఖ్, బొగ్దాది తాజ్ ఖాదర్ బాబు, మదని ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన బాబా భక్తులు పాల్గొని బాబా వారి దివ్య సమాధిని సందర్శించి అతావుల్లా బాబా పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దువా జరిపారు.

## కృష్ణా జలాలు సరఫరా చేసి మూత్రపిండాల వ్యాధిగ్రస్తులను ఆదుకోవాలి

ఎ కొండూరు, జూన్ 8, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలంలో మూత్ర పిండాల వ్యాధితో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులు కృష్ణావాటర్ ట్యాంకర్ల ద్వారా గత 10 రోజుల నుండి కాంట్రాక్టర్ సరఫరా నిలిపివేయడంతో మూత్రపిండాల వ్యాధిగ్రస్తులు డయాలసిస్ రోగులు శుద్ధి చేసిన తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తిరువూరు నియోజకవర్గ టిఎస్‌టియు సెక్రటరీ పంబా గిరిబాబు తిరువూరు నియోజక టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మేకల రామారావు (జాన్) ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## సమైక్య ప్రెస్‌క్లబ్‌కి అనుసంధానంగా హెల్పింగ్ హ్యాండ్స్



తిరువూరు, జూన్ 8, ప్రభాతవార్త : స్థానిక పట్టణ పరిధిలోని బోసుబొమ్మ సెంటర్ ఎంవిఎస్ డాక్టర్ రమేష్‌బాబు హాస్పటల్లో గర్భసంచి వ్యాధితో బాధపడుతున్న మల్లెల గ్రామ సర్పంచ్ వంగూరి మరియమ్మకు సర్జరీ నిమిత్తం అత్యవసరంగా బి-పాజిటివ్ బ్లడ్‌గ్రూప్ రెండు ప్యాకెట్లు అవసరంకాగా తిరువూరు హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్‌కు చెందిన సమైక్య ప్రెస్‌క్లబ్ లీగల్ అడ్వయిజర్ సీనియర్ న్యాయవాది మర్సకట్ల కుమార్‌ని సంప్రదించగా లక్ష్మీపురం గ్రామానికి చెందిన గ్రూపు సభ్యులైన వేముల తిరుపతిరావుతో కలిసి క్షణాల వ్యవధిలో హాస్పిటల్‌కి వచ్చి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. కామెడీ స్టార్ ఫజల్‌బాయ్ హెల్పింగ్ హ్యాండ్స్ గౌరవాధ్యక్షులు మల్లాది సూర్య ప్రకాశరావు, వరికూటి రవికుమార్, వంగూరి సతీష్, బాలమర్తి వెంకట్, వంగూరి కిషోర్, మడిపల్లి రాజబాబు, ల్యాబ్ టెక్నీషియన్ ఇస్లావత్ అర్జున్, సిరికొండ అభి (పరిపూర్ణ చారిటబుల్ ట్రస్ట్), మద్దిబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాపులకు రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి


విజయవాడ, జూన్ 8, ప్రభాతవార్త : కాపులను ఓట్‌బ్యాంక్‌గానే చూస్తూ ఎన్నికలవగానే గాలికి వదిలేస్తున్నారని కాపులకు రావాల్సిన రిజర్వేషన్లు ఇకనైనా వెంటనే అమలు చేయాలని కాపు జెఎసి



కన్వీనర్ ఆలా తారక రామారావు డిమాండ్ చేశారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాపు కార్పొరేషన్‌కు పాలకమండలిని ఏర్పాటు చేసి పలు పథకాలను వెంటనే అమలు చేయాలని లేకుంటే రాబోయే ఎన్నికల్లో కాపులు తీసుకునే నిర్ణయానికి గురికావాల్సివస్తుందని హెచ్చరించారు. పేదలపెన్నిధి, బడుగువర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడానికి ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. దీనిపై ప్రభుత్వం వెంటనే దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గొర్రెపాటి అర్జునరావు, వాదా ప్రసాదరావు, సంకటి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.


## జెఎన్‌టియు అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలలపై విచారణ జరిపించాలి

విజయవాడ, జూన్ 8, ప్రభాతవార్త : జెఎన్‌టియుకె అనుబంధంగా వున్న ఇంజనీరింగ్ కళాశాలల్లో జరుగుతున్న అవకతవకలపై వెంటనే విచారణ జరిపించి విద్యార్థుల భవిష్యత్తును రక్షించాలని ఏపి టిపిఐఈఎ అధ్యక్షుడు ఎంవి బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఆదివారం



విజయవాడలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుంటూరులో యూనివర్సల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజిలో నకిలీ ప్రిన్సిపల్, నకిలీ పిహెచ్‌డి సర్టిఫికెట్తో వున్న వ్యక్తి, విద్యా మరియు పరిపాలన వ్యవస్థను పూర్తిగా తన చేతుల్లోకి తీసుకుని యుజిసి నిబంధనలకు వ్యతిరేకంగా ఎంటెక్ (సిఎస్ఇ) రెగ్యులర్ కోర్సును నడుపుతున్నట్లు ఆధారాలతో నిరూపించబడిందన్నారు. ఈ నకిలీ జీవోల ఉదంతం వెలుగు చూసినందున విద్యార్థుల భవిష్యత్తును రక్షించడానికి వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని విచారణ జరిపించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## యోగాతోనే ఆరోగ్యం



పొన్నూరు, జూన్ 8,ప్రభాతవార్త: యోగాసనాలు ప్రతి నిత్యం క్రమం తప్పకుండా వేయడం ద్వారా పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందవచ్చని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు సూచించారు. స్థానిక ఇండోర్ స్టేడియం ఆవరణలో ఆదివారం యోగాంధ్ర-2025లో భాగంగా ప్రత్యేక యోగ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నెల రోజులపాటు ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. లిఅనంతరం యోగా గురువు మలిశెట్టి సుబ్రహ్మణ్యంను తదితరులను సన్మానించారు. ళిన్యాయవాది వట్టికూటి లీలాప్రసాద్, వివేకాఫాస్టర్ స్కూల్ డైరెక్టర్ ఉప్పల సుకుమార్‌బాబు, మాస్టర్ ట్రైనీ షేక్ యాసిన్‌బాబా, మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆకుల సాంబశివరావు, జి.కృష్ణకుమారి, కోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## లోక క్షేమం కోసం శాంతి కళ్యాణాలు నిర్వహించాలి

పొన్నూరు, జూన్ 8,ప్రభాతవార్త: లోక క్షేమాన్ని కాంక్షిస్తూ భగవంతునికి శాంతి కళ్యాణాలు, యజ్ఞ, యాగాది క్రతువులు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అర్చకస్వామి గోవర్ధనం రామకృష్ణ సూచించారు. స్థానిక సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో ఆదివారం కొంత మంది దాతలు



స్వామివారికి శాంతి కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వామి రామకృష్ణ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి మన పూర్వీకులు గుడికి, బడికి ప్రాధాన్యత ఇచ్చి, ఈ రెండు సక్రమంగా జరిగేందుకు ఆనాడే ఎంతో మంది దాతలు ముందుకు వచ్చారన్నారు. తొలుత శ్రీ స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపైకి ఉత్సవమూర్తులను వేంచేపుచేసి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అర్చకస్వామి రామకృష్ణ, రొంపిచర్ల గౌతమ్‌ల నేతృత్వంలో కళ్యాణోత్సవం అంత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. కళ్యాణోత్సవానికి సంబంధించిన పలు ఘట్టాలను విశదపరుస్తూ నిర్వహించిన కళ్యాణోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకొంది. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది.

## శలపాడులో భక్తిశ్రద్ధలతో జీవ ధ్వజ ప్రతిష్ఠా మహోత్సవం

పొన్నూరు, జూన్ 8,ప్రభాతవార్త: దేవాలయాలను ప్రశాంతతకు, ఆధ్యాత్మిక చింతనకు నిలయాలుగా రూపుదిద్దేందుకు ప్రభుత్వంతోపాటు దాతలు, గ్రామస్తులు కూడా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సూచించారు. చేబ్రోలు మండల పరిధిలోని శలపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ చంద్రశేఖరస్వామి వారి



దేవాలయంలో ఆదివారం జీవధ్వజ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ ఆధ్యాత్మిన చింతనకు నిలయాలు గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాలని అన్నారు. గ్రామస్తులందరూ ఐకమత్యంతో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం శుభపరిణామమన్నారు. అనాదిగా మన పూర్వీకులు దేవాలయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అందుకే ప్రతి గ్రామంలో దేవాలయాలు వెలిశాయన్నారు. అలాంటి దేవాలయాలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులపై ఎంతైనా ఉందన్నారు. దేవాలయంలో శిథిలావస్థకు చేరిన జీవధ్వజను తొలగించి శాస్త్రోక్తంగా నూతన జీవ ధ్వజను పున: ప్రతిష్ఠించడం, ఈ కార్యక్రమంలో తాను కూడా పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తొలుత ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు ఆలయ అర్చకస్వాములు, కమిటి సభ్యులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రతిష్ఠా మహోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. దేవాలయం వద్ద సుదూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు మంచినీరు, మజ్జిగ, రస్నా, తదితర పానీయాలను పంపిణీ చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్న వితరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానము మిన్న అన్నారు. ఒక మంచి కార్యక్రమం జరిగినప్పుడు గ్రామస్థులతోపాటు ఇతర గ్రామాల నుంచి వచ్చినవారు, బంధువులు, మిత్రులు, స్నేహితులు అందరూ అన్న సంతర్పణ కార క్రమంలో పాల్గొనడం ద్వారా పేద, ధనిక తేడా లేకుండా స్వామివారి ప్రసాదాన్ని స్వీకరిస్తున్నామన్న భావన కలుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమైక్యంగా ఉండాలన్న ఆలోచన కూడా కలుగుతుందన్నారు. ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌ను కమిటి సభ్యులు దుశ్శాలువాలతో, బొకేలతో ఘనంగా సత్కరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కమిటి సభ్యులు ఏర్పాట్లు చేశారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తాం

పొన్నూరు, జూన్ 8,ప్రభాతవార్త: కొంత మంది నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడుపుతున్నారని, అలాంటి వాహనాలను సీజ్ చేస్తామని అర్బన్ సిఐ లావూరి వీరానాయక్



హెచ్చరించారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో ఆదివారం వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలు వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకపోవడాన్ని, నెంబర్ ప్లేట్ ఉండి దానిపై రాజకీయనాయకుల ఫోటోనో, సినీ హీరోల ఫోటోను ఉండడాన్ని గుర్తించారు. సంబంధిత వాహన చోదకులకు ఈ విషయంపై కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈసారి ఇలాంటి వాహనాలు కనిపిస్తే సీజ్ చేయడంతోపాటు కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామని హెచ్చరించారు. చాలా మంది సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలను నడపడాన్ని గుర్తించామని, వారికి జరిమానాలు విధిస్తామన్నారు. మైనర్లు ఎక్కువ మంది వాహనాలను నడుపుతున్నారని, ఇది సరైన విధానం కాదన్న విషయాన్ని మైనర్ల తల్లిదండ్రులు కూడా గుర్తించాలన్నారు. ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేయడం ఇలాంటి వాటిని వాహనచోదకులు,మరీ ముఖ్యంగా యువత విడనాడాలన్నారు. ఒకసారి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైతే విద్యార్థుల, యువత జీవితం నాశనం అవుతుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. సమాజంలో ఉన్న పౌరులు కూడా ఇలాంటి సంఘటనలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్సై వాగాల శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.

## దాతల సహకారంతోనే దేవాలయాల మనుగడ

### -ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు కారుమూరి ప్రకాష్

పొన్నూరు, జూన్ 8,ప్రభాతవార్త: దాతల సహకారంతోనే దేవాలయాలు మనుగడ సాధ్యమని ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో



ఆయన మాట్లాడారు. వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి జీవధ్వజ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా ముందుకు వచ్చిన దాతలను ఆయన ఘనంగా సత్కరించారు. కార్యక్రమం నిర్వహించిన అర్చకస్వాములు, యాజ్ఞీకస్వాములను ఘనంగా సత్కరించి, అభినందించారు. ధ్వజస్థంభం ఏర్పాటుకు అడగడంతోనే ముందుకు వచ్చిన వనమా మాణ్యికరావు, చీమకుర్తి జితేంద్ర, సంకా ప్రసాద్, మద్ది రమేష్, కొమ్మూరి శ్రీనివాసరావు, కొణిజేటి ఆంజనేయులు, నీలిశెట్టి నరసింహారావు దంపతులను అభినందించారు. దాతలందరూ ఈ జీవధ్వజ పూజా కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. సుమారు రెండు దశాబ్దాలుగా ఆర్యవైశ్య సంఘం అద్యక్షుడిగా కొనసాగుతున్నానంటే దాతలు తమపై ఉంచిన నమ్మకమేనన్నారు. అమ్మవారి ఆశీస్సులు, దాతల సహకారంతోనే దేవాలయానికి మహాకుంభాభిషేకం, చండీ యాగాలు తదితర కార్యక్రమాలు నిర్వహించామన్నారు. స్వలాభాపేక్ష లేకుండా కార్యక్రమాలు నిర్వహించడమే తన కర్తవ్యమన్నారు. దాతలు ఇచ్చిన విరాళాలను సద్వినియోగం చేయడం వల్లే అపరకర్మశాల గానీ, ఇటీవల నిర్మాణం చేసిన షాపింగ్ కాంప్లెక్సు కానీ సాధ్యమైందన్నారు. ఈ విషయాన్ని ఆర్యవైశ్యులందరూ గుర్తించారన్నారు. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు తమ వంతు కర్తవ్యంగా భావిస్తానన్నారు. వాసవీమాత, దాతలు నడిపిస్తే ఎందాకైనా నడుస్తానని ప్రకాష్ చెప్పారు.

## శాస్త్రోక్తంగా జీవధ్వజ ప్రతిష్ఠా మహోత్సవం

పొన్నూరు, జూన్ 8,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ వాసవీ కాన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో జీవధ్వజ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్ధేశించిన ముహూర్తానికి ఎలాంటి ఆటంకాలకు అవకాశం లేకుండా అంగరంగ వైభవంగా జరిగింది. రెండు రోజులపాటు జరిగిన ఈ జీవధ్వజ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాలు ఆదివారం జీవధ్వజను ప్రతిష్ఠించడంతో ముగిశాయి. అమ్మవారి దేవాలయానికి సంబంధించిన జీవధ్వజ శిధిలావస్థకు చేరడంతో నూతన జీవధ్వజ



ఏర్పాటుకు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ శ్రీకారం చుట్టారు. జీవ ధ్వజ ప్రతిష్ఠా మహోత్సవానికి సుమారు రూ.10లక్షలు అవసరం ఉంటుందని ఎస్టిమేషన్ వేసిన ప్రకాష్ పది మంది దాతలను కోరారు. ప్రకాష్ కోరిన మీదట దాతలు ముందుకు రావడం, మంచి నాణ్యమైన కొయ్యను తీసుకురావడం, చక్కగా చెక్కించడం అన్నీ చకచకా జరిగిపోయాయి. స్వాతి నక్షత్రము, మిధునలగ్న పుష్కరాంశమున ఉదయం 7.58గంటలకు ప్రతిష్ఠామహోత్సవం జరిగింది. ప్రతిష్ఠా మహోత్సవాన్ని తిలకించేందుకు పొన్నూరు చుట్టుప్రక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. ఈ పూర్ణాహుతి కార్యక్రమంలో దాతలందరూ విధిగా పాల్గొని అగ్ని దేవునికి హోమ ద్రవ్యాలను సమర్పించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. అనంతరం పెద్ద ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కారుమూరి ప్రకాష్ నేతృత్వంలో కమిటి సభ్యులు ఏర్పాట్లు చేశారు.

## , ఉద్యోగుల బదిలీల్లో రాజకీయనాయకుల ప్రమేయం నిలిపివేయాలి: గెజిటెడ్ అధికారుల జెఎసి

విజయవాడ, జూన్ 8, ప్రభాతవార్త : రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీల అంశంలో రాజకీయ నేతల సిఫార్సుల వల్ల పలు అవకతవకలు జరుగుతున్నాయని వాటిని వెంటనే నిలిపేసి కౌన్సెలింగ్ ప్రక్రియ ద్వారా మాత్రమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు జరపాలను పశుసంవర్ధకశాఖ గెజిటెడ్ అధికారుల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. అధికారికంగా బదిలీలపై వచ్చిన జివో గైడ్‌లైన్స్ పాటిస్తున్నామంటూ అధికారులు చెబుతూనే దొడ్డిదారిన రాజకీయ నాయకుల సిఫార్సు లేఖలకు ప్రాధాన్యమిస్తూన్నారంటూ ఆరోపించారు. కనీసం వికలాంగులు, ఆరోగ్యం సరిగా లేని వారిపై కనికరం లేకుండా సరైన గైడ్‌లైన్స్ పాటించకుండా సిఫార్సు లేఖల ప్రకారం బదిలీలు జరుగుతున్నాయని వెంటనే బదిలీలను పారదర్శకంగా జరపాలని డిమాండ్ చేశారు . జెఎసి ఛైర్మన్ సిహెచ్ఎస్ కృష్ణారావు, కోఛైర్మన్లు డా గణేశ్వరరావు, జి రవిబాబు, న్యాయసలహాదారు బోడపాటి సుధీర్‌కుమార్ కోరారు.

## సమాజానికి పట్టిన చీడ జగన్ మీడియా సంస్థ- మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి

కారంపూడి, జూన్ 8 ప్రభాతవార్త: సమాజానికి పట్టిన చీడ జగన్‌రెడ్డి అవినీతి మీడియా అని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజమెత్తారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని



వేశ్యల రాజధాని అని జగన్ మీడియా సంస్థలో మాట్లాడించడంపై నిరసన వ్యక్తం చేస్తూ స్థానిక ప్రధాన కూడలిలో కూటమి కార్యకర్తలు, నాయకులతో కలిసి జగన్ మీడియా సంస్థ పత్రికల ప్రతులను ఎమ్మెల్యే తగలబెట్టి, అసహనాన్ని వ్యక్తం చేశారు. దైవంతో సమానైన రాజధానిని వేశ్యగా చిత్రీకరించి, కామెంట్స్ చేసి జర్నలిస్టులు కొమ్మినేని, కృష్ణంరాజులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కారంపూడి పీఎస్‌లో కూటమి నాయకులు జగన్ మీడియా సంస్థ యాజమాన్యంపై నీచంగా మాట్లాడిన జర్నలిస్టుపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనం.. మానవుని జీవన విధానం..!

కారంపూడి, జూన్ 8 ప్రభాతవార్త: చెట్లను నాటి.. వనాల పెంపకానికి ఉద్యమిస్తే మానవ జీవన విధానంలో ఎన్నో అద్భుతాలను సృష్టించవచ్చని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణంలో అధికారులు, కూటమి నేతలతో కలిసి వివిధ రకాల మొక్కలను ఆయన నాటారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా.. పచ్చదనంగా ఉన్నప్పుడే ప్రాంతాల్లో ప్రశాంతత సంతరించుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెదేపా మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళలను కించపరిస్తే సహించేది లేదు: తెదేపా నేతలు

కారంపూడి, జూన్ 8 ప్రభాతవార్త: దేవతల రాజధాని అయిన అమరావతి ప్రాంత మహిళలను కించపరుస్తూ ఓ ప్రముఖ ఛానెల్‌లోని డిబేట్‌లో మాట్లాడిన కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావుపై తక్షణమే చర్యలు తతీసుకోవాలని తెదేపా నేతలు డిమాండ్ చేశారు. కారంపూడి పట్టణంలోని స్థానిక పోలీసు స్టేషన్లో తెదేపా నేతలు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావుపై ఆదివారం కారంపూడి ఎ స్సై వాసుకు ఫిర్యాదు లేఖను అందజేశారు.



ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రమంతా దేవాలయంగా కొలిచే అమరావతిపై విష ప్రచారం చేస్తే సహించేది లేదన్నారు. అమరావతిపై వైకాపా పార్టీ విషం చిమ్మే విధంగా గత అయిదు సంవత్సరాలు ప్రచారం చేసిందని అన్నారు. అమరావతి రైతులపై మహిళలపై నీచంగా మాట్లాడటం వారికి సిగ్గుచేటు అన్నారు. జగన్మోహనంరెడ్డి ఇంత నీచానికి దిగజారుతాడని ఏ రోజు కూడా ఊహించలేదని అన్నారరు. ఇప్పటికైనా జగన్ అమరావతి మహిళలకు క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చేసే ఛానల్‌ను బ్యాన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ఎంపీపీ గాడిపత్రి రమాదేవి పూర్ణయ్య, చప్పిడి రాము, బొల్లినేడి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు బొమ్మిన శేషగిరిరావు, కారంపూడి సర్పంచ్ సరస్వతి బాలునాయక్, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జానీ, కాటంరెడ్డి నాగలక్ష్మిరెడ్డి, బాలవెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుదాం



మాచర్ల, జూన్ 8 ప్రభాతవార్త: జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ కె.మణికంఠ ఆదేశాల మేరకు మాచర్ల నియోజకవర్గ పరిధిలోని వెల్దుర్తి, దుర్గి, మాచర్ల మండలాల్లో నాటుసారా అనుమానిత ప్రాంతాల్లో తకస్మిక తనిఖీలు చేసి సారాయి నిర్మూలన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎక్సైజ్ సీఐ వెంకటరమణ తెలిఎపారు. గ్రామస్థులు, అధికారుల సమన్వయంతో నాటుసారా నివారణకు చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు.

## సైకో పార్టీకి ఆడపడచుల శాపం తప్పదు: కాంగ్రెస్ ఇన్‌ఛార్జి



మాచర్ల, జూన్ 8 ప్రభాతవార్త: సైకో పార్టీకి ఆడపడచుల శాపం తప్పదని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి యరమల రామచంద్రారెడ్డి అన్నారు. జగన్ మీడియా సంస్థలో జర్నలిస్టుల రూపంలో ఉన్న రాక్షసులు కొమ్మినే శ్రీనివాస్, కృష్ణంరాజులు ఆడపడచుల పట్ల జుగుప్సాకరమైన, హేయమైన భాషను కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెంటచింతల పార్టీ అధ్యక్షుడు దొడ్డా శ్రీనివాసరావు, వెల్దుర్తి మండల అధ్యక్షులు నాగరాజు, మైనార్టీ నాయకులు నాసర్‌వలి పాల్గొన్నారు.

## అమరావతి మహిళలను అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి

రెంటచింతల, జూన్ 8 ప్రభాతవార్త: అమరావతి పున:నిర్మాణాన్ని జీర్ణించుకోని జగన్ మీడియా సంస్థ దుష్ప్రచారాలకు తెరలేపుతూ అందులో భాగంగా లలైవ్ డిబేట్లు నిర్వహిస్తూ అమరావతి మహిళలను కించపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టులు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావులను చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని కోరుతూ తెదేపా మండల అధ్యక్షుడు చపారపు



అబ్బిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు నేతలు స్థానిక పోలీసు స్టేషన్లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోగస్ ఛానల్‌లో అమరావతి మహిళలపై జుగుప్సాకరంగా వారు మాట్లాడటం గర్హనీయమని, మహిళలను అవమానిస్తే ఎంతటి వారైనా కాలగర్భంలో కలిసిపోతారన్నారు. వైకాపా మీడియా తొలి నుంచి అమరావతిపై విషం చిమ్ముతూ వాస్తవాలు వక్రీకరిస్తూ అసత్య ప్రచారాలు చేస్తోందని బౌద్ధక్షేత్రంగా, రాజుల కాలంలో రాజధానిగా అమరావతి శోభిల్లిందనన వాస్తవాలు మరచి దుష్ప్రచారానికి పూనుకుందని విమర్శించారు. వైకాపా అధికారంలో ఉన్న అయిదు సంవత్సరాలు అమరావతి ప్రాంతాన్ని స్మశానంతో పోల్చి, త్యాగాలు చేసిన రైతులను నానా ఇబ్బందులు పెట్టారని, ప్రజలు ఓడించినా వైకాపా తీరు మారకపోగా మరింత దిగజారిందని గ్రహించాలన్నారు. మహిళలను అవానించిన కార్యక్రమ నిర్వాహకులు, బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సై నాగార్జునకు ఫిర్యాదు అందించిన వారిలో సుమంత్‌రెడ్డి, రామకృష్ణ, లింగా మాధవరావు, సొసైటీ ప్రెసిడెంట్ అల్లం బ్రహ్మారెడ్డి తదితరులున్నారు.

## వైభవంగా కృష్ణవేణి విగ్రహ ప్రతిష్ఠాపన

### గ్రామాల్లో పచ్చదనం పరవళ్లు తొక్కాలి: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

రెంటచింతల, జూన్ 8 ప్రభాతవార్త: పురాతన శైవక్షేత్రం సత్రశాలలో ఆదివారం కృష్ణవేణి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ శాస్త్రోక్తంగా జరిగిన ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడఉతూ అందాల కృష్ణవేణి పురాతన క్షేత్రానికి సరికొత్త శోభను తెచ్చి పెట్టిందన్నారు. నదిలో పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు కృష్ణవేణి దర్శన భాగ్యం మధురానుభూతిని కలిగిస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయ పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ప్రతి గ్రామాలో పచ్చదనం పరవళ్లు తొక్కాలని అభిలషించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట దేవస్థాన ఈఓ రామిరెడ్డి, పాలువాయి సొసైటీ ప్రెసిడెంట్ అల్లం బ్రహ్మారెడ్డి, సుమంత్‌రెడ్డి, మండల తెదేపా ఇన్‌ఛార్జి అబ్బిరెడ్డి, నీలం మల్లయ్య, పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## అరవపల్లి క్రికెట్ టోర్నమెంట్ విజేతాలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే

నరసరావుపేట , జూన్ 8 ప్రభాతవార్త : మండల పరిధిలోని అరవపల్లి క్రికెట్ టోర్నమెంట్ విజేతాలకు ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు బహుమతులు అందించారు. ముందుగా టోర్నమెంట్‌లో కొద్దిసేపు సరదాగా ఆయన బ్యాటింగ్ చేసి యువకులను ఊత్సాహ పరిచారు. టోర్నమెంట్ పోటీలు, జట్ల వివరాలు, ఏర్పాట్లు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే క్రీడకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రికెట్‌కు గ్రామీణ స్థాయి నుండి ఎప్పుడు ఆదరణ



ఉంటుందన్నారు. వివాద రహితంగా టోర్నమెంట్ నిర్వహణ ఉండాలని సూచించారు. ఇటువంటి పోటీలతో క్షేత్ర స్థాయిలో ఉండే ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు. ఫైనల్‌కు చేరిన టీంల కెప్టెన్‌లతో కలిసి టోర్న మెంట్ కప్‌ను ప్రదర్శించారు. మొత్తం 32జట్లు పాల్గొనటం పట్ల హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో పాటు స్థానిక నాయకులు,నిర్వహకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇర్ఫాన్ కు అండగా నిలుస్తాం : మాజీ ఎమ్మెల్యే

నరసరావుపేట , జూన్ 8 ప్రభాతవార్త : పోలీస్‌లు అక్రమంగా అరెస్ట్ చేసిన ఇర్ఫాన్ కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని



ములకలూరు గ్రామంలో ఉన్న ఇర్ఫాన్ కుటుంబాన్ని వారు పరామర్శించి ధైర్యం చెప్పారు. రెండు రోజుల క్రితం ఇర్ఫాన్‌ను పవన్‌కళ్యాణ్‌ను దూషించారనే కారణంతో పోలీస్‌లు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. గతంలో వైఎస్సార్‌సిపి ప్రభుత్వంలో వాలంటీర్‌గా మంచి సేవలను ఇర్ఫాన్ అందించారని గుర్తు చేసారు. పార్టీ నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, పొన్నవోలు సుధాకర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. సాధ్యమైనంత త్వరగా ఇర్ఫాన్ ను బైటకు తీసుకు వచ్చే విధంగా పార్టీ లీగల్ సెల్ ప్రయత్నం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గ్రామ, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు వైఎస్సార్‌సిపి క్షమాపణ చెప్పాలి : కొమ్మాలపాటి

నరసరావుపేట , జూన్ 8 ప్రభాతవార్త : వైస్సార్‌సిపి పార్టీ నాయకులు రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుకొమ్మాలపాటి శ్రీధర్ డిమాండ్ చేసారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర రాజధాని పై అసత్య ప్రచారాలనుచేయటంతో పాటు ఆ ప్రాంత మహిళలను సైతం దారుణంగా వైకాపా స్వంత మీడియాలో అన్యాయంగా అవమానకరంగా మాట్లాడించటం రాష్ట్ర ప్రజలందరూ చూసారని అన్నారు. 5కోట్ల మంది భవిష్యత్‌తో ముడి పడి ఉన్న రాష్ట్ర రాజధాని పై విషం చిమ్మటం మంచిది కాదన్నారు.ప్రజలు 11సీట్లకు పరిమితం చేసి బుద్ధి చెప్పిన ఎంత మాత్రం వైకాపా పార్టీ తీరు మారలేదన్నారు. తమ అవినీతి పై జరుగుతున్న చర్యలకుభయపడి ప్రజల దృష్టి మరల్చిందుకు ఇటువంటి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయల కోసం ఇటువంటి నీచ స్థాయికి దిగజారటం శోచనీయమన్నారు. భవిష్యత్‌లో ప్రజలు బుద్ధి చెప్తారని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ హెచ్చరించారు.



## పరగటిచర్లలో ఉచిత వైద్య శిబిరం

రొంపిచర్ల , జూన్ 8 ప్రభాతవార్త : మండలంలోని పరగటిచర్ల గ్రామంలో ఆదివారం బసవ గ్యాస్ట్రో అండ్ లివర్ ఇనిస్టిట్యూట్ వారు ఉచితవైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ పెద్దలు కందుల బ్రహ్మయ్య, శ్రీనివాసరావు, కామినేని రంగారావులు ప్రారంభించారు. శిబిరంలో 168మందికి రక్త , ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. హాస్పిటల్ అధినేత డాక్టర్ వేమూరి ప్రసన్నకుమార్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. తొలుత వైద్యశిబిరాన్ని కందుల బ్రహ్మయ్య, శ్రీనివాసరావు, కామినేని రంగారావులు ప్రారంభించారు. గ్రామ పెద్దలు వేమూరి శ్రీనివాసరావు, నాగరాజు, బ్రహ్మయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్టాండ్‌లో ప్రయాణికులకు సౌకర్యాలు

నరసరావుపేట టౌన్, జూన్ 8 ప్రభాతవార్త : స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు పలు సౌకర్యాలు ఏర్పాటు చేసారు. బస్టాండ్‌లోనివివిధ సర్వీస్‌ల స్టాప్‌పాయింట్‌ల వారీగా 7ఫ్యాన్‌లు అందుబాటులోకి తీసుకుని వచ్చారు. దాతల వివరాలు , సౌకర్యాలను డిపో మేనేజర్ బి శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు. అదే విధంగా 30 స్టీల్ బెంచీలు , 12 ఫ్యాన్‌లు విద్యుత్‌శాఖ తరుపున అందించరన్నారు. అదే విధంగా త్రాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకున్నారు. ప్రయాణికుల భద్రత కొరకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసామన్నారు. ఆర్టీసీ సంస్దను అన్నీ వర్గాల ప్రజలు ఆదరించాలని కోరారు.

## 'హిందూ సామ్రాజ్య దినోత్సవం' సందర్భంగా మిఠాయిలు పంపిణీ

తాడేపల్లి,జూన్ 8,ప్రభాతవార్త : పశ్చిమ భారతదేశాన మొఘల్ సామ్రాజ్యానికి ఎదురు నిలిచి హిందూవుల పౌరుష పరాక్రమాలను చాటిచెబుతూ మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి జనరంజకంగా పరిపాలించినవాడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని "అటల్ జనసభ" వ్యవస్థాపక అధ్యక్షులు మైలా శ్రీనివాసరావు అన్నారు.జూన్ 6,1674న రాయఘడ్ కోటలో వేదపఠనాల మధ్య మరాఠ సామ్రాజ్యవాధినేతగా ఎన్నుకొనబడ్డాడు.అప్పుడే శివాజీని క్షత్రియులందరికీ రాజుగా కీర్తిస్తూ 'ఛత్రపతి' అనే బిరుదును అందుకున్నాడు. ఇందుకు గురు_గా జూన్ 6ను "హిందూ సామ్రాజ్య దినోత్సవం"గా హిందువులు జరుపుకొనుచున్నారు.దీన్ని పురస్కరించుకొని అటల్ జనసభ ఆధ్వర్యంలో వారోత్సవాలను నిర్వహించతలపెట్టి గత రెండు రోజులుగా ఈ కార్యక్రమాలను జరుపుతున్నారు.స్థానిక శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో భక్తులకు ప్రసాదాలను అందజేయడం జరిగింది.ఈ రోజున మంగళగిరి మండలం,కురగల్లు గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తదుపరి గ్రామస్తులకు మిఠాయిలు పంచడం జరిగింది.రేపు మంగళగిరి మండలం,బేతపూడి గ్రామంలోనూ,తదుపరి తాడికొండ మ ండలం,పొన్నెకల్లు గ్రామంలోనూ,ఆ తర్వాత తెనాలి టౌన్‌లలో శివాజీ విగ్రహం వద్ద ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అటల్ జనసభ వ్యవస్థాపక అధ్యక్షులు మైలా శ్రీనివాసరావు తెలిపారు.కార్యక్రమాల్లో గ్రామస్తులు పాల్గొన్నారు.



## పాలిమర్స్ ఎస్ఎల్ఐ పాలిమర్స్ ఇండస్ట్రీలో మెషినరీని ప్రారంభించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట,జూన్8,ప్రభాతవార్త: ఉభయ తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటిసారిగా ఎక్కడా లేనటువంటి పాలిమర్స్ ఇండస్ట్రీని గుంటూరు నగరంలో నూతనంగా ప్రారంబించడం జరిగింది.ఆదివారం గుంటూరు నగరంలో జరిగిన ఇండస్ట్రీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హజరై మెషినరీలను స్విచ్‌ఆన్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా మేనేజింగ్ డైరక్టర్ దంటు అయ్యప్పరెడ్డిని రాజశేఖర్ అభినందించారు. ఈ సంస్థ పురోగతిని మీ లక్ష్యాలను చేరుకోవాలని తద్వారా ఎంతోమంది ఉపాధి అవకాశాలు పొందుతారని భగవంతుని ఆశీస్సులు కూడా ఎల్లప్పుడూ మీకు అండగా ఉండాలని రాజశేఖర్ ఆకాంక్షించారు.

## మహిళలపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి :

### జనసేన నాయకుడు పెంటేల బాలాజీ

చిలకలూరిపేట,జూన్8,ప్రభాతవార్త: అమరావతి మహిళల ఉసురు తగిలి వైకాపా 11 స్దానాలకు పడిపోయిందని, వారిని ఇంకా అవమానిస్తే ఆ పార్టీకి పుట్టగతులుండవని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ మండిపడ్డారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాక్షి ఛానల్ చర్చతో రాజధాని మహిళలను, అమరావతిని కించపరుస్తూ పాత్రికేయులు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావులు చేసిన వ్యాఖ్యలను బాలాజీ తీవ్రంగా ఖండించారు. కన్నతల్లిని, సొంత చెల్లిని తరిమేసిన వ్యక్తికి రాజధాని మహిళల త్యాగాలు, గొప్పతనం ఎలా తెలుస్తాయని వైసిపి అధినేత జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళను ఘోరంగా అవమానించడం జగన్ సహ వైసిపి నేతల పైశాచికానందాలకు పరాకాష్టగా బాలాజీ పేర్కొన్నారు. ప్రపంచ రాజధాని నగరంగా అమరావతి రాష్ట్రమంతటా కోరుకుంటుందంటే గిట్టని వైకాపా నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని, జర్నలిస్ట్ ముసుగులో ఓ వ్యక్తి పైశాచికంగా మాట్లాడుతుంటే దానికి వైసిపి మీడియా వత్తాసు పలకడమే కాకుండా దాన్ని ప్రసారం చేయడం దారుణమని అన్నారు. అవమానవీయంగా, అసత్య వ్యాఖ్యలు చేసి రాష్ట్ర మహిళల మనోభావాలతో ఆడుకున్నవారికి వారి కుటుంబసభ్యులే బుద్ధి చెప్పాలని అన్నారు. ఐదేళ్ల పాలనతో వైసిపి అమరావతిపై విషం కక్కిందని, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని ముక్కలు చేసిందని గుర్తుచేశారు. వైసిపి పాలనలో 270మంది రైతులును బలితీసుకుందని, ప్రజలు బుద్ధి చెప్పినా అమరావతిపై విషయం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల బాగుకోసం భూములు త్యాగం చేసిన అన్నదాతలను అవమానించాలని వైసిపి నాయకులు చూస్తున్నారని అన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వారు క్షమాపణ చెప్పాలని బాలాజీ డిమాండ్ చేశారు.



## చిలకలూరిపేట పట్టణ సిపిఐ శాఖల మహాసభలను జయప్రదం చేయండి

చిలకలూరిపేటటౌన్,జూన్8,ప్రభాతవార్త: దేశంలో 100 సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్ట్ పార్టీ అని చిలకలూరిపేట సిపిఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు అన్నారు. ఆదివారం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని శాఖల మహసభలను సోమవారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర సిపిఐ మహసభలు ఒంగోలు నగరంలో జరుగుతున్న నేపద్యంలో స్దానిక శాఖల మహసభలలో సమస్యలపై చర్చించి శాఖల నూతన కమిటిని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. సిపిఐ శాఖల మహసభలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల భాద్యులు పాల్గొని జయప్రదం చేయాలని రామారావు కోరారు.



## నేడు పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు

చిలకలూరిపేట,జూన్8,ప్రభాతవార్త: పట్టణంలోని పోలిరెడ్డిపాలెం ఫీడర్‌లోని విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, ట్రీ కటింగ్ కారణంగా చిలకలూరిపేట టౌన్2 పరిధిలోని పోలిరెడ్డిపాలెం, లక్ష్మీనరసింహకాలనీ, కొండ్రుపాడు, వైఎస్‌ఆర్‌కాలనీ, రాజీవ్ గృహకల్ప ప్రాంతములకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది అని విద్యుత్ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ తెలిపారు. అన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## తారుప్లాంటును ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి

మాచర్ల, జూన్ 8 ప్రభాతవార్త: దుర్గి మండలం ఆత్మకూరు శివారులో ప్రముఖ కాంట్రాక్టరు మారం ప్రసాద్ తారు ప్లాంటు పరిశ్రమ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పారిశ్రామిక వేత్తలు పెద్దఎత్తున పెట్టుబడులు



పెట్టి పల్నాడును పారిశ్రామికంగా పురోగమించేలా కృషి చేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. అనంతరం ప్లాంటుకు సంబంధించిన మిషనరీస్‌ను ఆయన బటన్ నొక్కి ప్రారంభించారు. పరిశ్రమ ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు అనుకూలమైందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దుర్గి మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరావతిని కించపరచిన వారిపై చర్యలు తీసుకోవాలి

మాచర్ల, జూన్ 8 ప్రభాతవార్త: ఆంధ్రులకు దైవ సమానమైన అమరావతి రాజధానిని వేశ్యల రాజధాని అని అవమానించడం అంటే కన్నతల్లిని దూషించడమేనని మాచర్ల తెలుగు మహిళా నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణ మున్సిపల్ సెంటర్‌లో మీడియాతో మాట్లాడుతూ జగన్ మీడియా



సాక్షి ఛానల్‌లో యావత్తు ఆంధ్రప్రదేశ్ మహిళలను, రాజధాని అమరావతిని కించపరిచేలా మాట్లాడిన జర్నలిస్టులు కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజులను తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సాక్షి మీడియా సార్క్యులేషన్‌ను, ఛానెల్‌ను తక్షణమే నిలిపివేసి, నిషేధం విధించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం సాక్షి ప్రతులను తగులబెట్టి పట్టణ సీఐ ప్రభాకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

మాచర్ల, జూన్ 8 ప్రభాతవార్త: ప్రతిరోజూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని మాజీ డిప్యూటీ డీఈఓ గాదె రామకృష్ణారావు అన్నారు. మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు ఆధ్వర్యంలో మే 21న మున్సిపల్ కార్యాలయంలో జరిగే యోగా కార్యక్రమంలో పట్టణంలోని సీనియర్ సిటిజన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన గాలి,



ప్రశాంత వాతావరణంలో ప్రతిరోజు ఉదయం 6.30 గంటల నుంచి 7.30 వరకు జరిగే ఈ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో యోగాలో నిపుణత ప్రదర్శించిన సీనియర్ సిటిజన్స్‌కు బహుమతులు అందజేశారు.

9-6Pg5.qxd:9-6Pg5.qxd 01/01/01 6:27 AM Page 1





# గెహ్లాట్, పైలట్ విభేదాలకు తెర?

## సయోధ్యకు కసరత్తులంటూ ప్రచారం

**జైపూర్, జూన్ 8:** రాజస్థాన్ కాంగ్రెస్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఏళ్లుగా తీవ్ర రాజకీయ వైరం కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్ పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌తో జైపూర్‌లో సమావేశమయ్యారు. ఈ భేటీ వారిద్దరి మధ్య నెలకొన్న విభేదాలకు తెరపడి, సయోధ్య కుదిరే అవకాశాలు న్నాయనే చర్చకు దారితీసింది. దివంగత కేంద్ర మంత్రి, తన తండ్రి రాజేష్ పైలట్ 25వ వర్ధంతి కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా అశోక్ గెహ్లాట్‌ను సచిన్ పైలట్ వ్యక్తిగతంగా ఆహ్వానించారు. 11న రాజేష్ పైలట్ ప్రాతినిధ్యం వహించిన పార్లమెంటరీ నియోజకవర్గమైన దౌసాలో ఈ స్మారక కార్యక్రమం జరగనుంది. 25 ఏళ్ల క్రితం రాజేష్ పైలట్ ఒక రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. కొన్నేళ్లుగా పైలట్ గెహ్లాట్ మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధం, రాజకీయ ఆధిపత్య పోరు నడిచింది. 2020లో రాజస్థాన్ కాంగ్రెస్‌లో తలెత్తిన రాజకీయ సంక్షోభం తర్వాత ఇలా బహిరంగంగా కలుసుకోవడం ఇదే ప్రథమం. ఈ నేపథ్యంలో తాజా భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశం అనంతరం ఇరువురు నేతలు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్ తన నివాసంలో మాజీ కేంద్ర మంత్రి రాజేష్ పైలట్ 25వ వర్ధంతి సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి నన్ను ఆహ్వానించారని గెహ్లాట్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. రాజేష్ పైలట్, నేను 1980లో కలిసి లోక్‌సభలో అడుగుపెట్టాం. దాదాపు 18 ఏళ్లపాటు ఎంపీలుగా పనిచేశాం. ఆయన అకాల మరణం నాకు వ్యక్తిగతంగా, పార్టీకి తీరని లోటు అని రాజేష్ పైలట్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని గెహ్లాట్ గుర్తు చేసుకున్నారు. సచిన్ పైలట్ కూడా తమ భేటీకి సంబంధించిన ఫోటోను షేర్ చేస్తూ ఈ రోజు మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌ను కలిశాను. జూన్ 11న దౌసాలో మా నాన్నగారు రాజేష్ పైలట్ 25వ వర్ధంతి సందర్భంగా జరిగే స్మారక కార్యక్రమానికి హాజరుకావాలని వారిని అభ్యర్థించానని పేర్కొన్నారు.

రాజేష్ పైలట్ జూన్ 2000లో జైపూర్‌కు సుమారు 50 కిలోమీటర్ల దూరంలోని దౌసా జిల్లా భండానా గ్రామంలో జరిగిన కారు ప్రమాదంలో మరణించారు. అయితే, సయోధ్య గురించి ఇరుపక్షాల నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన లేనప్పటికీ, ఈ సమావేశం రాజస్థాన్‌లో కీలకమైన పార్టీ సంస్థాగత నిర్ణయాలకు ముందు సయోధ్య కుదిరే అవకాశం ఉందన్న ఊహాగానాలకు కాంగ్రెస్ వర్గాల్లో తెరలేపింది. ఈ ఇద్దరు కాంగ్రెస్ నేతల మధ్య విభేదాలు 2018 రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించినప్పటి నుంచి మొదలయ్యాయి. అప్పటి రాజస్థాన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న పైలట్, రాష్ట్రంలో పార్టీ పునరుజ్జీవనంలో కీలక పాత్ర పోషించారన్న ప్రశంసలు అందుకున్నారు. అయితే, ముఖ్యమంత్రి పదవి మాత్రం అనుభవజ్ఞుడైన అశోక్ గెహ్లాట్‌కు మూడోసారి దక్కింది. పైలట్‌కు ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇది తొలిదశలో అసంతృప్తికి బీజం వేసింది. ఈ వైరం 2020 జూలైలో తారస్థాయికి చేరింది. యువ నాయకులను పక్కన పెడుతున్నారని, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడిగా తన అధికారాన్ని గెహ్లాట్ అణగదొక్కుతున్నారని ఆరోపిస్తూ పైలట్ తన వర్గానికి చెందిన 18 మంది ఎమ్మెల్యేలతో కలిసి గెహ్లాట్‌పై తిరుగుబాటు చేశారు. దీనికి ప్రతిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు పైలట్ బీజేపీతో కుమ్మక్కయ్యారని గెహ్లాట్ బహిరంగంగా ఆరోపించారు. ఆయన్ని పనికిరానివాడు, అసమర్థుడు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ బహిరంగ విమర్శలు వారి మధ్య అగాధాన్ని మరింత పెంచాయి. అనతికాలంలోనే పైలట్‌ను ఉప ముఖ్య మంత్రి పదవి నుంచి, పీసీసీ అధ్యక్ష పదవి నుంచి తొలగించారు.

ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీతో సహా కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం మధ్యవర్తిత్వం చేయడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు, ఇరువురి మధ్య నమ్మకం పూర్తిగా దెబ్బతింది. ఈ పరిణామాల నేపథ్యంలో తాజా భేటీ ఆసక్తికరంగా మారింది.



# పాక్‌కు ఉగ్రవాద నిరోధక కమిటీ నాయకత్వమా?

## భద్రతామండలి చర్యపై ప్రపంచదేశాల వ్యతిరేకత

**న్యూఢిల్లీ, జూన్ 8:** టెర్రరిజానికి చిరునామాగా ఉన్న పాకిస్థాన్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యుఎస్ఎస్‌సి)లో ఉగ్రవాద నిరోధక కమిటీకి వైస్ ఛైర్మన్ హోదా కట్టబెట్టడం విమర్శలకు దారితీస్తోంది. ఇస్లామాబాద్‌కు తాలిబన్ల ఆంక్షల కమిటీ బాధ్యతలను కూడా అప్పగించడంపై ప్రపంచ దేశాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు భద్రతా మండలి తీసుకున్న ఈ నిర్ణయాన్ని కౌన్సిల్‌లోని మిగిలిన సభ్యులు సైతం వ్యతిరేకిస్తున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. జనవరిలో జరగాల్సిన ఐక్యరాజ్య సమితి కమిటీల కేటాయింపు ప్రక్రియ కేవలం పాక్ డిమాండ్లపైన ఏకాభిప్రాయం లేకపోవడంతోనే ఐదు నెలలు ఆలస్యమైందని అధికారులు పేర్కొన్నారు.

పాకిస్థాన్ మంకుపట్టు, అహేతుక డిమాండ్లపై మండలిలోని ఇతర సభ్యులు విసిగిపోయారని అధికారులు తెలిపారు. దీంతో ఉగ్రవాదంపై భారత్‌ను లక్ష్యంగా చేసే పాక్ ప్రయత్నాలకు ఇతర సభ్యులు మద్దతు పలికేందుకు సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. యుఎన్ఎస్‌సి శాశ్వత సభ్యులు చైనా, ఫ్రాన్స్, రష్యా, యుకె, అమెరికా ఏ కమిటికీ నాయకత్వం వహించడానికి ఇష్టపడలేదని పేర్కొన్నారు. ఎందుకంటే ఆ దేశాలకు హోదాలతో పనిలేదని అవన్నీ ఏకాభిప్రాయంతో పనిచేస్తా యని అధికారులు తెలిపారు. అయితే పాక్‌కు కేటాయించిన స్థానం అంత ముఖ్యమైనది కాదని కేవలం నామమాత్రమైందేనన్నారు. కానీ తాలి బన్ ఆంక్షల కమిటీ పగ్గాలను దక్కించుకోవడం వల్ల ఇస్లామాబాద్, కాబుల్ మధ్య అభిప్రాయ భేదాలు తగ్గేందుకు అవకాశం ఉందన్నారు.

మొదట భద్రతా మండలిలో 1267 ఆంక్షల కమిటీ, 1540 (నాన్-ప్రొలిఫరేషన్) ఆంక్షల కమిటీ, 1988 తాలిబాన్ కమిటీ, 1373 ఉగ్రవాద నిరోధక కమిటీ (సిటిసి)ల అధ్యక్ష పదవులను పాక్ డిమాండ్ చేసింది. అయితే యుఎన్ఎస్‌సి ఆ దేశానికి తాలిబాన్ కమిటీతో పాటు, ఉగ్రవాద నిరోధక కమిటీకి వైస్‌ఛైర్మన్ హోదాలను ఇచ్చింది.

పాకిస్థాన్ ఉగ్రవాదానికి అడ్డా అనేది జగమెరిగి సత్యం. ప్రపంచవ్యాప్తంగా 850 మంది వ్యక్తులను, సంస్థలను ఐరాస భద్రతా మండలి ఉగ్ర జాబితాలో చేర్చగా అందులో 146 పాకిస్థానీయులే ఉండటం గమనార్హం. 2008 ముంబయి దాడుల సూత్రధారి, లష్కరే తయ్యిబా వ్యవస్థాకుడు హాఫీజ్ మహమ్మద్ సయీద్, జైషే మహమ్మద్ వ్యవస్థాపకుడు మౌలానా మసూద్ అజార్ వంటి ఎంతో మంది కరడుకట్టిన ఉగ్రవాదులు అక్కడ ఆశ్రయం పొందుతున్నారు.

# ఐపిఒకు లలితా జ్యూయెలరీస్

**ముంబయి, జూన్ 8:** ప్రముఖ ఆభరణాల విక్రయ సంస్థ లలితా జువెలరీ మార్ట్ త్వరలోనే పబ్లిక్ ఇష్యూకు (ఐపీవో) వచ్చేందుకు సిద్ధమవుతోంది. దీని ద్వారా సుమారు రూ.1700 కోట్లు సమీకరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు సంబంధించిన ప్రాథమిక పత్రాలను మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. సమీకరించదలచిన మొత్తంలో రూ.1200కోట్ల విలువైన తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయాలని లలితా జువెలరీ ప్రతిపాదించింది. దీనికి అదనంగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో సంస్థ ప్రమోటర్ అయిన కిరణ్‌కుమార్ జైన్ తన వాటా నుంచి రూ.500 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నారు. చెన్నై కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న లలితా జువెలరీకి దక్షిణ భారతదేశంలోని పలు నగరాల్లో మొత్తం 56 రిటైల్ విక్రయశాలలు ఉన్నాయి. 2022-24 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో సంస్థ ఆదాయాల్లో ఏటా సగటున 43.62 శాతం వృద్ధి నమోదైనట్లు తెలుస్తోంది. అయితే, సంస్థకు కొంత రుణ భారం కూడా ఉన్నట్లు సమాచారం. ఈ ఐపీవో ద్వారా లభించే నిధులను ప్రధానంగా వ్యాపార విస్తరణకు ఉపయోగించనున్నారు. కొత్తగా 12 స్టోర్లను ఏర్పాటు చేయడంతో పాటు ఇతర కార్పొరేట్ అవసరాలకు కూడా ఈ నిధులను కేటాయించనున్నారు. ఐపీవో ప్రక్రియ పూర్తయిన తర్వాత సంస్థ ఈక్విటీ షేర్లను ఎన్ఎస్ఈ, బీఎస్ఈలలో జాబితా చేయిస్తారు. ఈ పబ్లిక్ ఇష్యూకు ఆనంద్ రాఠీ అడ్వైజర్స్, ఈక్విరస్ కేపిటల్ సంస్థలు లీడ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నాయి. ఎంయూఎఫ్‌జీ ఇన్‌టైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఐపీఓకు రిజిస్ట్రార్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తుంది. ఇప్పటికే భారత స్టాక్ మార్కెట్లో టైటాన్ ఇండియా, కళ్యాణ్ జువెలర్స్, పీసీ జువెలర్స్, పీఎన్ గాడ్గిల్ జువెలర్స్, తంగమయిల్, త్రిభోవన్‌దాస్ భీమ్ జీ జవేరి వంటి పలు ఆభరణాల విక్రయ సంస్థలు లిస్టయిఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు లలితా జువెలరీ కూడా ఈ జాబితాలో చేరనుంది.

# డెమొక్రాట్లకు సహకరిస్తే తీవ్రపరిణామాలు!

## ఎలాన్ మస్క్‌కు ట్రంప్ హెచ్చరికలు

**వాషింగ్టన్, జూన్ 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ మధ్య చెలరేగిన ఘర్షణ రానురాను తీవ్రస్థాయికి చేరుతోంది. మధ్యంతర ఎన్నికల్లో మస్క్ డెమొక్రాట్లకు సహకరిస్తే తీవ్రపరిణామాలు తప్పవని ట్రంప్ తాజాగా బిలియనీర్ మస్క్‌కు తీవ్రస్థాయి హెచ్చరికలుచేసారు. ఇటీవలి కాలంలో ఒకరిపై ఒకరు తీవ్రంగా వ్యాఖ్యలు చేసుకున్న వీరు ఆ తర్వాత ఎవరి పనిలో వారు పడిపోయారు. తాను వేరే పనులతో బిజీగా ఉన్నానని అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యానించగా, 'ద అమెరికా పార్టీ' అంటూ కొత్త పార్టీపై మస్క్ ట్వీట్ చేశారు. మరోవైపు ఇద్దరూ కాస్త తగ్గాలని రిపబ్లికన్లు కోరుతున్నారు. అయితే, అధ్యక్షుడు ట్రంప్‌నకు వ్యతిరేకంగా పోస్టులు చేస్తున్న మస్క్ పార్టీపై కీలక వ్యాఖ్యలు చేశారు. 80 శాతం మందికి ప్రాతినిధ్యం వహించేలా కొత్త పార్టీ ఇప్పుడు అవసరమేనని, దీన్ని 80శాతం మంది సమర్థించారని చెప్పుకొచ్చారు. 'ద అమెరికా పార్టీ' అంటూ మస్క్ ఈ పోస్టు చేయడం కలకలం రేపారు. అయితే అమెరికాలో పుట్టని మస్క్‌కు అధ్యక్షుడయ్యే ఛాన్స్ లేదు. 80 శాతం అమెరికన్లకు ప్రాతినిధ్యం వహించేలా కొత్త పార్టీ స్థాపించడానికి ఇది తగిన సమయమేనా అంటూ ఫాలోవర్లను 'ఎక్స్'లో ప్రశ్నించారు. ఆ ఓటింగ్ ఫలితాన్ని ప్రకటిస్తూనే మస్క్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈఘర్షణల వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు మరోసారి గట్టి హెచ్చరిక చేశారు. 2026 మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాట్లకు సహకరిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని అల్టిమేటం జారీ చేశారు. అయితే ఆ పరిణామాలు ఏమిటో వెల్లడించలేదు. మస్క్‌తో తిరిగి సంబంధాలను పునరుద్ధరించుకునే ఆలోచన లేదన్నారు. మొదటిసారి అమెరికా అధ్యక్షపగ్గాలు చేపట్టినప్పుడు మస్క్‌కు ఎంతో సహకరించినట్లు ట్రంప్ చెప్పారు. ఈ వ్యవహారంపై స్పందించిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ట్రంప్‌ను వెంబడించటం ద్వారా మస్క్ పెద్ద తప్పు చేస్తున్నారని అన్నారు. భావోద్వేగంతోనే ఆయన నిరాశకు గురయ్యాడని తక్కువగా అంచనా వేసినట్లు చెప్పారు. మస్క్ దూకుడు చూస్తుంటే అంత సర్దుకుంటుందనే తన అంచనాలు నిజమయ్యే అవకాశం లేదని జేడీ వాన్స్ అన్నారు. బిగ్ బ్యూటిఫుల్ బిల్లు విషయంలో



ట్రంప్‌మస్క్ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఇరువురు సామాజిక మాధ్యమాల్లో పరస్పరం తీవ్రస్థాయిలో ఆరోపణలు చేసుకున్నారు. మరోవైపు ట్రంప్, మస్క్‌ల మధ్య విభేదాలతో షాక్‌కు గురైన రిపబ్లికన్లు శాంతి మంత్రం పఠిస్తున్నారు. ఇద్దరూ మళ్లీ కలిసి పని చేయాలని కోరుకుంటున్నామని, అప్పుడే దేశానికి మంచి చేయగలమని సెనేటర్ టెడ్ క్రజ్ స్పష్టం చేశారు. ఇంకా పలువురు సెనేటర్లు, ప్రతినిధుల సభ సభ్యులు వారిద్దరి మధ్య సయోధ్య కుదరాలని పిలుపునిచ్చారు. ట్రంప్, మస్క్‌ల వివాదం ప్రభావం పన్ను, సరిహద్దు బిల్లుపై ఉండబోదని స్పీకర్ మైక్ జాన్సన్ వెల్లడించారు.

# కొలంబియా అధ్యక్ష అభ్యర్థిపై హత్యాయత్నం

**బొగోటా, జూన్ 8:** కొలంబియా సెనేటర్, అధ్యక్ష అభ్యర్థి మిగ్యుల్ ఉరిబ్ టర్బే (39)పై హత్యాయత్నం జరిగింది. ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి ఆయనపై కాల్పులు జరిపాడు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం బొగోటా పార్కులో ఓ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించరు. మిగ్యుల్ ఆ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తుండగా ఓ దుండగుడు ఆయన వెనక నుంచి కాల్పులు జరిపాడు. అధికారులు వెంటనే అప్రమత్తమై మిగ్యుల్‌ను ఆస్పత్రికి తరలించారు. బొగోటా మేయర్ కార్లోగాలన్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. కాల్పులు జరిపినట్లు అనుమానిస్తున్న ఓ వ్యక్తిని కూడా పట్టుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనను మిగ్యుల్ పార్టీ కన్జర్వేటివ్ డెమోక్రటిక్ తీవ్రంగా ఖండించింది. ఇది ఒక రాజకీయ నాయకుడిపై జరిగిన దాడి కాదని, దేశంలోని ప్రజాస్వామ్యం,



స్వేచ్ఛపై జరిగిన దాడి అని పేర్కొంది. కాగా ఈ ఘటనను కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో తీవ్రంగా ఖండించారు. మిగ్యుల్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వచ్చే యేడాది కొలంబియాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష కన్జర్వేటివ్ డెమోక్రటిక్ పార్టీ నుంచి మిగ్యుల్ పోటీలో ఉన్నారు.

# బాలికల అపహరణ..సామూహిక అత్యాచారం




**భువనేశ్వర్, జూన్ 8:** వివాహ వేడుకలో పాల్గొన్న ఇద్దరు బాలికలను ఇద్దరు వ్యక్తులు కిడ్నాప్ చేశారు. వారిని జనంలేని ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడకు మరో ఇద్దరు వ్యక్తులు వచ్చారు. ఆ నలుగురు కలిసి ఇద్దరు బాలికలపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఒడిశాలోని గంజాం జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జూన్ 3న జరిగిన పెళ్లి వేడుకలో 14, 15 యేళ్ల వయస్సున్న ఇద్దరు బాలికలు పాల్గొన్నారు. ఒక బాలికకు తెలిసిన వ్యక్తితో పాటు మరో వ్యక్తి వారిని మభ్యపెట్టి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడకు మరో ఇద్దరు వ్యక్తులు చేరుకున్నారు. నలుగురు కలిసి ఇద్దరు బాలికలపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయారు. కాగా, బాలికల కోసం వెతికిన కుటుంబసభ్యులు జనం లేని ప్రాంతంలో వారిని గుర్తించారు. వారిపై లైంగిక దాడి జరిగినట్లు తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసు అధికారి తెలిపారు. బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. అదే గ్రామానికి చెందిన నలుగురు నిందితులు విశాఖపట్నం పారిపోతుండగా అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

# లాస్‌ఏంజెల్స్‌లో ఇమ్మిగ్రేషన్‌రైడ్స్‌పై గవర్నర్ల నిరసన

## నేషనల్‌గార్డ్‌ను ట్రంప్ రంగంలోకి దించడంపై అభ్యంతరం

**లాస్‌ఏంజెల్స్, జూన్ 8:** ఫెడరల్ ఇమ్మిగ్రేషన్ దాడుల కారణంగా గత కొన్ని రోజులుగా అట్టుడుకుతున్న లాస్ ఏంజెలెస్‌లో అల్లరి మూకలను అణిచివేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. కాలిఫోర్నియా నేషనల్ గార్డ్‌ను ఫెడరల్ ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవడం, నగరానికి 2,000 మంది సైనికులను పంపడం హింసను ప్రేరేపించడానికి పన్నిన రాజకీయ స్టంట్ అని కాలిఫోర్నియా గవర్నర్ గేవిన్ న్యూసమ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాలిఫోర్నియా గవర్నర్ గేవిన్ న్యూస్కమ్, లాస్ ఏంజెల్స్ మేయర్ కరెన్ బాస్‌కు తమ పనులు చేతకాకపోతే అప్పుడు ఫెడరల్ ప్రభుత్వం రంగంలోకి దిగి అల్లర్లు, దోపిడీదారుల సమస్యను పరిష్కరించాల్సిన విధంగా పరిష్కరిస్తుందంటూ అని ట్రంప్ హెచ్చరించారు. దీనిపై గవర్నర్ న్యూసమ్ కూడా అంతే తీవ్రంగా స్పందించారు. ఫెడరల్ ప్రభుత్వం కాలిఫోర్నియా నేషనల్ గార్డ్‌ను తమ నియంత్రణలోకి తీసుకుని, 2,000 మంది సైనికులను లాస్ ఏంజెలెస్‌లో మోహరించడం ప్రమాదకరమని, రాజకీయ ప్రేరేపిత చర్య అని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో పోలీసుల కొరత లేకపోయినా ఫెడరల్ ప్రభుత్వం ఇలా చేయడం కేవలం ప్రదర్శన కోసమే. వారికి ఆ అవకాశం ఇవ్వకండి. హింసను ఎప్పుడూ ఆశ్రయించవద్దు. శాంతియుతంగా మీ గళం వినిపించండని న్యూసమ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఫెడరల్ ప్రభుత్వ చర్య ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టేలా ఉందని, ఇది ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేస్తుందని గవర్నర్ న్యూసమ్ అంతకుముందు హెచ్చరించారు. లాస్ ఏంజెలెస్ అధికారులకు అవసరమైన వెంటనే పోలీసు సహాయం అందుబాటులో ఉంది. మేము నగరం, కౌంటీ అధికారులతో నిరంతర సమన్వయంతో ఉన్నాం. ప్రస్తుతం తీర్చలేని అవసరం ఏదీ లేదు. నేషనల్ గార్డ్ ఇప్పటివరకు లాస్ ఏంజెలెస్‌కు అద్భుతంగా సేవలు అందించింది.




ఇది తప్పుడు చర్య, ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఫెడరల్ ప్రభుత్వం అస్తవ్యస్తంగా ఇమిగ్రేషన్ తనిఖీలు నిర్వహిస్తోందని, లాస్ ఏంజెలెస్ హైవేలపై శాంతి భద్రతలు కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు సీహెచ్‌పీ కాలిఫోర్నియా హైవే పెట్రోల్ బలగాలను మోహరిస్తోందని న్యూసమ్ తెలిపారు. ఫెడరల్ ఇమిగ్రేషన్ దాడులకు సాయం చేయడం వారి పని కాదు. ఫెడరల్ ప్రభుత్వం ఉద్రిక్తతలను పెంచడానికి గందరగోళాన్ని సృష్టిస్తోంది. ఏ నాగరిక దేశం ఇలా ప్రవర్తించదని ఆయన విమర్శించారు.

# గాజాసిటీలోని ఆసుపత్రి కింద హమాస్ సొరంగం

**గాజాసిటీ, జూన్ 8:** గాజాపై ఇజ్రాయెల్ దాడులను తీవ్రతరం చేసిన ఖాన్ యూనిస్‌లోని ఒక ఆస్పత్రి కింద హమాస్ సొరంగం గుర్తించామని ఇజ్రాయెల్ రక్షణ దళాలు వెల్లడించాయి. యూరోపియన్ హాస్పిటల్ కాంపౌండ్‌లో ఓ సొరంగాన్ని గుర్తించామని తెలిపాయి. హమాస్ సీనియర్ కార్యకర్తలు దానిని కమాండ్‌అండ్ కంట్రోల్ సెంటర్‌గా, ఇజ్రాయెల్‌పై దాడులకు ప్రణాళికలు రచించే స్థావరంగా ఉపయోగిస్తున్నారని సైన్యం తెలిపింది. ఈ సొరంగానికి సంబంధించిన వీడియోను ఐడీఎఫ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. అందులో ఓ సొరంగంలో ఆయుధాలు, నిఘా సామగ్రి ఇతర పరికరాలు ఉంచిన కంట్రోల్ రూములు కూడా ఉన్నట్లు వివరించింది. ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ మార్గదర్శకత్వంలో గోలన్ బ్రిగేడ్, యాహలోమ్ యూనిట్, ప్రత్యేక దళాలు చేసిన ఆపరేషన్‌లో ఈ వీడియోను సేకరించినట్లు ఐడీఎఫ్ తెలిపింది. హమాస్ తన ప్రయోజనాల కోసం గాజాలోని ఆసుపత్రులను స్థావరాలుగా వాడుకుంటూ పౌరుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తోందని విమర్శించింది. 2023లోనూ ఇదే విధంగా గాజాలోని అతిపెద్ద ఆస్పత్రి అల్ షిఫా కింద సొరంగాన్ని కనుగొన్నట్లు ఐడీఎఫ్ గుర్తు చేసింది. వాటిని ధ్వంసం చేయడానికి తాము దాడులు చేసినప్పుడు అక్కడ ఉన్న అమాయకులు సైతం ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పింది. అయితే



ఇజ్రాయెల్ వాదనలు అసత్య ప్రచారాలని పాలస్తీనా అధికారులు, వైద్య సిబ్బంది ఖండించారు. 2023 అక్టోబర్ నుంచి ఇజ్రాయెల్‌హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధంలో 53 వేల మంది ప్రాణాలు కోల్పో యారని స్థానిక యంత్రాంగం వెల్లడించింది. గత 24 గంటల్లో 60 మంది మరణించారని వివరించింది. మరోవైపు గాజా మొత్తాన్ని తమ నియంత్రణలోకి తీసుకుంటామని ఇప్పటికే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటించారు.

ఈ అంశంపై వెనక్కి తగ్గేదేలేదని స్పష్టం చేశారు. మరోవైపు గాజాలో ఇజ్రాయెల్ సైన్యం మరో బందీ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుంది. ఇది థాయ్‌లాండ్‌కు చెందిన నట్టా పోంగ్ పింటా మృతదేహం అని వెల్లడించింది. ప్రత్యేక విమానంలో ఆ భౌతిక కాయాన్ని ఇజ్రాయెల్‌కు తీసుకు వచ్చింది. 2023 అక్టోబరు 7 దాడుల సమయంలో హమాస్ తీవ్రవాదులు నట్టాపోంగ్ ను హతమార్చి అతని మృతదేహాన్ని గాజాకు తరలించింది.

# సూట్‌కేస్‌లో శవమై తేలిన 9యేళ్ల చిన్నారి

**న్యూఢిల్లీ, జూన్ 8:** బంధువుల ఇంటికి వెళ్లిన 9 ఏళ్ల చిన్నారి సూట్‌కేసులో శవమై కనిపించింది. ఈశాన్య ఢిల్లీలోని నెహ్రూ విహార్ ప్రాంతంలో ఆదివారంవెలుగులోకి వచ్చింది. ప్రాథమిక వైద్య పరిశీలనల ఆధారంగా బాలికపై లైంగిక దాడి జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. గత రాత్రి బాధిత బాలిక సమీపంలోని బంధువుల ఇంటికి వెళ్లింది. రెండు గంటలు గడిచినా తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ఆమె కోసం గాలించడం ప్రారంభించారు. తమ ఇంటికి సుమారు 200 మీటర్ల దూరంలో ఉన్న ఒక ఇంటి వైపు బాలిక వెళ్లినట్లుగా ఎవరో చెప్పడంతో బాలిక తండ్రి అక్కడికి వెళ్లారు. ఆ బిల్డింగ్‌లోని రెండో అంతస్తులో ఉన్న ఒక ఫ్లాట్‌కు బయట నుంచి తాళం వేసి ఉండటాన్ని బాలిక తండ్రి గమనించారు. అనుమానంతో తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా, ఒక సూట్‌కేసులో తన కుమార్తె కదలకుండా పడి ఉండటం చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆ సమయంలో బాలిక ఒంటిపై నూలుపోగు కూడా లేదని తెలిసింది. ఈ ఘటనపై బాలిక తండ్రి మాట్లాడుతూ నేను ఆ ఫ్లాట్‌కు చేరుకుని తాళం పగలగొట్టాను. లోపల సూట్‌కేసులో నా కూతురు స్పృహ లేకుండా పడి ఉంది. వెంటనే మా వీధిలోనే ఉన్న నర్సింగ్ హోమ్‌కు తీసుకెళ్లానని తెలిపారు. మా అమ్మాయి దగ్గర్లోని మా బంధువులకు ఐస్ ఇవ్వడానికి వెళ్లింది. ఎంతకూ తిరిగి రాకపోవడంతో బంధువులకు ఫోన్ చేస్తే అసలు అక్కడికి రాలేదని చెప్పారు. నేను వెతకడం మొదలుపెట్టాక, మా అమ్మాయి దగ్గర్లోని ఒక ఫ్లాట్‌లోకి వెళ్లిందని, ఎవరో లోపలికి పిలిచారని ఒకరు చెప్పారు. ఆ ఇంటి యజమానిని అడిగితే ఫ్లాట్‌కు తాళం వేసి ఉందని, తాళాలు తన సోదరుడి దగ్గర ఉన్నాయని చెప్పాడు. అమ్మాయి అప్పటికే వెళ్లిపోయిందని కూడా అన్నాడు. కావాలంటే చూసుకోమన్నాడు. మేము వెళ్తుంటే ఆ యజమాని అక్కడి నుంచి పారిపోయాడని ఆయన వివరించారు. తాళం పగలగొట్టి చూడగా, నా బిడ్డ సూట్‌కేసులో కనిపించిందంటూ కన్నీటిపర్యంతమయ్యారు.

# తమిళనాడులో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఖాయం

## మదురై పర్యటనలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**చెన్నై, జూన్ 8:** తమిళనాడులో అవినీతి పరాకాష్టకు చేరిందని, గడచిననాలుగేళ్లలో రాష్ట్రంలోని డిఎంకె ప్రభుత్వం అవినీతిలో అగ్రస్థానానికి చేరుకుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధ్వజమెత్తారు. తమిళనాడు పర్యటనలో ఆయన వివిద కార్యక్రమాల్లోపాల్గొని ప్రసంగించారు. 2026 అసెంబ్లీ ఎన్నికలనంతరం తమిళనాడులో బిజెపి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేసారు. అలాగే పశ్చిమబెంగాల్‌లో కూడా బిజెపికూటమి ప్రభుత్వం ఖాయమని తేలింది. ప్రస్తుతం నా దృష్టి అంతా తమిళనాడుపైనే ఉందని ప్రధానిమోడీ నేతృత్వంలో భారతదేశ సైనిక ఉక్కు సంకల్పంప్రదర్శించిన ఆపరేషన్ సింధూర్ ఒక మలుపు అని ఆయన అన్నారు. డిఎంకె ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన పదిశాతం హామీలు కూడా నెరవేర్చలేదని అన్నారు. అక్రమ మద్యం మరణాలనుంచి టాస్మాక్‌లో రూ.39వేల కోట్ల కుంభకోణం వరకూ డిఎంకె నూరుశాతం పాలనలో వైఫల్యం చెందిందని ఆరోపించారు. స్టాలిన్ నేతృత్వంలోని రాష్ట్రప్రభుత్వం కేంద్ర నిధులను దుర్వినియోగంచేస్తోందని, అభివృద్ధి పథకాలు అమలుచేయడంలేదని ఆరోపించారు. మోడీ నిధులు తమిళనాడుప్రజలకు చేరడంలేదని వాటిని డిఎంకె ఇతరత్రా మళ్లిస్తోందని ఆరోపించారు. ఇంజనీరింగ్ విద్యతోసహా ఉన్నత విద్యను ప్రోత్సహించడంలో రాష్ట్రప్రభుత్వం ఆసక్తిలేనట్లుగా ఉందని తన ఎన్నికల వాగ్దానాలు ఎన్ని అమలుచేసారో ప్రజలకు తెలియజెప్పాలని ఆయన సవాల్‌చేసారు. ఇటీవలి ఎన్నికల్లో ఒడిశాను గెలుచుకున్నామని, హర్యానాను మళ్లీ నిలుపుకున్నామన్నారు. 26 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికారంలోకి వచ్చామని, మోడీ మూడోసారి అధికారంలో వచ్చేందుకు పార్టీ మంచి కృషి చేసిందని అన్నారు. జాతీయ విద్యావిధానం అమలుచేయకపోవడంవల్ల తమిళనాడుకు రూ.2152 కోట్లు నిలిచిపోయాయయని, నియోజకవర్గ పునర్విభజన కసరత్తు వంటి వాటిని మాత్రం అమిత్‌షా తన ప్రసంగాల్లో ఎక్కడా ప్రస్తావించలేదు. కాగా అమిత్‌షా ప్రసం గాలపై డిఎంకె ఎదురుదాడిచేసింది. పార్టీ ప్రతినిధి డాక్టర్ సయ్యద్ హాఫీజుల్లా మాట్లా డుతూ అమెరికాలో కూడా బిజెపికి అధికారం చేజిక్కించుకునే అవకాశం చాలా ఎక్కువ ఉండవచ్చని, కానీ తమిళనాడులో ఉండదని రూ.39వేల కోట్ల కుంభకోణంపై బిజెపి ఒక ఊహాజనిత ప్రపంచంలో జీవిస్తోందని ఎద్దేవా చేసారు.

# కనీస స్థాయికి పడిపోయిన పాక్ సింధు జలాలు


## ఖరీఫ్‌సీజన్‌కు కష్టమేనంటున్న వ్యవసాయరంగ నిపుణులు

## భారత్‌కు లేఖలద్వారా పాకిస్థాన్ విజ్ఞప్తులు

**కరాచి, జూన్ 8:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పేందుకు సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడం వల్ల దాయాది దేశానికి నీటి కష్టాలు తీవ్రమయ్యాయి. పాకిస్థాన్‌లోని పలు డ్యామ్‌లలో నీటి మట్టం దారుణంగా పడిపోయింది. దాదాపు డెడ్‌లెవల్‌కు చేరిందని పాక్ అధికారిక గణాంకాల ద్వారా వెల్లడైంది. గతేడాదితో పోలిస్తే సింధు బేసిన్‌లో నీటి ప్రవాహం 15 శాతం తగ్గింది. వేసవిలో పంటలు ఎండి కష్టాల్లో పడిన పాకిస్థాన్ రైతులకు నీరు లేకపోవడం వల్ల ఖరీఫ్ సీజన్‌లో మరిన్ని కష్టాలు తప్పవని నిపుణులు చెబుతున్నారు. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్సులో గతేడాది జూన్ 5న 1.44 లక్షల క్యూసెక్కుల నీటి విడుదల ఉండగా, ప్రస్తుతం నీటి విడుదల 1.24 లక్షల క్యూసెక్కులకు తగ్గిందని తెలిపింది. తాజా డేటా ప్రకారం పాకిస్థాన్ ఖైబర్ పఖ్తుంఖ్వాలోని టార్బెలా ఆనకట్ట వద్ద సింధూ నది నీటి మట్టం 1,465మీటర్లకు తగ్గింది. ఈ డ్యామ్‌లో డెడ్‌లెవల్ 1,402 మీటర్లుగా ఉన్నట్టు తెలుస్తోంది. పంజాబ్‌లోని చస్మా ఆనకట్ట వద్ద ప్రస్తుతం నీటి మట్టం 644 మీటర్లుగా ఉంది. ఇక్కడ డెడ్ లెవల్ 638 మీటర్లని సమాచారం. మీర్పూర్‌లోని జీలంపై ఉన్న మంగ్లా ఆనకట్ట వద్ద 1,163 మీటర్ల స్థాయిలో నీరు ఉంది. ఇక్కడ డెడ్ లెవల్ 1,050 మీటర్లుగా తెలుస్తోంది. సియాల్‌కోట్‌లో మరాలా వద్ద పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని సమాచారం. అక్కడ చీనాబ్‌పై సగటు నీటి విడుదల మే 28న 26,645క్యూసెక్కుల నుంచి జూన్ 5న 3,064క్యూసెక్కులకు పడిపోయిందని పాకిస్తాన్

# హర్యానాలో బోగస్ కార్డియాలజిస్టు!

## అర్హతలేకున్నా 50 మందికి శస్త్రచికిత్సలు




**ఫరీదాబాద్(హర్యానా), జూన్ 8:** హర్యానాలోని ఫరీదాబాద్‌లో వైద్యరంగంలోనే అత్యంత దారుణమైన మోసం ఒకటి వెలుగులోకి వచ్చింది. కేవలం ఎంబీబీఎస్ డిగ్రీ మాత్రమే ఉన్న ఒక వైద్యుడు ఏకంగా కార్డియాలజిస్ట్‌గా నటిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో 50కి పైగా గుండె సంబంధిత శస్త్రచికిత్సలు చేసిన వైనం వెలుగులోకి వచ్చింది. ఫరీదాబాద్‌లోని బాద్‌షా ఖాన్ సివిల్ ఆసుపత్రిలో డాక్టర్ పంకజ్ మోహన్ శర్మ అనే వ్యక్తి ఈ దారుణానికి పాల్పడ్డాడు. సుమారు ఎనిమిది నెలలకు పైగా కార్డియాలజిస్ట్‌గా చలామణి అవుతూ గుండె జబ్బులతో బాధపడుతున్న రోగులకు శస్త్రచికిత్సలు నిర్వహించాడు. వాస్తవానికి అతడికి ఎంబీబీఎస్ పట్టా మాత్రమే ఉంది. గుండె వంటి కీలకమైన అవయవాలకు సంబంధించిన సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు చేయడానికి అతనికి ఎలాంటి అధికారిక అర్హత లేదని పోలీసులు స్పష్టం చేశారు. ఈ నకిలీ వైద్యుడు, ప్రస్తుతం ప్రాక్టీస్‌లో ఉన్న మరో నిజమైన కార్డియాలజిస్ట్ రిజిస్ట్రేషన్ నంబర్‌ను ఉపయోగించి ఈ మోసానికి పాల్పడి నట్లు విచారణలో తేలింది. అతడితో సర్జరీ చేయించుకున్న అనేక మంది రోగులు తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొన్నారని, వారిలో కొందరు మరణించినట్లు కూడా సమాచారం. ఈ దారుణం ఒక రోగి ద్వారానే వెలుగులోకి వచ్చింది. డాక్టర్ శర్మ చేతిలో చికిత్స పొందిన ఒక రోగి, అనుమానంతో అసలు రిజిస్ట్రేషన్ నంబర్ కలిగిన కార్డియాలజిస్ట్‌ను సంప్రదించడంతో విషయంబయటపడింది. దీనితో ఆసుపత్రి యాజమాన్యం అంతర్గత విచారణలో డాక్టర్ సమర్పించిన పత్రాలు నకిలీవని తేలడంతో విధులనుంచి తొలగించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

9-6Pg6exHMNWJQE.qxd:9-6Pg6exHMNWJQE.qxd 01/01/01 7:47 AM Page 1



## తిరుమల సమాచారం



## ఉత్సవమూర్తులకు నేటి నుంచి జ్యేష్ఠాభిషేకాలు

**తిరుమల,జూన్ 8(ప్రభాతవార్తప్రతినిధి):** శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి విగ్రహాలు అరిగిపోకుండా పరిరక్షణకు మూడురోజులపాటు జ్యేష్ఠాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్‌మాసంలో జ్యేష్ఠానక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్ఠాభిషేకాల్లో ఉత్సవమూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవమూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు,కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు సోమవారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు. ఆలయ మాడవీధుల్లో ఊరేగిస్తారు. రెండవరోజు యథావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు 11వతేదీ బుధవారం విశేష పూజలు, అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు.

బంగారుకవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే ఈ మూడురోజుల జ్యేష్ఠాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లును గృహస్థభక్తులు అందుకున్నారు.

## తిరుపతి ఇందిరాప్రియదర్శిని మార్కెట్లో సోలార్ సిసికెమెరాలు మత్తు ఇంక్షన్ కలకలంతో భద్రతకు ప్రాధాన్యత



**తిరుపతి,జూన్ 8(ప్రభాతవార్తప్రతినిధి):** యాత్రా స్థలం, స్మార్ట్‌సిటీ తిరుపతినగరం నడిబొడ్డున ఉన్న ఇందిరాప్రియదర్శిని కూరగాయల మార్కెట్లో భద్రత దృష్ట్యా తిరుపతి పోలీసులు సోలార్ సిసి కెమెరాలు ఏర్పాటుచేశారు. మార్కెట్‌లో వ్యాపారులు, కొనుగోళ్ళకు వచ్చే నగరవాసులు రక్షణకు ఈ కెమెరాలు ఉపయోగపడుతాయి. రెండురోజుల క్రిందట తిరుపతి కూరగాయల మార్కెట్లో ఓ యువకుడు మత్తుఇంజక్షన్ వేసుకుని వీడియోను సామాజిక మాధ్యమాల్లో ప్రసారం చేయడంతో విషయం వెలుగుచూసింది. వెంటనే స్పందించిన తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్థన్‌రాజు, అడిషనల్ ఎస్పీ రవిమనోహరచారి, నగర డిఎస్పీ భక్తవత్సలం మార్కెట్‌కు చేరుకుని కూరగాయల వ్యాపారులతో, ప్రజలతో మాట్లాడారు. మార్కెట్లో భద్రతను, దుకాణాదారులనుండి వివరాలు తెలుసుకున్నారు. మార్కెట్‌కు నాలుగువైపులా ప్రవేశద్వారాలు ఉండటం, పడమరవైపు అసాంఘిక కార్యకలాపాలకు చోటుగా మారింది. దీన్ని పరిశీలించిన ఎస్పీ పెద్దకూరగాయల మార్కెట్‌లో కనీసం భద్రత సదుపాయాలు, సిసికెమెరాలు లేకపోవడంతో వెంటనే స్పందిం చారు. భద్రత దృష్ట్యా సోలార్ సిసికెమెరాలు ఆదివారం ఉదయం అమర్చారు. మార్కెట్లో ఆకతాయిల ఆగడాలు, మందుబాబుల శృతిమించిన వాటిని నిరోధించాలనే ఉద్దేశ్యంతో తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్‌రాజు స్వయంగా ఐదు ప్రాంతాల్లో సిసికెమెరాలు ఏర్పాటుచేయించారు. మార్కెట్‌లోపల ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండటం కోసం ఇవి పనిచేస్తాయన్నారు. మత్తుపదా ర్థాలు సేవిస్తున్నట్లు తెలిసినా 112కు ఫోన్‌చేసి సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

## మొదటిఘాట్‌లో రైలింగ్‌గోడపైకి దూసుకెళ్లిన కారు

**తిరుమల,జూన్ 8(ప్రభాతవార్తప్రతినిధి):** ఏడుకొండల వెంకన్న దర్శనానంతరం తిరుగుప్రయాణంలో తిరుపతికి వెళుతున్న తమిళనాడు భక్తులు కారు మొదటిఘాట్‌లో అదుపుతప్పింది. ఘాట్‌లో 4వ మలుపువద్ద ఆదివారం మధ్యాహ్నం కారు అదుపుతప్పి రైలింగ్‌గోడను ఢీకొని ముందుకు దూసుకెళ్ళింది. మలుపులో కారు నియంత్రణ లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. తమిళనాడు వేలూరుకు చెందిన భక్తులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే అలిపిరి విజిలెన్స్ సిబ్బంది అక్కడకు చేరుకుని క్షతగాత్రులను స్విమ్స్‌కు తరలించారు.




## తిరుమల హోటళ్లలో సంప్రదాయ వంటకాలు



**తిరుమల,జూన్ 8(ప్రభాతవార్తప్రతినిధి):** పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తులకోసం నడుపుతున్న ప్రైవేటు హోటళ్లలో సాంప్రదాయ వంటకాలు తయారుచేసి అందించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి ఆదేశాలతో హోటళ్ళ యాజమాన్యం మార్పులు చేసింది. ఈ విధానం కఠినంగా అమలుచేస్తామన్న టిటిడి ఆదేశాలతో భక్తులు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తిరుమలేశుని దర్శనానికి దేశం నలుమూలల నుండి లక్షమంది భక్తులు వస్తున్నారు. వీరికి గతంలో చైనీస్‌ఫుడ్స్ వంటకాలు, ఉత్తరభారత దేశం వంటకాలు తయారుచేసి వడ్డించేవారు. దీనివల్ల చాలామంది భక్తులు అసహనం, అసంతృప్తి, అనారోగ్యకారణాలతో బాధపడేవారు. అంతేగాక నాణ్యత, రుచి ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అందిన ఫిర్యాదులతో రెండువారాల క్రిందట అదనపు ఇఒ వెంకయ్యచౌదరి తనదైన శైలిలో హోటళ్ళలో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో చైనీస్‌ఫుడ్స్ వంటకాలు, గోబీ, మంచూరియా, నూడిల్స్ నాసిరకంగా ఉండేవి. దీంతో ఆయన సంప్రదాయ వంటలను తయారుచేసి అందించాలని ఆదేశించడంతో హోటళ్ళ యాజమాన్యం పూర్తిగా హోటళ్ళ వంటశాలలను మార్పుచేశారు. శుచిగా ,శుభ్రంగా ఆదునీకరించారు. సాంప్రదాయ వంటలను భక్తులకు అందించడంతోబాటు వంట చేసే వ్యక్తులు కూడా డ్రెస్‌కోడ్ అమలు చేస్తున్నారు. శనివారం ఉదయం అదనపు ఇఓ వెంకయ్యచౌదరి,ఎస్టేట్ అధికారి వెంకటేశ్వరరావు, ఆరోగ్యఅధికారి డాక్టర్ మదుసూదన్‌ప్రసాద్ తనిఖీ చేయడంతో హోటళ్ళలో సంప్రదాయ వంటలు అందించడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.

## శ్రీకోదండరామస్వామిని దర్శించుకున్న ఎంపీ వేమిరెడ్డి

**వింజమూరు,(నెల్లూరు) జూన్ 8, ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని జీబీకేఆర్ ఎస్టీ కాలనీలో కోదండరామస్వామి కళ్యాణోత్సవం సందర్భంగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విచ్చేశారు. మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు ఎంపీ వీపీఆర్‌కి గ్రామస్తులతో కలిసి ప్రత్యేక స్వాగతం పలికారు. కోదండరామస్వామికి ఎంపీ వేమిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా అందజేసిన ట్రైసైకిళ్లు ఉపయోగిస్తున్న వికలాంగులను పలకరించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వింజమూరు ఎస్టీ కాలనీకి తనకు ఎంతో అనుబంధం ఉందని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో సొసైటీ మాజీ చైర్మన్ జూపల్లి రాజారావు ఎన్నో ప్రాంత వాసులతో కలిసి ఎన్నికల్లో పని చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ఈ ప్రాంత



వాసుల ఆహ్వానం మేరకు కోదండరామస్వామిని దర్శించుకోవడం ఎంతోసంతోషంగా ఉందని ఆయన అన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఎంపీగా నేను ఉన్నామని ఆయన గుర్తు చేశారు. నెల్లూరు జిల్లాలో ఇప్పటి వరకు 170 వాటర్ ప్లాంట్‌లో వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి మెయింటెనెన్స్ కూడా ఎన్వీఆర్ ఫౌండేషన్ చూస్తుందని తెలియజేశారు. అంతేకాకుండా వికలాంగులకు ట్రైసైకిళ్లు కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జడ్పీ మాజీ చైర్మన్ చంచల బాబు, సొసైటీ మాజీ చైర్మన్ జూపల్లి రాజారావు, గూడా నర్సారెడ్డి, అంకినపల్లి ఓబుల్‌రెడ్డి, గణపం సుదర్శన్‌రెడ్డి, డాక్టర్ మసీలామణి, చేబ్రోలు వసంతరావు, యాకసిరి భవాని, వాణి, జూపల్లి వెంకటేశ్వర్లు, భోజనపు ఆనంద్ కొప్పర్తి రమణయ్య, గువ్వల కృష్ణారెడ్డి, దేగ మధు యాదవ్, తిరుపతి ఆచారి, ఎమ్మెస్ నాయుడు, గోసు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలతో యువతలో ఆత్మస్థైర్యం

### జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జూన్ 8, ప్రభాతవార్త:** వేసవి సెలవులు వృధా చేయకుండా యువత క్రీడా రంగాల్లో పాల్గొనటం అభినందనీయమని, ఈత నేర్చుకోవటం ప్రతి ఒక్కరికి అవసరమేనని తద్వారా ఆత్మస్థైర్యం క్రీడా స్ఫూర్తి వెల్లివిరుస్తుందని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. ఎన్‌టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ శివారులోని కె అగ్రహారం గంగమ్మతల్లి పాలేటి ఘాట్ వద్ద ఆదివారం డ్రీమర్ స్విమ్మర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సెకండ్ ఓపెన్ వాటర్ స్విమ్మింగ్ పోటీల్లో వయసుల వారీగా పలు విభాగాల్లో గెలుపొందిన 41 మంది విజేతలకు ఎమ్మెల్యే రాజగోపాల్ పతకాలు, సర్టిఫికెట్లు బహూకరించారు.

ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలో సమ్మర్ స్విమ్మింగ్ ట్రైనింగ్, సమ్మర్ క్రికెట్ కోచింగ్ అలాగే కర్రసాము శిక్షణలను నిర్వహించటం అభినందనీయమన్నారు. కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి, యువకోచ్ పొట్టాబత్తిన సందీప్ ఉచితంగా ఈ వేసవిలో దాదాపు 80 మందికి ఈత శిక్షణలు




ఈతల పోటీల్లో విజేతలుగా నిలిచిన బాలబాలికలు, యువత, మహిళలకు పతకాలతోపాటు సర్టిఫికెట్లు పంపిణీచేస్తున్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

ఇవ్వటం ప్రశంసనీయమన్నారు. టీమ్ మేనేజర్ అన్నంరెడ్డి కళ్యాణ్ మాట్లాడుతూ పది మంది బాలికలు ఏ హర్షిని, ఎం మెద అలేఖ్య, ఎం మోషి అగస్య, ఏ తనుష్య, ఎం దివ్య ప్రసన్న, యు మోక్ష అక్షయ, బి శృతి, ఏ త్రిపుర, ఆర్ నవ్యశ్రీ, 14 మంది బాలురు పి వివేక్, పి వివాల్, కె నాగజ్వలిత్, పి గౌతమ్, మునగాల శివ, వైవిఎస్ వరుణ్, ఎం అఖిల్, పి గుణశేఖర్, వైఎస్ సాయి చరణ్, పిఎం నాగచరణ్, టీ ధనుష్, కే సుకేంద్రకుమార్, పి శివ, ఆర్ శశాంక్ గుప్తా, 10 మంది మహిళలు ఎం రాజ్యలక్ష్మి, పి భారతి, సిహెచ్ శ్రావణ,యు రాధిక, ఏ సౌజన్య, పి రమాదేవి, యలదండి ఉమామహేశ్వరి, ఏ పద్మ, కె కావ్య, టి సౌజన్య, ఏడుగురు పురుషులు ఎస్ రవితేజ, డి బ్రహ్మం, కె అశ్వినిప్రసాద్, సిహెచ్ గంగాధర్, వై రాంబాబు, ఏ కుమార్, టి వెంకటరమణ అతి తక్కువ సమయంలోనే ఫ్రీసై ్టల్, బటర్‌ఫ్లై, బ్యాక్‌స్ట్రోక్, బ్రెస్ట్‌స్ట్రోక్ విభాగాల్లో శిక్షణ పూర్తిచేసుకున్నారని వివరించారు. ఈపోటీలను కోచ్ పి సందీప్, అడ్డగొట్టం రమేష్ బాబు, ఏ కళ్యాణ్ పర్యవేక్షించారు. విజేతలను డ్రీమర్స్ స్విమ్మర్ అసోసియేషన్ అధ్యక్షులు మండవల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, డాక్టర్ సామినేని దీపక్‌కుమార్, కుర్రశ్రీనివాస్, పరిణం రమాదేవి, కూరపాటి సరితదేవి, గంధం రాంబాబు, తుమ్మలపు నారాయణ, కో కన్వీనర్ యలదండి శ్రీనివాసరావు, కూచిపూడి శ్రీనివాసరావు, పాలాది అప్పారావు, మాలపాటి విజయవర్ధన్, పర్యా లక్ష్మణరావు, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డిఎస్‌పి మోటుపోతుల శివరాంబాబు, అధ్యక్షులు కె కరుణాకర్, పూర్వ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాసరావు, పిస్సెల్లి పాండురంగారావు తదితరులు అభినందించారు. సభలో టీమ్ మేనేజర్ కళ్యాణ్ చేసిన పరిశ్రమను అభినందిస్తూ ఎమ్మెల్యే రాజగోపాల్ శాలువాతో సత్కరించారు.

**నేడు ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ**

జగ్గయ్యపేట పట్టణంలో బైపాస్ రోడ్డు కూడలివద్ద ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహావిష్కరణ ఈనెల 9వ తేదీన నిర్వహిస్తున్నట్లు కోర్‌కమిటి ప్రతినిధులు తెలిపారు.

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించినట్లు విగ్రహ ప్రతిష్ఠ కోర్‌కమిటి ప్రతినిధులు వెంగళరావు, రఘు తదితరులు తెలిపారు.

## డిఆర్ఆర్ దాన్ 75 వరి వంగడాలకు డిమాండ్

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** డిఆర్ఆర్ దాన్ 75 కొత్తరకం వరి వంగడాలకు డిమాండ్ ఏర్పడింది. ఈ విత్తనాల కోసం పెద్ద సంఖ్యలో రైతులు ఎగబడుతున్నారు. ఈ విత్తనం సీడ్ అగ్గి తెగులు, ఎండాకు తెగులను తట్టుకునేలా రూపొందించారు. బీపీటీల క్వాలిటీ మెయింటెన్ చేసేలా వంగడాన్ని రూపొందించారు. ఈ వరి రకం వంగడం ఎకరాకు 35 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుండటంతో రైతులు సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ విత్తనాలను భారతీయ వరి పరిశోధన సంస్థ బీపీటీ విత్తనం నుంచి డెవలప్ చేశారు. బీపీటీ రకంలో ఒక వరి కంకికి 150 నుంచి 200 గింజలు ఉండగా డీఆర్ఆర్ దాన్ 75 రకంలో 350 నుంచి 450 వరకు గింజలు ఉంటాయి. అగ్గితెగులు తట్టుకునేలా జీన్ ఎడిట్ చేశారు. వెయ్యి గింజల బరువు 16 గ్రాముల కంటే ఎక్కువ ఉంటుంది. బీపీటీలో అయితే 12 నుంచి 13 గ్రాముల బరువు ఉంటుంది. గింజల శాతం ఎక్కువ ఉండటంతో దిగుబడి ఎక్కువగా వస్తుంది. నేల రకాన్ని బట్టి పూర్తి జాగ్రత్తలు తీసుకుని సాగు చేస్తే 45 క్వింటాళ్ల దిగుబడి వచ్చేలా బ్రీడ్ ను డెవలప్ చేసినట్లు వరి పరిశోధన శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఖరీఫ్ సీజన్ లో 135 రోజులు, రబీలో 125 రోజుల్లో పంట కోతకు వస్తుంది. 100 రోజుల్లో ఫ్లోరింగ్ వస్తుంది. ఆ తర్వాత 30 రోజుల్లో హార్వెస్టింగ్ కు వస్తుంది. భారీ తుఫాన్ లాంటి వర్షాలు మినహాయిస్తే సాధారణ వర్షాలను నెలకు ఒరిగిపోకుండా కాండం కూడా బలిష్టంగా ఉంటుంది. ధాన్యం తూకం వేసే సమయంలో తేమ శాతం కూడా బాగుంటుందని, దీంతో రైతులు ఎక్కడ అమ్మకాలు చేసిన ఆశించిన స్థాయిలో ధర వస్తుంది. సాంబామసూరి మాదిరిగానే దీనిని కూడా సాగు చేస్తే సరిపోతుందని, ప్రత్యేకంగా ఎరువులు, మందులు వేయాల్సిన పనిలేదని చెబుతున్నారు. అన్ని పంటల మాదిరిగానే కాండం తొలుచు పురుగులను అదుపు చేయగలిగితే రైతులు ఎక్కువ దిగుబడి పొందవచ్చని శాస్త్రవేత్తలు వివరించారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జూన్ 8, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల పరిధిలోని రాష్ట్ర సరిహద్దు గ్రామమైన ముక్త్యాల వద్ద కృష్ణానదిపై ఎన్‌టిఆర్-గుంటూరు జిల్లాలను అనుసంధానం చేస్తూ బ్రిడ్జి నిర్మించటం చారిత్రాకాంశమని రెండు జిల్లాల ప్రజల కలలు నేడు సాకారం అవుతున్నాయని మాజీవిప్, ఎన్‌టిఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు.

ఆదివారం బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఉదయభాను కాంట్రాక్టర్, ఇంజనీ రింగ్ అధికారులతో జరుగుతున్న పనుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏడెనిమి దశాబ్ధాల కాలంగా ప్రజలు కృష్ణానదిపై వంతెన కావాలనికోరుతున్నారన్నారు. రైతులు, వ్యాపారులు, ప్రయాణీకులకు ఈబ్రిడ్జి నిర్మాణం వలన ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈబ్రిడ్జి ద్వారా 70 కిలోమీటర్ల దూరభారం తగ్గుతుందన్నారు. పెదకూరపాడు మాజీ ఎంఎల్‌ఏ నంబూరి శంకరరావు, మాజీఎమ్మెల్యే ఉదయభాను గత ప్రభుత్వకాలంలో బ్రిడ్జి నిర్మాణం కోసం కృషిచేయగా నాబార్డ్ నిధుల నుండి రూ.60 కోట్లు మంజూరైనట్లు తద్వారా నిర్మాణపనులకు శ్రీకారం చుట్టడం జరిగినట్లు ఉదయభాను మీడియాకు విడుదలచేసిన ప్రకటనలో పేర్కొన్నారు.



కృష్ణానదిపై ముక్త్యాల వద్ద నిర్మాణంలోవున్న బ్రిడ్జిపనులను పరిశీలిస్తున్న మాజీవిప్, ఎన్‌టిఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను

## సజావుగా తొలి రోజు తెలంగాణ ఐసెట్ పరీక్ష

### 90.98 శాతం హాజరు

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** ఎంబిఎ, ఎంసిఎ అడ్మిషన్ల కొరకు నిర్వహించే తెలంగాణ ఐసెట్-2025 తొలి రోజు రెండు విడతల పరీక్షను సజావుగా నిర్వహించారు. మొదటి విడత ప్రశ్న పత్రాల సెట్‌ను తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆచార్య ఇటికాల పురుషోత్తం, ఆచార్య మహమూద్, సెక్రటరీ ఆచార్య శ్రీరామ్ వెంకటేష్, టిజి ఐసెట్ చైర్మన్ ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, కన్వీనర్ ఆచార్య అల్వాల రవిలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉన్నత విద్య మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ అనతి కాలంలోనే రాష్ట్ర స్థాయి కామన్ ఎంట్రన్స్‌లను నిర్వహించే శక్తి సామర్థ్యాలను ఎంజియు ప్రోది చేసుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు.సవాళ్లను స్వీకరిస్తూ ముందుకు సాగుతున్న విధానం మిగతా విశ్వవిద్యాలయాలకు ఆదర్శప్రాయం అని అన్నారు. అభ్యర్థులకు, యాజమాన్యం రీత్యా అత్యంత సారదర్శకంగా, సులువుగా నిర్వహించేందుకు అధునాతన సాంకేతికతను ఉపయోగించడం హర్షించదగ్గ విషయం అన్నారు. మొత్తం మూడు విడతల్లో నిర్వహించ తలపెట్టిన కంప్యూటర్ ఆధారిత పరీక్షలను ఉదయం 10.00 నుండి 12.30 వరకు 93 పరీక్షా కేంద్రాల్లో మధ్యాహ్నం రెండున్నర నుండి 5 గంటల వరకు 91 పరీక్ష కేంద్రాల్లో రెండు విడతలుగా నిర్వహించారు. మొదటి 24330 మంది అభ్యర్థులకు గాను 21897 (90శాతం ) అభ్యర్థులు హాజరుకాగా, మధ్యాహ్నం 24330 అభ్యర్థులకు గాను, 22136, (90.98శాతం) శాతం హాజరైనట్టు కన్వీనర్ ఆచార్య అల్వాల రవి తెలిపారు. రెండవ విడత పరీక్షల్లో దివ్యాంగ అభ్యర్థులు మరియు ఉర్దూ మీడియం అభ్యర్థులకు వారు కోరుకున్న ఐచ్ఛిక కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. మధ్యాహ్నం ప్రశ్నపత్రాల సెట్‌ను ఆచార్య ఇటికాల పురుషోత్తం, ఆచార్య వెంకటేష్ మరియు ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్, ఆచార్య అల్వాల రవి విడుదల చేశారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి హైదరాబాదులోని వివిధ పరీక్షా కేంద్రాలను స్వయంగా పరిశీలించారు. నిర్వాహకులతో పరీక్ష నిర్వహణ క్రమాన్ని సమీక్షి ంచారు. సెట్ చైర్మన్, వైస్ చైర్మన్ లు వివిధ పరీక్షా కేంద్రాలను స్వయంగా సందర్శించి పరీక్షల నిర్వహణ సరళిని సమీక్షి ంచారు. ఎంజియూలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి ఆచార్య అలువాలా రవి 93 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ సరళిని సమీక్షి ంచి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డా.మిరియాల రమేష్, టిసిఎస్ సాంకేతిక నిపుణులు ఇతర అధ్యాపకులు

## ప్రభుత్వ ఆస్పత్రులు, వైద్య కళాశాలలకు పలువురు నియామకం

**విజయవాడ,జూన్ 8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలు ప్రభుత్వ ఆస్పత్రులు, వైద్య కళాశాలలకు సూపరింటెండెంట్లు, ప్రిన్సిపాల్స్ ను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అధికారులను నియామకం చేస్తూ వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు ఆదేశాలు జారీ చేశారు. విశాఖ కేజీహెచ్ సూపరిండెంట్‌గా డాక్టర్ వాణిని నియమించారు. ఒంగోలు జీజీహెచ్ సూపరిండెంట్‌గా డాక్టర్ ఎస్.మాణిక్యరావు, కడప జీజీహెచ్ సూపరిండెంట్‌గా డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. విజయవాడ ఎస్ఎంసీ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ఎ.ఏడుకొండలరావును ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ కేవీ.వి సత్యనారాయణ, ఒంగోలు జీఎంసీ ప్రిన్సిపాల్ గా డాక్టర్ పీ.అశోక్ కుమార్‌కు పోస్టింగ్ ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు.

## బీహార్ ఫస్ట్.. బీహారీ ఫస్ట్!

### బీహార్ అన్ని నియోజకవర్గాల్లో ఎల్జేపి పోటీ

### ఇదే మా ఎన్నికల నినాదం: పార్టీ అధినేత చిరాగ్‌పాశ్వాన్

**పాట్నా, జూన్ 8:** బీహార్‌లో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో లోక్‌జనశక్తిపార్టీ పోటీచేస్తుందని, తానుసైతం ఎన్నికల్లో పోటీచేస్తానని ఎల్జేపీ పాశ్వాన్ పార్టీ అధినేత చిరాగ్‌పాశ్వాన్ ఆదివారం ప్రకటించారు. ఏనియోజకవర్గంనుంచి పోటీ చేయాలన్నది తాను చెప్పబోనని, బీహార్‌ప్రజలే నిర్ణయిస్తారని ఆయనఅన్నారు. బోజ్‌పూరక్ జిల్లాలోజరిగిన నవ సంకల్పసభలో మాట్లాడిన చిరాగ్ తాను ఎన్నికల్లో పోటీచేస్తానని, 243స్థానాల్లోకూడా తన పార్టీ అభ్యర్థులు పోటీచేస్తారని, బీహార్‌ప్రజలే తాను ఏస్థానంనుంచి పోటీచేయాలన్నది నిర్ణయిస్తారన్నారు. తన తండ్రి కన్నుమూసిన తర్వాత నా సొంత వాళ్లు తన ఇంటినుంచే తనను గెంటివేసారని ఇపుడు బీహార్‌ప్రజలే నా కుటుంబం అని ఆయన అన్నారు. ఆరానుంచే ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. తన తండ్రి నిరంతరం బీహార్‌ఫస్ట్ నినాదంతో కొనసాగారని తానుసైతం అదే నినాదంతో ముందుకువెళతానన్నారు. బీహార్ ఫస్ట్, బీహారీ ఫస్ట్ నినాదం మా మేనిఫెస్టోగా ఉంటుందని ఆయన అన్నారు. అభివృద్ధిచెందిన రాష్ట్రంగా బీహార్ మారేంతవరకూ తాను నిద్రపోనన్నారు. ఆర్జేడి 15 ఏళ్ల పాలనలో ఆటవిక రాజ్యం కొనసాగిందని, కాంగ్రెస్ పదేళ్లపాలనలో కూడా అదేస్థితి కొనసాగిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఆర్జేడి హయాంలోకూడా అనేక అరాచకాలు రాష్ట్రంలో జరిగాయన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వ హయాంలో బీహార్ అద్వితీయ ప్రగతిని సాధించిందన్నారు. తాను ముఖ్యమంత్రి పదవికోసం పాకులాడటంలేదని, అన్‌రిజర్వు స్థానం నుంచి పోటీచేయాలన్న తన ఆసక్తి సీఎం అయ్యేందుకు కానేకాదన్నారు. సిఎంపోస్టుకు ప్రస్తుతం ఖాళీలు లేవన్నారు. ఎక్కువకాలం కేంద్రరాజకీయాల్లో కొనసాగాలని తాను అనుకోడం లేదని, తాను రాజకీయాల్లోకి వచ్చిందే బీహార్ కోసం, బీహార్ ప్రజల కోసమని అన్నారు. బీహార్ ఫస్ట్, బిహారీఫస్ట్ అనే విజన్‌తో ముందుకు వెళతానని ఆయన నొక్కిచెప్పారు.



## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్లతో తెలంగాణ పోలీసులు అప్రమత్తం

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ఏరివేతకు కేంద్రంతో పాటు రాష్ట్ర పోలీసు విభాగం చేపట్టిన భారీ ఆపరేషన్ దరిమిలా తెలంగాణ పోలీసు శాఖ అప్రమత్తమయింది. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా కర్రిగుట్టలో నక్సల్స్ ఏరివేత తరువాత నేషనల్ పార్క్‌లో కొనసా గుతున్న కూంబింగ్‌లో వారంరోజులుగా నిత్యం ఎన్ కౌంటర్లు జరుగుతుండడం, మావోయిస్టు అగ్రనేతలు మరణిస్తుండడంతో తెలంగాణ నిఘా విభాగం అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తోంది. ఎన్‌కౌంటర్లలో మరణించిన వారితోపాటు తప్పించుకున్న నక్సల్స్‌కు సంబంధించిన వివరాలను నిఘా వర్గాలు సేకరిస్తూ సరిహద్దు జిల్లాల పోలీసు యంత్రాంగాలను అప్ర మత్తం చేయసాగాయి. నిఘా వర్గాల వద్ద వున్న సమా చారం ప్రకారం ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్, నేషనల్ పార్క్‌లో 20 నుంచి 25 మంది మావోయిస్టులు వుండి ఉంటా రని తెలిసింది. ఇందులో కొందరు లొంగుబాటు కోసం ప్రయత్నిస్తున్నారని నిఘా వర్గాలకు సమాచారం వుంది. వచ్చే యేడాది మార్చి నాటి మావోయిస్టు రహిత భారత్ చేస్తామని కేంద్రం ప్రకటించి ఆ దిశగా ఆపరేషన్ కగార్ కొనసాగిస్తుండడం తెలిసిందే. ఆపరేషన్ కగార్‌లో మావోయిస్టులకు మే 21న అతిపెద్ద దెబ్బ తగిలింది, ఆ పార్టీ చీఫ్ నంబాల కేశవరావు మరణించడం మావోయిస్టు పార్టీకి తీరని లోటుగా చెప్పాలి. దీని తరువాత తెలం గాణ, ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు పార్టీని బలోపేతం చేయడంలో కీలక భూమిక వహించిన మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ కూడా ఎన్‌కౌంటర్‌లో చనిపోయాడు. దీంతో పాటు పలువురు కేంద్ర కమిటీ నాయకులు, రాష్ట్ర స్థాయి నాయకులు ఎదురుకాల్పుల్లో మరణించడం మావోయిస్టు పార్టీని బాగా కుంగదీసింది. ఈ తరుణం లోనే పోలీసులు ఎక్కడికక్కడ బేస్ క్యాంపులు ఏర్పాటు చేసుకుని దట్టమైన అడవుల్లో దూసుకుపోతున్నారు. భద్ర తా బలగాలకు హెలికాప్టర్ల ద్వారా ఆహారంతో పాటు వైద్యసహాయం అందుతుండగా నక్సలైట్లు వనరుల లేమితో పాటు అనారోగ్య సమస్యల కారణంగా ఎదురు దెబ్బలు తింటున్నారు. మావోయిస్టు అగ్రనేతలు నిజంగానే నేషనల్ పార్క్‌లో వున్నారా? లేదా ముందుగానే మేల్కొని సమీపంలోని గిరిజన గ్రామాల లో వెళ్లి అక్కడి జనంతో కలిసిపోయారా? అనేది భద్రతా బలగాలకు ఎదురవుతున్న ప్రశ్న. ఆపరేషన్ కగార్‌లో భాగంగా నేషనల్ పార్క్‌ను చుట్టుముట్టిన భద్రతా బలగాలు మావోయిస్టు అగ్రనేత పార్టీ మాజీ అధిపతి ముప్పాల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి కోసం గాలింపు చేస్తూనే ఉన్నాయి. మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి కోసం కూడా పోలీసులు గాలిస్తున్నారు.

9-6P□g7exHMNWJQEL.qxd:9-6P□g7exHMNWJQEL.qxd 01/01/01 7:23 AM Page 1



# కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

## కొత్త మంత్రులకు పొన్నం అభినందనలు

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి నిరూపించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కొత్తగా మంత్రివర్గంలో ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరికి అభినందనలు తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కులగణన చేస్తే ఏం లాభం అన్నవారికి ఇటీవల ఎమ్మెల్సీ ఇవ్వడం, ఇప్పుడు మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయం పాటించడం రాహుల్‌గాంధీ ఆలోచనకు అద్దం పడుతుందన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న రాహుల్‌గాంధీ, మల్లికార్జునఖర్గే, సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ, కెసి వేణు గోపాల్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లక్ష్యంగా ఎమ్మెల్యే రాజాసింగ్ పరోక్ష విమర్శలు

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి కిషన్‌రెడ్డిపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి పరోక్ష విమర్శలు చేశారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకా విష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సహకరిస్తే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతోందంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందిస్తూ.. పరోక్ష విమర్శలు సంధించారు. సీఎం రేవంత్ రెడ్డి సహాయం అడుగుతున్న వారికి చెవులు ఉన్నా..వినపడవని అన్నారు.

నోరు ఉందని కానీ చెప్పరంటూ రాజా సింగ్ ఎద్దేవా చేశారు. అలాంటి మహానుభావులకు అడిగితే ఏం సహాయం చేస్తారని ఎమ్మెల్యే రాజాసింగ్ పరోక్షంగా విమర్శించారు. గత కొంతకాలంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి, ఎమ్మెల్యే రాజాసింగ్ మధ్య అంతర్గతంలో కోల్డ్‌వార్ జరుగుతున్నట్లు బీజేపీలో అంతర్గతంగా ఓ చర్చ అయితే నడు స్తోంది. దీనిపై పలు సందర్భాల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని విలేకర్లు ప్రశ్నిం చినా.. అలాంటివి పార్టీలో లేవని కొట్టిపారేశారు. అయితే పార్టీలో చిన్నచిన్న పొర పొచ్చాలు ఉన్నా వాటిని సరిచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వీటిని తామే పరిష్కరించుకుంటామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. కానీ చాలాకాలంగా కిషన్‌రెడ్డి విషయంలో ఎమ్మెల్యే రాజాసింగ్ భిన్న వైఖరిని అవలంబిస్తున్నారు.

# ఇక ఓపెన్ మార్కెట్‌లో తెలంగాణ బ్రాండ్ బియ్యం

## రేట్ల నిర్ణయంపై పౌరసరఫరాల సంస్థ సన్నాహాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 8:** తెలంగాణ బ్రాండ్ పేరుతో సన్న వడ్ల బియ్యాన్ని ప్యాక్ చేయించి ఓపెన్ మార్కెట్‌లో విక్రయించ నున్నట్లు పౌరసరఫరాల సంస్థ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర అవసరాలకు మించి సన్న వడ్లు వస్తుండటంతో మిగులు ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి బియ్యాన్ని బియ్యంగా విక్రయించేందుకు పౌరసరఫరాల సంస్థ సిద్ధం అవుతోంది. ఈ సన్నబియ్యంలో బీపీటీ, ఆర్ఎన్ఆర్, రకాలకు మంచి డిమాండ్ ఉండగా కేటగిరీలను పౌరసరఫరాల సంస్థ ప్రత్యేకంగా నిల్వ చేయించింది. భారీ ఎత్తున వానాకాలం, యాసంగి సీజన్లలో సన్నధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చింది. వానాకాలంతో పోలిస్తే యాసంగి పంటలో నూకలు అధికంగా వస్తున్నాయి.

ఈ నేపథ్యంలో వానాకాలంలో వచ్చిన వడ్లతో బియ్యాన్ని తయారు చేసి తెలంగాణ బ్రాండ్ పేరుతో విక్రయించనున్నట్లు పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు. తెలంగాణ బ్రాండ్ పేరుతో రాష్ట్రంలో సూపర్‌మార్కెట్లు, కిరాణా దుకాణాలతో పాటు రేషన్ షాపుల్లోనూ ఈ బియ్యాన్ని విక్రయించనున్నట్లు తెలుస్తోంది. రేషన్‌షాపుల్లో ప్రస్తుతం తెల్లకార్డు ఉన్నవారికి ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నారు. అలాగే దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నవారికి ఏపీఎల్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది.

తెలంగాణ బ్రాండ్ బియ్యాన్ని ఏపీఎల్ కార్డుదారులు కొనుగోలు చేసేందుకు వీలుగా రేషన్ దుకాణాల్లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ బ్రాండ్‌తో విక్రయించే బియ్యానికి ధర నిర్ణయించాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు ప్రస్తుతం మార్కెట్లో ఉన్న సన్నబియ్యం ధరలను పరిశీలిస్తున్నారు. ధాన్యాన్ని ఎఫ్‌సీఐకి ఇస్తే డబ్బులు రావడానికి కనీసం ఆరు నెలలు నుంచి ఏడాది వరకు సమయం పడుతుంది. అదే తెలంగాణ బ్రాండ్‌తో బియ్యాన్ని విక్రయిస్తే వెంటనే డబ్బులు వస్తాయని పౌరసరఫరా శాఖ భావిస్తోంది. ఇతర రాష్ట్రాల్లోనూ ఈ బియ్యాన్ని విక్రయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ వర్గాల సమాచారం.

# అప్పులు తీర్చలేక ఇద్దరు రైతుల బలవన్మరణం

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త :** వ్యవసాయంలో నష్టాల పాలైన ఇద్దరు రైతులు చేసిన అప్పులు తీర్చే పరిస్థితి లేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. రాష్ట్రంలోని కామారెడ్డి జిల్లా రాజంపేట మండలంలోని ఆర్గొండకు చెందిన రైతు జంగిటి పెంటయ్య (48) తన పొలంలో బోరు వేయడంతో పాటు, మొక్కజొన్న పంట వేసేందుకు అప్పులు చేశారు. అయితే, పంట దిగుబడి రాకపోవడం, చేసిన రూ.6 లక్షలకు చేరడంతో అవి తీరే మార్గం కనిపించ లేదు. ఈ అప్పులను ఎలా తీర్చాలో తెలియక జీవితంపై విరక్తితో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. అలాగే రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం ఎక్లాసఖాన్‌పేటకు చెందిన రైతు ఒట్టెల కుమార్ (38) వ్యవసాయంతో పాటు నాలుగు పాడి ఆవులను తెచ్చుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఆవులు చనిపోవడంతో చేసిన అప్పులు తీర్చే మార్గం లేక పొలంలో చెట్టుకు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు.



# రహదారి లేదు.. 108 రాదు

## అత్యవసర వైద్యం అందాలంటే ప్రాణాలకు తెగించాల్సిందే

## పురిటి నొప్పులతో గర్భిణుల అవస్థలు

## ప్రాణాలు కాపాడుకోవాలంటే జట్టి కట్టాల్సిందేనా!

**పినపాక, ప్రభాతవార్త, జూన్ 8:** రాష్ట్ర ప్రభుత్వం పేదప్రజలకు విద్యా, వైద్యసేవలు అందించే నేపథ్యంలో వాటికీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ ఇంకా మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు అత్యవసర వైద్యం అందాలంటే సరైన రహదారి సౌకర్యం లేక నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇక్కడ ఎవరికి ఏమైనా వైద్య ఆరోగ్యకేంద్రం వెళ్లాలంటే రహదారి లేక,108 వాహనం రాక వైద్య సేవలు సైతం అందక ప్రాణాలు కాపాడుకోవాలంటే తోటి వాళ్లతో జట్టి కట్టాల్సిందే, ఒకవేళ ప్రమాద స్థాయి తీవ్రంగా ఉంటే ప్రాణాలు గాల్లో కలవాల్సిందే. మండల పరిధిలోని ఆదివాసి వలస గిరిజనులకు ప్రభుత్వం అందించే వైద్య సేవలు దక్కాలంటే సరైన రహదారి వ్యవస్థ అత్యవసరం,వారి నిత్యవసరాల కోసం, జీవనోపాధి కోసం తమ నివాసాల నుండి నిత్యం బయటకు రావాల్సిన పరిస్థితి.ఇలాంటి నేపథ్యంలో వారికి రహదారి సౌకర్యం ప్రభుత్వం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.మండల పరిధిలోని టీ కొత్తగూడెం గ్రామపంచాయతీలో గల ఉమేష్ చంద్ర నగరానికి చెందిన మీడియం జానకి ఆదివారం పురిటి నొప్పులతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు బాదితురాలకు మెరుగైన వైద్య సేవలు అందించే క్రమంలో 108 వాహనం రావడానికి రహదారి సౌకర్యం లేక 108 వాహనం రాలేదు తల్లి,బిడ్డ క్షేమం కోసం తోటి గిరి జనులు ఏకమై గర్భిణీ మహిళలను జట్టి సహాయంతో రోడ్డు సౌకర్యం ఉన్న వరకు తీసుకురావడం జరిగింది.

స్థానిక వైద్యాధికారులు సిబ్బంది గ్రామాల్లో క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందించినప్పటికీ, కొన్ని అత్యవసర సందర్భాలలో తమకు అత్యవసర వైద్య సేవలు అందాలంటే కనీసం రోడ్డు సౌకర్యం అవసరం.ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం అందించాలని ఉమేష్ చంద్ర నగర్ గిరిజనులు కోరుతున్నారు.

రహదారి సౌకర్యం లేకపోతే గర్భిణీ మహిళలు,వృద్ధులు చిన్న పిల్లలకి అత్యవసర వైద్యం అందించడం అంత సులభం కాదని వారు వాపోతున్నారు. వర్షాకాలంలో వరదలు, వానల ప్రభావంతో విష జ్వరాలు అయినా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధులు ప్రబలి వైద్యం అందించాలంటే రహదారి సౌకర్యం ఎంతైనా అవసరం ఉంది.ప్రభుత్వ ఉన్నతాధికారులు దృష్టి సారించి మారుమూల గిరిజన గ్రామాలకు సైతం వైద్య సేవలు అందించే నేపథ్యంలో రహదారి సౌకర్యం వెంటనే కల్పించి తమ ప్రాణాలను కాపాడాలని గిరిజన ప్రజలు కోరుతున్నారు.

# మల్‌రెడ్డి రంగారెడ్డికి అధిష్ఠానం బుజ్జగింపులు

## మంత్రిపదవి రాకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్న మల్‌రెడ్డి

## ఆయన నివాసానికి వెళ్లి చర్చలు జరిపిన పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం

**హైదరాబాద్ (మలక్‌పేట /సైదాబాద్), జూన్ 8, ప్రభాతవార్త:** మంత్రిపదవి ఆశించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి నిరాశ ఎదురుకావడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్న ఆయన ఒక దశలో రాజీనామా చేస్తారన్న పుకార్లు వచ్చాయి. ఆదివారం సాయంత్రం ప్రెస్‌మీట్‌లో వివరాలు వెల్లడిస్తారన్న సమాచారం రావడంతో మలక్‌పేట తిరుమలహిల్స్‌లోని ఆయన నివాసానికి మీడియా సిబ్బంది చేరుకున్నారు. అయితే అసంతృప్తితో ఉన్న మల్‌రెడ్డిని బుజ్జగించడానికిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ మల్‌రెడ్డిరంగారెడ్డి ఇంటికి చేరుకుని చర్చలు జరిపారు. అనంతరం పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ సామాజిక సమతుల్యత పాటిస్తూ మంత్రి పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. మంత్రి వర్గంలో చోటును మల్‌రెడ్డి రంగారెడ్డి ఆశించారని, అయితే సమీకరణల దృష్ట్యా, చాలా కోణాల నుంచి, ఏఐసిసి పెద్దలు ఆలోచించి మూడు మంత్రి పదవులను భర్తీ చేయడం జరిగింద న్నారు. మరో మూడు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నా యన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 40 శాతం జనాభా ఉందని, కేబినెట్‌లో ఈ ప్రాంతానికి చోటు కల్పించాలనే మల్‌రెడ్డి రంగారెడ్డి కోరిక సమంజసమైనదే నన్నారు. భవిష్యత్‌లో ఈ ప్రాంతానికి న్యాయం చేస్తామన్నారు.

**పార్టీకి విధేయుడిగా ఉంటా : మల్‌రెడ్డి రంగారెడ్డి**

నాయకులు, కార్యకర్తల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవాలని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్‌తో కొట్లాడడం జరిగిందని, కార్యకర్తలు లేకుండా పనిచేయలేమని, వారి డిమాండ్ మేరకు అడగడం జరిగిందన్నారు. పార్టీకి ఎల్లప్పుడు విధేయుడిగా ఉంటానని, హైద్రాబాద్, రంగారెడ్డి జిల్లాకు గతంలో ఆరుగురు మంత్రులు ఉండేవారని, అధిష్టానానికి చెప్పడానికి అవకాశం ఇవ్వాలని పిసిసి చీఫ్‌ను కోరడం జరిగిందన్నారు. పార్టీ బాగు కోసమే తాము అడుగుతున్నామని, కొట్లాడి అధికారంలోకి వచ్చాక పార్టీకి నష్టం జరుగుతుందని, తాను చెప్పదలుచుకున్న విషయాన్ని చెప్పడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తాము సమర్థిస్తామన్నారు. మంత్రి పదవికి సామాజిక వర్గమే అడ్డుగా వస్తే, పార్టీ కోసం త్యాగం చేస్తానని అన్నారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నర్సింహారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం దశాబ్దాలుగా శ్రమిస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూత

## అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

## నివాళులర్పించిన సిఎం రేవంత్, మాజీ సిఎం కెసిఆర్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు

## పాడె మోసిన కెటిఆర్, హరీశ్‌రావు

## అంతిమయాత్రకు భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు



ఆదివారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ సిఎం కెసిఆర్

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), జూన్ 8, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత మాగంటి గోపీనాథ్(62) కన్నుమూశారు. ఈనెల 5వ తేదీ గురువారం ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు గచ్చి బౌలిలోని ఎఐజి ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం 5:45 నిముషాలకు ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య సునీత, కుమారుడు వాత్సల్యనాథ్, కుమార్తెలు అక్షర నాగ, దిశిర ఉన్నారు. గోపీనాథ్ పార్థివదేహానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, మాజీమంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాగంటి గోపీనాథ్ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని మహా ప్రస్థానంలో మధ్యాహ్నం మూడుగంటల ప్రాంతంలో ప్రభుత్వ అధికారిక లాంఛ నాల నడుమ మాగంటి పార్థివదేహానికి అంత్య క్రియలు నిర్వహించారు. మాజీ మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావులు గోపీనాథ్ అంతిమ సంస్కార కార్య క్రమాల్లో పాల్గొని స్వయంగా పాడె మోసారు.

**కంట తడిపెట్టిన కెసిఆర్..**

ఎమ్మెల్యే గోపీనాథ్ భౌతికకాయాన్ని చూసి కెసిఆర్ కంటతడిపెట్టారు. బి ఆర్ ఎస్‌కు చెం దిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి మృతివార్త తెలియగానే ఎర్రవల్లి ఫాంహౌస్ నుంచి మాదాపూర్‌లోని మాగంటి నివాసానికి చేరుకుని నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. మాగంటి గోపీనాథ్ మరణం పార్టీకి తీరనిలోటని ఆయన అన్నారు. ఎంతో కష్టపడి రాజ కీయా ల్లో అంచలంచెలుగా ఎదిగిన గోపీనాథ్ సౌమ్యుడుగా ప్రజా నేతగా పేరు సంపాదించారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయ నాయకుడిగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారని కెసిఆర్ గుర్తుచేసుకున్నారు. మాగంటిని కాపాడేందుకు వైద్యులు చేసిన కృషి, పార్టీ తరఫున చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తంచేశారు. మాగంటి మరణంతో శోకతప్తులైన కుటుంబసభ్యులు, మిత్రులు, అభిమానులకు కెసిఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



మాగంటి గోపీనాథ్ అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోసున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీమంత్రి హరీశ్‌రావు

ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

**పార్టీకి తీరనిలోటు: కెటిఆర్**

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. మృదుస్వభావియైన గోపీనాథ్ మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. ఒక మంచి నాయకుడిని కోల్పో యామని, హైదరాబాద్ అభివృద్ధిలో మాగంటి గోపీనాథ్ కీలకపాత్ర పోషిం చారని తెలిపారు. కుటుంబసభ్యుల అభిప్రాయం మేరకు సాయంత్రం 4 గంటలలోపే అత్యక్రియలు నిర్వహించామన్నారు.

**గోపీనాథ్ మృతి దిగ్భ్రాంతికి గురిచేసింది : లోకేష్**

ఎమ్మెల్యే గోపీనాథ్ అకాలమృతి బాధాకరమని, తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆదివారం లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి మాగంటి భౌతికాయానికి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీతోనే మాగంటి గోపీనాథ్ రాజకీయ ప్రస్థానం మొదలైందని, 2014లో టిడిపి తరపున ఎమ్మెల్యేగా గెలు పొందారని గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యేగా వరుసగా మూడుసార్లు విజయం సాధించి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం ఆయన ఎనలేని కృషి చేశారని కొనియాడారు.

# తెలంగాణ సోనాకు దేశవ్యాప్త డిమాండ్

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతులు పండిస్తున్న సోనా రకం వరి ధాన్యం దేశ వ్యాప్తంగా డిమాండ్ పెరుగుతోంది. తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన తెలంగాణ సోనా రకం బియ్యం తక్కువ కాలంలోనే రాష్ట్రంతో పాటు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్రతో సహా వివిధ రాష్ట్రాల్లో విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. అన్ని వర్గాల ప్రజలు ఈ రకం బియ్యం అన్నం తినేందుకు ఇష్టపడుతున్నారు. దీంతో వివిధ మార్కెట్లలో సోనా రకానికి రోజు రోజుకూ ఆదరణ లభిస్తుండటంతో వినియోగదారులకు వాటిని అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో దేశంలోని పలు ప్రాంతాల్లో తెలంగాణ సోనా–ఆర్ఎన్ఆర్ 15048 వరి రకం బియ్యం మార్కెటింగ్ చేసేందుకు పలు సంస్థల ముందుకు వస్తున్నాయి. ఇందులో భాగంగా తెలంగాణ సోనా రకానని మార్కెటింగ్ చేసేందుకు కర్నాటక రాష్ట్రంలోని బళ్లారికి చెందిన ఒక రైస్ ఇండస్ట్రీ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం కూడా కుదుర్చుకుంది. ఈ ఒప్పందం రెండేళ్ల పాటు కొనసాగనుందని వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు వెల్లడించారు.

# పత్తి విత్తనాలకు కొరత

## దర్శనమిస్తున్న నో స్టాక్ బోర్డులు

## బ్లాక్ చేస్తున్న వ్యాపారులు

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** తెలంగాణలో వానాకాలం సాగు సీజను ప్రారంభమైన నేపథ్యంలో పత్తి విత్తనాలకై రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశంతో పత్తి విత్తనాలకు డిమాండ్ పెరిగింది. దీంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పత్తి విత్తనాలు లభ్యం కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అధిక ధరలకు అమ్ముకునేందుకు కొందరు వ్యాపారులు పత్తి విత్తనాలకు కృత్రిమ కొరత సృష్టిస్తూ నో స్టాక్ బోర్డులు పెడుతున్నట్లు చెబుతున్నారు. అయితే ఈ విత్తనాలను బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో విత్తనాల కోసం వెళ్లి రైతులకు లేవంటూ విత్తనాల షాపుల నిర్వాహకులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఈ సీజనులో 60 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందుకు గాను పత్తి విత్తనాలు 1.21 కోట్ల ప్యాకెట్లు అవసరం ఉంటుందని లెక్క కట్టింది. వీటిని రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రైవేటు కంపెనీలకు ప్రభుత్వం స్పష్టం చేసినా క్షేత్ర స్థాయిలో అది అమలు కావడం లేదు. రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో పత్తి విత్తనాలు లేవని చెప్పడంతో రైతులు ఇటీవల ఆందోళనకు దిగారు. ఈ జిల్లాలో పత్తి ఎక్కువగా సాగు చేస్తారు. పలువురు రైతులు దుకాణాలకు వచ్చి ఆర్‌సీహెచ్ 659 రకానికి చెందిన పత్తి విత్తనాలు కావాలని అడగడంతో లేవని నిర్వహకులు చెప్పారు. వివిధ దుకాణాల్లో నో స్టాక్ బోర్డులు కూడా పెట్టడం చూసి కంగుతిన్నారు. వ్రితనాల కోసం మూడు, నాలుగు రోజుల నుండి వస్తున్నా దుకాణాల్లో పత్తి విత్తనాల దొరకడం లేదని వాపోతున్నారు. మరికొన్ని జిల్లాల్లో 475 గ్రాముల పత్తి విత్తన ప్యాకెట్‌ను 864 రూపాయలకు గాను వెయ్యి రూపాయల నుండి 1,300 రూపాయలకు పైబడి అవసరం, అవకాశాన్ని బట్టి అమ్ముతున్నట్లు తెలుస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని కొందరు అక్రమార్జనపరులు మంచి విత్తనాల్లో నాసిరకం కలుపుతూ రైతులకు అంటగడుతున్నారు. ప్రధానంగా నిషేధిత బిటి 3 పత్తి విత్తనాలను కొందరు అక్రమార్కులు రైతులకు అండగడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, నంద్యాలతో పాటు, గుజరాత్, మహారాష్ట్ర, కర్నాటక తదితర రాష్ట్రాల నుండి నకిలీ పత్తి విత్తనాలను కొనుగోలు చేస్తూ వాటిని ప్యాకింగ్‌లు చేసి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో రైతులకు విక్రయిస్తున్నట్లు సమాచారం. కిలో పత్తి విత్తనాలను 2 వేల రూపాయల నుండి 2,500 రూపాయల వరకూ విక్రయిస్తున్నట్లు రైతులు అంటున్నారు.

# జిపిఎస్ ట్రాకింగ్ వ్యవస్థతో దేశవ్యాప్తంగా తగ్గిన వాహనాల చోరీలు

## అనేక ఘటనల్లో గంట నుంచి మూడు గంటల వ్యవధిలోనే పట్టుబడిన దొంగలు



జిపిఎస్ వ్యవస్థ ఉన్న ఉపకరణం

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** పోలీసు గణాంకాలలో చోరీలకు ప్రత్యేక స్థానం వుంది. ప్రతీయేటా పోలీసులు వెల్లడించే వార్షిక నివేదికలో చోరీలదే అగ్రభాగంగా వుండడం తెలిసిందే. అయితే ఈ చోరీలలో మెజారిటీ కేసులు నివారించే వీలున్నా అనేక కారణాల వల్ల ఇది సాధ్యమవడం లేదు. ఇందులో ఇళ్లలో జ రిగే చోరీలు ఒకటి కాగా రెండవది వాహనాల దొంగతనాలు, ఇళ్లలో జరిగే చోరీలను హౌస్ బ్రేకింగ్ (హెచ్‌బి)గా పిలుస్తారు. ఇళ్లకు ధృడమైన తలుపులు, కిటికీల తో పాటు వెంటిలేటర్లు అమర్చడం ద్వారా వీటిని నివారించే వీలుందని పోలీసులు పదే పదే చెబుతున్నా ఈ విషయంలో పోలీసుల చైతన్య కార్యక్రమాలు కొం తమేరకే ఫలితాలిస్తున్నాయి. ఇక రెండవ చోరీల వరకు వస్తే వాహనాల దొంగతనాలు. పోలీసులకు ఏళ్ల తరబడి శిరోభారంగా మారిన వాహనాల చోరీలు ఇటీ వల కాలంలో చాలా వరకు తగ్గాయి. కొత్తగా అందుబాటులోకి వచ్చిన జిపిఎస్ వ్యవస్థ వల్ల వాహనాల చోరీలు చాలా వరకు తగ్గించిందని జాతీయ నేర రికార్డు ల బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) గణాంకాలు చెబుతున్నాయి. ఖరీదైన కార్లతో పాటు ఇతర వాహనాలకు ఇటీవల కాలంలో వాహనదారులు జిపిఎస్‌ను వాడడం బాగా పెరగడం వల్ల వాహనాల దొంగతనాలు తగ్గాయని పోలీసులు చెబుతున్నారు.

ఆయా నగరాలకు చెందిన పోలీసులు వాహనాలకు జిపిఎస్ వ్యవస్థను వాడేందుకు వాహనదారులను ఒప్పించడం వల్లే ఇది సాధ్యమయ్యింది. తక్కువ ధరకు అంటే 1500 రూపాయల నుంచి ఐదారు వేల రూపాయలలోపు జిపిఎస్ వ్యవస్థకు స ంబంధించిన ఉపకరణాలు మార్కెట్లో లభిస్తున్నాయి. వాహనదారులు వీటిని కొని పోలీసుల సూచనల మేరకు తమ వాహనాలలో అమర్చుకుంటే వాహనాల చో రీలను నివారించే వీలుంటుంది. వాహనాలను కొన్నపుడే జిపిఎస్ ఉపకరణాలను కొని వాహనాలకు అమర్చుకుంటే మంచిదని పోలీసు అధికారులు చెబుతున్నారు . అయితే తమ వాహనంలో జిపిఎస్ వ్యవస్థ వున్న విషయాన్ని వాహనదారులు బహిరంగ పరచవద్దని వారు కోరుతున్నారు.

ఇటీవల కాలంలో జిపిఎస్ ఉపకర ణాలు వున్న వాహనాలు చోరీకి గురైన సందర్భాలలో గంట నుంచి మూడు గంటల వ్యవధిలోనే అవి ఎక్కడ , ఏ పొజిషన్‌లో వున్నాయో...? పోలీసులు కనుగొంటున్నారు. జిపిఎస్ ఉపకరణాలు ట్రాకర్ శాటిలైట్ సిగ్నల్స్ సాయంతో అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా చోరీ అయిన వాహనం ఎక్కడ వున్నా కచ్చితంగా గుర్తించే వీలుంటుందని పోలీసులు చెబుతున్నారు. జిపిఎస్ ఉపకరణాలను బయటకు కనిపించకుండా బిగించి, బ్యాటరీకి అనుసంధానిస్తారు. వీటిని తమ సెల్‌ఫోన్‌లలో గల సిం కార్డులకు రీఛార్జి చేసుకోవాల్సి వుంటుంది. ఇక జిపిఎస్‌కు సంబంధించిన సమాచారం మొబైల్ యాప్, వెబ్ ప్లాట్ ఫాంల ద్వారా వాహనదా రులకు సమాచారం అందుతుంది.

ఇక జిపిఎస్ అమర్చిన వాహనం దొంగతనానికి గురైతే కచ్చితమైన స్థానాన్ని ప్రత్యక్షంగా (రియల్ టైంలో) చూపిస్తుందని పోలీ సులు అంటున్నారు. పార్కింగ్ చేసిన ప్రాంతం నుంచి కదిలిస్తే వాహనదారుడి ఫోన్‌కు వార్నింగ్ వస్తుంది. అనంతరం చోరీకి గురైన వాహనం ఏ దిక్కున వెళ్లిం ది...? కూడా చెబుతుంది. ఇక ఇటీవల కాలంలో అందుబాటులోకి వచ్చిన అధునాతన జిపిఎస్ ఉపకరణాలతో చోరీకి గురైన వాహనాలను వాటి యజమానుల ను ఆపివేసే సౌకర్యం కూడా వుంది. జిపిఎస్ అమర్చిన వాహనాలు చోరీకి గురైతే వాటి యజమానులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాటు తమ వద్ద జిపిఎస్ ట్రాకర్ వల్ల అందిన సమాచారాన్ని చెప్పాలి. దీనివల్ల పోలీసులు చోరీకి గురైన వాహనం ఎక్కడ వుందనేది తెలుసుకుని అక్కడి పోలీసులను అప్రమ త్తం చేసి, వాహనంతో పాటు నేరగాళ్లను కూడా వెంటనే పట్టుకునేందుకు వీలుంటుంది.

కొన్నేళ్లుగా పోలీసు గస్తీ వాహనాలకు జిపిఎస్ వ్యవస్థను అందుబాటులో తేవడం వల్ల పోలీసులు సరిగ్గా డ్యూటీ చేస్తున్నారా...? లేదా మరేదైనా ప్రాంతంలో షికార్లు చేస్తున్నారా...? అనేది కంట్రోల్ రూం సిబ్బంది తెలుసుకుంటున్నా రు. వాహనాలకు జిపిఎస్ అందుబాటులో వుండడం అనేది చాలా కాలంగా వున్నా గడచిన రెండేళ్ల కాలంలో వీటి వాడకం ఎక్కువగా వుంది. దీనివల్ల దేశ రాజ ధాని ఢిల్లీతో పాటు హైదరాబాద్, ముంబాయి, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా విజయవాడ, వైజాగ్ సహా పలు నగరాలలో వాహనాల చోరీలు చాలా వరకు తగ్గా యని ఎన్‌సిఆర్‌బి గణాంకాలు చెబుతున్నాయి.

# గ్రేటర్ పరిధిలో ఎస్టీ బాలబాలికల హాస్టళ్లు మంజూరు చేయాలి

## సిఎంకు లేఖ ద్వారా ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాలేజీలలో చదివే ఎస్టీ బాలుర కోసం, బాలికల కోసం ప్రత్యేక హాస్టల్స్‌ను మంజూరు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయన తెలంగాణ ముఖ్యమంత్రికి ఒక లేఖ వ్రాశారు. గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలో ఎస్టీ విద్యార్థులకు హాస్టళ్లు కేవలం 25 లోపు మాత్రమే ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. హాస్టళ్లు తక్కువ ఉండటం వల్ల ఎస్టీ విద్యార్థులకు అవి సరిపోక, ప్రైవేట్ హాస్టల్స్‌లో ఉండే ఆర్థిక స్థోమత లేక మధ్యలోనే చదువును ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థులు ఇప్పుడిప్పుడే ఉన్నత విద్యను అభ్యసించటానికి ముందుకు వస్తున్నారు కాబట్టి, వారికి చదువుకునే అవకాశాలు కల్పించి, వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. కాలేజీ కోర్సులు చదివే ఎస్టీ అమ్మాయిలకు హైదరాబాద్‌లో 5, రంగారెడ్డిలో 4, మేడ్చల్‌లో 4 కాలేజీ హాస్టల్స్ మంజూరు చేయాలని, అదేవిధంగా ఎస్టీ అబ్బాయిలకు కూడా హైదరాబాద్‌లో 5, రంగారెడ్డిలో 4, మేడ్చల్‌లో 4 హాస్టల్స్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.




# భారత్, ఇంగ్లండ్ టెస్టుల్లో... అత్యధిక రన్స్ చేసిన ప్లేయర్లు

## టీమిండియా నుండి సచిన్, గవాస్కర్, కోహ్లీ

**న్యూఢిల్లీ:** టెస్ట్ సిరీస్ నిమిత్తం ఇంగ్లాండ్ పర్యటనకు టీమిండియా తరలివెళ్లింది. ఈ పర్యటనలో టీమ్ఇండియా ఆతిథ్య ఇంగ్లాండ్‌తో 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుంది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలో భారత్ బరిలోకి దిగనుంది. ఇక ఈ సిరీస్ జూన్ 20 నుంచి ప్రారంభం కానుంది. ఈ క్రమంలో భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఇప్పటి వరకు జరిగిన టెస్టు మ్యాచ్‌ల్లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్లలో టీమిండియా నుండి సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ ఉన్నారు. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగిన టెస్టు మ్యాచ్‌ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడి రికార్డు జోరూట్ పేరిట ఉంది. ఇప్పటి వరకు జోరూట్ భారత్ పై 30 టెస్టులు ఆడాడు. 55 ఇన్నింగ్స్‌ల్లో 58.08 సగటుతో 2846 పరుగులు చేశాడు. ఇందులో 10 శతకాలు, 11 అర్థశతకాలు ఉన్నాయి. ఈ జాబితాలో భారత దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ రెండో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్ పై సచిన్ 32 టెస్టులు ఆడాడు. 51.73 సగటుతో 2535 పరుగులు చేశాడు. ఇందులో 7 సెంచరీలు, 13 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే టీమిండియా స్టార్ సునీల్ గవాస్కర్ మూడో స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్ గవాస్కర్ 38 టెస్టులు ఆడాడు. 38.20 సగటుతో 2483 పరుగులు చేశాడు. ఇందులో 4 శతకాలు, 16 అర్థశతకాలు ఉన్నాయి. అలాగే ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ అలిస్టర్ కుక్ నాలుగో స్థానంలో నిలిచాడు. కుక్ భారత్ పై 30 టెస్టులు ఆడాడు. 54 ఇన్నింగ్స్‌ల్లో 47.66 సగటుతో 2431 పరుగులు చేశాడు. ఇందులో 7 శతకాలు, 9 అర్థశతకాలు ఉన్నాయి. ఇక ఈ జాబితాలో విరాట్ కోహ్లీ ఐదో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్ పై కోహ్లీ 28 టెస్టులు ఆడాడు. 42.36 సగటుతో 1991 పరుగులు చేశాడు. ఇందులో 5 శతకాలు, 9 అర్థశతకాలు ఉన్నాయి.

# ఫ్రెంచ్ ఓపెన్‌లో మహిళల డబుల్స్ విజేత ఎర్రానీ-పయోలిని

**న్యూఢిల్లీ:** గత కొన్ని సంవత్సరాలుగా, ఆల్ ఇటాలియన్ జత సారా ఎర్రానీ-జాస్మిన్ పావోలిని హోలాజిక్ డబ్ల్యూటిఏ టూర్‌లో డబుల్స్‌లో అత్యధిక వియాలు సాధించిన జట్లలో ఒకటిగా నిలిచాయి. ఆదివారం, వారు చివరికి వారి ఖాతాలో గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను జోడించారు.

ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్-2025, మహిళల డబుల్స్‌లో ఈ ఇటాలియన్ జంట విజేతగా నిలిచింది. రెండవ సీడ్ ఇటాలియన్ ద్వయం సారా ఎర్రానీ-జాస్మిన్ పావోలిని మహిళల డబుల్స్ కిరీటాన్ని గెలుచుకున్నారు. అదివారం సాయంత్రం జరిగిన ఫైనల్‌లో




2025 రోలాండ్ గారోస్ చివరి మహిళల మ్యాచ్‌లో, నంబర్ 2 సీడ్స్ ఎర్రానీ మరియు పావోలిని కజకిస్తాన్‌కు చెందిన అన్‌సీడెడ్ అన్నా డానిలినాను ఓడించారు. అలాగే అలెగ్జాండ్రా క్రునిక్ ఫ్రెంచ్ ఓపెన్ మహిళల డబుల్స్ టైటిల్‌ను సెర్బియాకు చెందిన 6-4, 2-6, 6-1 తేడాతో కైవసం చేసుకుంది. 2012లో ఎర్రానీ రాబర్టా విన్సీతో జతకట్టిన తర్వాత రోలాండ్ గారోస్ మహిళల డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్న తొలి ఇటాలియన్లుగా నిలిచి, డానిలినా మరియు క్రునిక్‌లను మరో ఓటమి పాలు చేయడానికి 2 గంటల 15 నిమిషాలు పట్టింది.

ఇటాలియన్ ఓపెన్ 2025 సింగిల్స్ టైటిల్ గెలుచుకున్న తర్వాత, జాస్మిన్ పావోలినీ ఫ్రెంచ్ ఓపెన్ 2025 లో నాల్గవ సీడ్‌గా ఉంది. కాగా మాజీ జూగితి డబుల్స్ ప్రపంచ నంబర్ 1 ఎర్రానీ ఇప్పుడు మహిళల డబుల్స్‌లో ఆరు గ్రాండ్ స్లామ్ టైటిళ్లను గెలుచుకుంది మరియు ఇది ఒక దశాబ్దంలో ఆమెకు మొదటిది.

ఆమె మరియు ఆమె స్వదేశీయురాలు విన్సీ 2012 మరియు 2014 మధ్య ఒక లెజెండరీ జట్టు, వారు మహిళల డబుల్స్‌లో కెరీర్ గ్రాండ్ స్లామ్‌ను పూర్తి చేశారు.

## హాకీ ప్రో లీగ్‌లో నెదర్లాండ్స్

# ఘన విజయం

## భారత్ 1-2 తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** పురుషుల హాకీ ప్రో లీగ్‌లో భారత్‌కు చెందిన హర్మన్‌ప్రీత్ అండ్ కో ప్రపంచ నంబర్1 జట్టు నెదర్లాండ్స్‌తో పోరాడి ఓడిపోయింది. నెదర్లాండ్స్‌లో జరిగిన ప్రో లీగ్ యూరోపియన్ లెగ్ తొలి మ్యాచ్‌లో భారత పురుషుల హాకీ జట్టు ఒలింపిక్ ఛాంపియన్స్ నెదర్లాండ్స్ చేతిలో 1-2 తేడాతో ఓడిపోయింది. చివరి విజిల్‌కు రెండు నిమిషాల ముందు వాన్ డామ్ థిజ్స్ (58వ నిమిషం) ద్వారా నెదర్లాండ్స్ విజయ గోల్ కొట్టింది, అతను 25వ నిమిషంలో స్కోరును సమం చేసే గోల్ కూడా చేశాడు. మ్యాచ్‌లో తొలి పెనాల్టీ కార్నర్‌ను భారత్ జట్టు




కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ 19వ నిమిషంలో గోల్‌గా మలిచి భారత్‌కు ఆధిక్యాన్ని అందించాడు. నెదర్లాండ్స్ అధిక ఒత్తిడి ఉన్నప్పటికీ, భారత్ బలమైన నోట్‌తో మ్యాచ్‌ను ప్రారంభించి స్పుటమైన పాస్‌తో ఆ ది . ఎ ్ త ్ య ం చెలాయించింది. దిల్‌ప్రీత్ సింగ్ రివర్స్ హిట్‌ను డచ్ గోల్ కీపర్ మోరిట్స్ విస్సర్ చాలా దగ్గరగా కొట్టేడు. మరో ఎండ్‌లో, మొదటి క్వార్టర్ చివరిలో థియరీ బ్రింక్‌మాన్ వత్తిడి తెచ్చినా భారత్ దాన్ని అడ్డుకుని నిలిచింది. రెండవ క్వార్టర్‌లో నెదర్లాండ్స్ లక్ష ్యంతో ముందుకు వచ్చింది, 17వ నిమిషంలో స్టీజ్న్ వాన్ హీజినింగెన్ సూరజ్ కర్కేరాను పరీక్షి ంచగా, భారత గోల్‌కీపర్ ఆ ప్రయత్నాన్ని అడ్డుకోలేక పోయాడు. దిల్‌ప్రీత్ సర్కిల్ లోపల స్టిక్ ఛాలెంజ్ ద్వారా ఆటంకం కలిగించడంతో భారత్ పెనాల్టీ కార్నర్‌ను అందుకున్నాడు. రెండవ క్వార్టర్‌లో 25వ నిమిషంలో థిజ్స్ వాన్ డామ్ గోల్ చేయడంతో ఆతిథ్య జట్టు గోల్ సాధించగలిగింది. మూడవ క్వార్టర్ తర్వాత స్కోర్లు 1-1తో ఉన్నాయి. చివరి క్వార్టర్‌లో నెదర్లాండ్స్ ఎక్కువ భాగం గోల్‌ను స్వాధీనం చేసుకుంది. ఆతిథ్య జట్టు దానిని లెక్కించింది. 58వ నిమిషంలో థిజ్స్ వాన్ డామ్ మళ్ళీ గోల్ చేశాడు.నియంత్రణ కోసం తెలివిగల మొదటి టచ్‌తో, అతను భయంకరమైన స్ట్రైక్‌తో నెదర్లాండ్స్‌కు విజయాన్ని నిర్ధారించాడు.




## తైవాన్ అథ్లెటిక్స్ ఓపెన్..

# రోహిత్, విద్యా, పూజ, కృష్ణకు స్వర్ణం

## యశస్, ట్వింకిల్‌కు రజతం.. భారత్ ఖాతాలో 10వ బంగారు పతకం

**న్యూఢిల్లీ:** తైవాన్ అథ్లెటిక్స్ ఓపెన్ 2025లో భారత్ ఖాతాలో 10వ బంగారు పతకం చేరింది. రెండో రోజు అదివారం వివిధ విభాగాల్లో జరిగిన పోటీల్లో భారత్ అథ్లెట్లకు 4 బంగారు పతకాలు, రెండు రజత పతకాలు దక్కాయి. దీంతో భారత్ ఖాతాలో పతకాల సంఖ్య 12కు చేరింది. భారత్ అథ్లెట్లు రోహిత్ యాదవ్, విధ్యా రామరాజ్, పూజా, కృష్ణ కుమార్‌లు స్వర్ణ పతకాలు సాధించగా, యశస్ పలాక్ష, ట్వింకిల్‌చౌదరికి రజతాలు దక్కించుకున్నారు. తైవాన్ అథ్లెటిక్స్ ఓపెన్ 2025లో భారతదేశం యొక్క అద్భుతమైన పరుగు కొనసాగింది. ఈ ఈవెంట్ రెండవ రోజు పురుషుల జావెలిన్ త్రోలో రోహిత్ యాదవ్ స్వర్ణం సాధించాడు. రెండుసార్లు జాతీయ ఛాంపియన్ అయిన రోహిత్ 71.46 త్రోతో బలంగా ప్రారంభించాడు, ఇది మొదటి రౌండ్ తర్వాత అతన్ని రెండవ స్థానానికి చేర్చింది. 24 ఏళ్ల అతను తన రెండవ ప్రయత్నంలో 74.25 మీటర్లు విసిరి అగ్రస్థానానికి చేరుకున్నాడు. మరియు చివరి ప్రయత్నంలో 74.42 మీటర్లు విసిరి బంగారు పతకాన్ని సాధించాడు. ఇది రోహిత్ వ్యక్తిగత అత్యుత్తమ రికార్డు 83.40 మీటర్లకు తక్కువగా ఉన్నప్పటికీ, ఈ రెండు రోజుల అథ్లెటిక్స్ మీట్‌లో భారతదేశం తరపున ఏడవ బంగారు పతకాన్ని సాధించడానికి సరిపోయింది. అలాగే మహిళల 400 మీటర్ల హర్డిల్స్‌లో, విథ్యా రామ్‌రాజ్ 56:53 సమయంతో అత్యున్నత స్థానాన్ని సంపాదించి, రెండు అథ్లెటిక్స్ మీట్‌లో భారతదేశం యొక్క బంగారు పతకాల సంఖ్యను ఎనిమిదికి చేర్చింది. ఇంతలో, యశస్ పలాక్ష 400 మీటర్ల పురుషుల హర్డిల్స్‌లో రజతం గెలుచుకున్నాడు. ఇక మహిళల 800 మీటర్ల ఈవెంట్‌లో కూడా భారతదేశం ఆధిపత్యం చెలాయించింది, పూజ (2:02.79 సెకన్లు ఛాంపియన్‌షిప్ రికార్డ్) మరియు ట్వింకిల్ చౌదరి (2:06.96 సెకన్లు) వరుసగా స్వర్ణం మరియు రజతం గెలుచుకున్నారు. 1500 మీటర్ల ఈవెంట్ గెలిచిన తర్వాత పూజకు ఈ టోర్నమెంట్‌లో ఇది రెండవ స్వర్ణం కావడం విశేషం. కాగా పురుషుల 800 మీటర్ల పరుగులో కృష్ణ కుమార్ 1:48.46 సెకన్ల సమయంతో భారతదేశం తరపున 10వ బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు, ఇది ఛాంపియన్‌షిప్ రికార్డు. అదే ఈవెంట్‌లో, జాతీయ రికార్డు హోల్డర్ మహమ్మద్ అఫ్సల్ ఫైనల్‌కు చేరుకున్నాడు.

# మహిళల వన్డే.. ఇంగ్లండ్‌దే సిరీస్

## వెస్టిండీస్ 3-0తో వైట్‌వాష్

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్, వెస్టిండీస్ మధ్య జరిగిన 3వ మహిళల వన్డేలో ఆతిథ్య జట్టు సిరీస్‌ను పూర్తిగా కైవసం చేసుకుంది. నాట్ స్కైవర్‌బ్రంట్ అజేయ అర్ధ సెంచరీ, సారా గ్లెన్ కీలకమైన మూడు వికెట్ల ప్రదర్శనతో ఇంగ్లాండ్‌లోని టౌంటన్‌లో జరిగిన మూడవ మరియు చివరి మహిళల వన్డే అంతర్జాతీయ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 9 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించింది. ఈ విజయంతో ఆతిథ్య జట్టు 3-0తో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది, వర్షంతో ఆటంకం ఏర్పడి ఆటను 21 ఓవర్లకు మ్యాచ్ సమయాన్ని తగ్గించింది. ఇంగ్లాండ్ 1 వికెట్‌కు 109 (స్కైవర్‌బ్రంట్ 57) వెస్టిండీస్ ను 8 వికెట్లకు 106 (జోసెఫ్ 34, గ్లెన్ 321, ఆర్లాట్ 215) తొమ్మిది వికెట్ల తేడాతో డక్వర్త్ లూయిస్ పద్ధతి ఓడించింది. వర్షం కారణంగా ఐదు గంటల పాటు ఆట ఆగిపోయిన తర్వాత తిరిగి ప్రారంభమైంది. వెస్టిండీస్ 12.3 ఓవర్లలో 3 వికెట్లకు 43 పరుగులు చేసి మ్యాచ్‌ను 21 ఓవర్లకు కుదించింది. కియానా జోసెఫ్ 34 పరుగులతో అత్యధిక స్కోరు సాధించగా, ఆలియా అల్లీన్ 18 బంతుల్లో 27 పరుగులు చేయడంతో వెస్టిండీస్ ఇన్నింగ్స్ ముగిసే సమయానికి 8 వికెట్లకు 106 పరుగులు చేసింది. ఎమ్ ఆర్లాట్ తొలి దశలోనే బ్యాటింగ్ ప్రారంభించిన తర్వాత, వెస్టిండీస్ స్కోరును అడ్డుకునేందుకు పునఃప్రారంభమైన తర్వాత గ్లెన్ మూడు వికెట్లు తీశాడు. ఇంగ్లాండ్ టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకుంది. రెండవ బంతికే యువ క్రీడాకారిణి రియాలియానా గ్రిమ్మండ్‌ను కేట్ క్రాస్ అవుట్ చేయడంతో ఇంగ్లాండ్‌కు ఇది మంచి ఆరంభమైంది. రెండు ఓవర్లలో సీమర్ ఆర్లాట్ వేసిన రెండు వికెట్లు వెస్టిండీస్ జట్టును ఇబ్బంది పెట్టాయి. వెస్టిండీస్ స్టాండ్ఇన్ కెప్టెన్ 35 బంతుల్లో 18 పరుగులు చేసి నెమ్మదిగా స్టంప్ చేయబడ్డాడు. తదుపరి ఓవర్‌ను గ్లెన్ షబికా గజ్నాబి బౌలింగ్ చేశాడు మరియు ఆలిస్ దేవిడ్సన్‌రిచర్డ్స్ మిడ్‌ఆఫ్‌లో గాలి నుండి పదునైన ఒంటిచేత్తో క్యాచ్‌ను లారెన్ ఫైలర్ బౌలింగ్‌లో జానిలియా గ్లాస్గోను తొలగించాడు. గ్లెన్ బౌలింగ్‌లో డీప్ మిడ్‌వికెట్‌కు బౌలింగ్ వేయడానికి ముందు ఆమె తన స్కోరుకు మరో 13 పరుగులు జోడించింది, కానీ ఫైలర్ బౌలింగ్‌లో వరుసగా ఐదు ఫోర్లు కొట్టి, చివరి బంతిని పాయింట్ వద్ద డంక్లీకి క్యాచ్ ఇచ్చిర ఆలియా అల్లీన్ గ్లెన్‌కు మూడో క్యాచ్ ఇచ్చింది.

# వాణిజ్యం

# ఎన్ఆర్ఐలకు పెట్టుబడుల అలర్ట్..

**ముంబై, జూన్ 8:** ఒక ఎన్ఆర్ఐగా మీరు ఒక దేశంలో సంపాదిస్తూ ఉండవచ్చు. అలాగే మరో దేశంలో కుటుంబ సంబంధాలను కలిగి ఉండవచ్చు. అయితే ఇలాంటి వారు ఇప్పటికీ భారత దేశంలో పెట్టుబడులు లేదా ఆస్తిని కొనసాగించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఆర్థిక ఆసక్తులు సరిహద్దులు దాటుతున్నందున ప్రస్తుత రోజుల్లో అనువైన, సమర్థవంతమైన పెట్టుబడి వ్యూహాన్ని కలిగి ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. పెట్టుబడి ప్రణాళికను రూపొందించేటప్పుడు ప్రపంచ దృక్పథాన్ని అవలంబిస్తున్నారు. యొక్క అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రం) వద్ద భారతదేశంకేంద్రీకృత ఏఐఎఫ్‌లు వంటి విస్తృత శ్రేణి పెట్టుబడి ఎంపికలను ఎంచుకుంటున్నారు. ఈ తరహా చర్యలు ప్రపంచ పెట్టుబడిని సులభతరం చేయడమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న కుటుంబ సభ్యులతో ఎన్ఆర్ఐల కోసం మెరుగైన పన్ను నిర్వహణ, నిధులను సులభంగా స్వదేశానికి తరలించడంతో దీర్ఘకాలిక ఎస్టేట్ ప్రణాళికకు మద్దతు ఇస్తాయి. కరెన్సీ అనేది చాలా మంది పెట్టుబడిదారులు పట్టించుకోని మరో ముఖ్యమైన అంశం. రియల్ ఎస్టేట్, బంగారం, స్థిర ఆదాయం, యూఎస్ ఈక్విటీలకు మించి ఎన్ఆర్ఐలు తమ పెట్టుబడులను మరింతగా వైవిధ్యపరుస్తున్నారు. హెడ్జ్ ఫండ్స్, ప్రైవేట్ ఈక్విటీ, ఆర్ఈఐటీలు, ప్రైవేట్ క్రెడిట్‌లపై ఇటీవల పెట్టుబడిదారుల ఆసక్తి పెరుగుతోంది. యూఎస్ ఎల్లప్పుడూ ప్రాధాన్యత కలిగిన కరెన్సీగా ఉంటుంది. అలాగే ఈక్విటీ మార్కెట్ స్థిరంగా ఉన్నప్ప టికీ ఎన్ఆర్ఐలు ప్రత్యామ్నాయాల కోసం చూస్తున్నారు.





చాలా మంది ఎన్ఆర్ఐలు తమ సంపదలో ఎక్కువ భాగాన్ని ఒకే మార్కెట్‌తో తరచుగా భారతదేశంతో ముడిపెట్టి పెట్టుబడి పెడుతున్నారు. భారతదేశం బలమైన వృద్ధి అవకాశాలను అందిస్తున్నప్పటికీ భౌగోళిక ప్రాంతాలలో వైవిధ్యం చూపడం వల్ల ప్రమాదాన్ని తగ్గించి, రాబడిని పెంచుతుందని పెట్టుబడిదారులు అంచనా వేస్తున్నారు. ఉదాహరణకు యూఎస్ టెక్నాలజీ కంపెనీలు మరియు యూరోపియన్ డివిడెండ్‌చెల్లించే స్టాక్‌లకు ఎక్స్‌పోజర్‌తో భారతీయ ఈక్విటీలను కలపడం వల్ల వృద్ధి, స్థిరత్వం రెండూ లభిస్తాయని ఎన్ఆర్ఐలు ఆలోచిస్తున్నారు. యూరప్‌లో నియంత్రించబడే యూసీఐటీఎస్ నిధులు లేదా గిఫ్ట్ సిటీ (భారతదేశం మీరు యూఎస్ డాలర్లలో సంపాదిస్తూ భారతరూపాయిలలో పెట్టుబడి పెడితే, మీ రాబడి కరెన్సీ కదలికల ద్వారా స్వయం చాలకంగా ప్రభావితమవుతుంది. అందువల్ల యూఎస్‌డీ, ఐఎన్ఆర్, జీబీపీ, ఈయూఆర్ వంటి బహుళ కరెన్సీలలో పెట్టుబడులను కలిగి ఉండటం వల్ల రిస్క్‌ను తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. సాంప్రదాయ

**న్యూఢిల్లీ, జూన్ 8:** పోస్టల్ పిన్‌కోడ్‌లో కీలక మార్పులు జరగనుంది. మీరు చివర్లో మీ చిరునామా ఇచ్చినప్పుడు పిన్ కోడ్ వల్ల ఉపయోగం ఏమిటో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? పిన్‌కోడ్ అనేది భారతదేశంలోని ఒక ప్రాంతాన్ని లేదా ప్రదేశాన్ని గుర్తించడానికి పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన 6 అంకెల సంఖ్య. ఇది ఏ కొరియర్ వ్యక్తిని మీ చిరునామాకు ఖచ్చితంగా మళ్లించదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, భారత పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఒక కొత్త అడ్రస్సింగ్ సిస్టమ్‌ను విడుదల చేసింది. దీనికి డిజిపిన్ అని పేరు పెట్టారు.

ప్రదేశానికైనా ఖచ్చితమైన డిజిటల్ గుర్తింపు లేదా ఐడిని అందించడం. ఈ కోడ్ ఏదైనా ప్రదేశం అక్షాంశం, రేఖాంశంపై ఆధారపడి ఉంటుంది. ఈ వ్యవస్థ సహాయంతో ఏదైనా వీధి లేదా గ్రామం ఖచ్చితమైన చిరునామాను సులభంగా కనుగొనవచ్చు. ఇప్పుడు ఏ కొరియర్ లేదా ఏ వ్యక్తికి మీ చిరునామాను చేరుకోవడంలో ఎటువంటి సమస్య ఉండదు. డిజిపిన్, పిన్‌కోడ్ రెండూ చిరునామాలను గుర్తించడానికి ఉపయోగించినప్పటికీ, వాటి పని విధానం పూర్తిగా భిన్నంగా ఉంటుంది. పిన్‌కోడ్ అనేది చాలా పెద్ద

# పోస్టల్ శాఖలో కొత్తగా డిజిపిన్ వ్యవస్థ

దీని ఉద్దేశ్యం దేశంలోని ఏ మూల ఖచ్చితమైన చిరునామాను డిజిటల్ రూపంలో అందించడం. ఈ కొత్త వ్యవస్థ అంటే ఏమిటి? మీరు మీ డిజిపిన్‌ను ఎలా కనుగొనవచ్చో తెలుసుకుందాం. డిజిపిన్ అనేది ఐఐటీ హైదరాబాద్, ఇస్రో సహకారంతో పోస్టల్ శాఖ అభివృద్ధి చేసిన కొత్త డిజిటల్ అడ్రస్ సిస్టమ్. ఈ వ్యవస్థ ఉద్దేశ్యం భారతదేశంలోని ఏ ప్రదేశానికైనా లేదా




ప్రాంతాన్ని గుర్తించే 6 అంకెల సంఖ్య. డిజిపిన్ అనేది భారతదేశంలోని ఏదైనా ప్రదేశం ఖచ్చితమైన స్థానాన్ని గుర్తించడంలో సహాయపడే డిజిటల్ స్థాన వ్యవస్థ. పిన్‌కోడ్ 6 అంకెలతో కూడినట్లే, డిజిపిన్ అనేది 10 అక్షరాల ప్రత్యేక కోడ్. ఈ వ్యవస్థలో మొత్తం దేశం 4/4 మీటర్ల గ్రిడ్‌గా విభజించారు. దీని తరువాత, ప్రతి భాగానికి 10 అక్షరాల ప్రత్యేక కోడ్ అందిస్తారు. మొత్తంమీద డిజిపిన్ మరింత ఖచ్చితమైన స్థానాన్ని ఇస్తుంది.

**ముంబై, జూన్ 8:** ఇటీవల ఐపీఓలకు వెళ్లే కంపెనీల సంఖ్య కొద్దిగా మందగించింది. ఈ నేపథ్యంలో ఆరు సంస్థలు రూ.20,000 కోట్ల వరకు సమీకరించడానికి అనుమతించిన తర్వాత ఐపీఓ మార్కెట్‌కు మార్కెట్ నియంత్రణ సంస్థ నుంచి బూస్టర్ డోస్ లభించింది. ఇందులో హెచ్‌డీబీ ఫైనాన్షియల్ (రూ.12,500 కోట్లు), డోర్ఫ్ కేటల్

# ఐపిఒల బాటపడుతున్న కంపెనీలు

కెమ్స్ (రూ. 5,000 కోట్లు), విక్రమ్ సోలార్ (రూ.1,500 కోట్లు)తో పాటు మరో మూడు కంపెనీలు ఉన్నాయి. ఈ అనుమతులతో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) నుంచి అనుమతి పొందిన 72 కంపెనీల ఐపీఓల నిధుల సమీకరణ రూ.1.4 లక్షల కోట్లకు చేరుకుందని ఇటీవల వెల్లడైన డేటా ప్రకారం తెలుస్తోంది. అలాగే మరో 68 కంపెనీలు రూ.95,000 కోట్ల వరకు సేకరించడానికి సెబి ఆమోదం కోసం వేచి ఉన్నాయి. మొత్తం మీద 140 సంస్థలు రూ. 2.35 లక్షల కోట్ల వరకు సేకరించవచ్చు. మార్చి, ఏప్రిల్ నెలల్లో కొంత ప్రశాంతత కనిపించిన తర్వాత మే నెలలో ఐపిఒ కార్యకలాపాలు కొంత ఊపందుకున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. దీనివల్ల కంపెనీలు మరిన్ని ఇష్యూలతో ముందుకు రావడానికి విశ్వాసం కలిగిందని స్పష్టం చేస్తున్నారు. ఇటీవల జాబితాలో కొన్ని ప్రముఖ కంపెనీలు ఉండడం విశేషం.

ఏథర్ ఎనర్జీ, ఏజిస్ వోపాక్ టెర్మినల్స్, స్కాస్ బెంగళూరు, స్కోడా ట్యూబ్స్ వంటి కంపెనీలు ఇష్యూ సైజులను 1530 శాతం తగ్గించుకున్నాయి. అయితే ఆయా కంపెనీ లిస్టింగ్ లాభాలు కూడా అద్భుతంగా లేవు. ఉదాహరణకు ఏథర్ ఎనర్జీ లిస్టింగ్‌లో 2.18 శాతం ఎక్కువగా లిస్టింగ్ చేయగా, ఏజిస్ వోపాక్, స్కాస్ బెంగళూరు రెండూ 6 శాతం తగ్గింపుతో లిస్టింగ్ చేశాయి. స్కోడా ట్యూబ్స్ ఫ్లాట్‌గా లిస్టింగ్ చేసింది. అలాగే వీటి పనితీరు 2025 ఆర్థిక సంవత్సరంలో లో కనిపించిన 30 శాతం బేసి లిస్టింగ్ లాభాలకు చాలా దూరంగా ఉంది. మార్కెట్‌ను స్థిరీకరించడంతో పాటు దేశీయ, విదేశీ పెట్టుబడిదారుల




నుంచి వచ్చే పెట్టుబడులను గ్రహించడంలో ఐపీఓ సరఫరా ముఖ్యమైన పాత్ర పోషించిందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవల కాలంలో పేలవమైన పనితీరును దృష్టిలో ఉంచుకుని మార్కెట్‌కు ఏదో ఒక రకమైన ఉత్ప్రేరకం అవసరమని వివరిస్తున్నారు. ముఖ్యంగా పెట్టుబడిదారులలో పెట్టుబడులపై ఉత్సాహం కొరవడిందని, చాలా ఐపీఓల్లో పెట్టుబడి కూడా లివరేజ్ ద్వారా జరుగుతుంది కాబట్టి ఖర్చు ప్రయోజనం పెట్టుబడిదారుడిలోనే ఉండాలని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# ఇండస్ ఇండ్ బ్యాంకులో అన్ని సేవలకు ఒకే యాప్..

**న్యూఢిల్లీ, జూన్ 8:** ఇండస్ఇండ్ బ్యాంక్ తన అధునాతన ఆర్థిక యాప్ ఇండీని మరింతగా విస్తరించుకుంటోంది. 1.5 కోట్ల మందికి పైగా ఉన్న రిటైల్ బ్యాంకింగ్ కస్టమర్లందరికీ ఈ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ యాప్ ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. సేవింగ్స్ అకౌంట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రుణాలు, క్రెడిట్ కార్డులు, మ్యూచువల్ ఫండ్స్ సహా అనేక సేవలను ఒకే డిజిట్ వేదికగా అందిస్తోంది. ఈ యాప్ ఇప్పటికే గణనీయమైన పురోగతిని సాధించింది.




1.4 మిలియన్లకు పైగా కొత్త ఖాతాలు తెరవబడ్డాయి. 50శాతం నెలవారీ యాక్టివ్ యూజర్ రేటు - పరిశ్రమ బెంచ్ మార్క్ 40శాతం కంటే చాలా ఎక్కువగా ఉంది. ఈ యాప్ నంబర్‌లెస్ డెబిట్ కార్డ్, వర్చువల్ సింగిల్‌యూజ్ కార్డ్, డైనమిక్ ఏటీఎం పిన్‌లు వంటి వినూత్న ఫీచర్లను అందిస్తుంది. ఈ యాప్ ద్వారా డిజిటల్, బ్రాంచ్‌రహిత ఆన్‌బోర్డింగ్ ప్రక్రియ ద్వారా రోజువారీ బ్యాంకింగ్ లావాదేవీలు సులభతరం చేసేలా ఉంది. ఈ సందర్భంగా ఇండస్ఇండ్ బ్యాంక్ డిజిటల్ బ్యాంకింగ్, స్ట్రాటజీ హెడ్ చారు సచ్‌దేవా మాథుర్ మాట్లాడుతూ, ప్రస్తుత రిటైల్ వినియోగదారులందరికీ ఈ యాప్ సేవలు అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు.

# ఈ బ్యాంకుల క్రెడిట్ కార్డుల్లో మార్పులు..

**ముంబై, జూన్ 8:** భారతదేశంలో ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకులుగా ఉన్న హెచ్‌డీ ఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంకులు తమ క్రెడిట్ కార్డు వినియోగదారులకు కీలక విషయాలను తెలిపాయి. ఈ బ్యాంకుల క్రెడిట్ కార్డ్ కలిగి ఉంటే జూలై 1, 2025 నుంచి నియమాలు మారతాయని వివరించాయి. ఆయా మార్పుల గురించి మరిన్ని వివరాలను చూద్దాం. **హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డు నిబంధనలు:** హెచ్‌డీఎఫ్‌సీబ్యాంక్ ఆన్‌లైన్ గేమింగ్, వాలెట్ లోడ్‌లు, బీమా లావాదేవీలపై రివార్డ్ పాయింట్లకు సంబంధించిన ఛార్జీలను సవరిస్తోంది. ఈ అప్‌డేట్స్ మీరు మీ క్రెడిట్ కార్డ్‌ను ఉపయోగించే విధానాన్ని ప్రభావితం చేయవచ్చు.మీరు ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై నెలకు రూ.10,000 కంటే ఎక్కువ ఖర్చు చేస్తే ఆ మొత్తంపై 1 శాతం రుసుము వసూలు చేస్తారు. అయితే మీరు ఎంత ఖర్చు చేసినా ఈ రుసుము నెలకు రూ.4,999కి పరిమితం చేశారు. అలాగే క్రెడిట్ కార్డును వినియోగించి థర్డ్‌పార్టీ వాలెట్‌కి (పేటీఎం, మొబిక్విక్, ఫ్రీచార్జి, లేదా ఓలా మనీ వంటివి) ఒక నెలలో రూ.10,000 కంటే ఎక్కువ యాడ్ చేస్తే ఆ మొత్తం లావాదేవీ మొత్తానికి 1 శాతం రుసుము కూడా వసూలు చేస్తా రు. మీ యుటిలిటీ బిల్లు చెల్లిం పులు నెలకు రూ.50,000 దాటితే మొత్తం ఖర్చుపై 1 శాతం ఛార్జ్ చేస్తాయి. అయితే బీమా చెల్లింపులు ఎటువంటి అదనపు రుసుమును వసూలు చేయవు.




అలాగే అద్దె చెల్లింపులపై 1 శాతం రుసుము మునుపటిలాగే కొనసాగుతుంది. రూ.15,000 కంటే ఎక్కువ ఇంధన ఖర్చులకు, 1 శాతం రుసుము వర్తిస్తుంది, కానీ గరిష్ట రుసుము రూ.4,999కి పరిమితం చేస్తారు. **ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డు నిబంధనలు:** ఐసీఐసీఐ బ్యాంక్ తన సేవా ఛార్జీలు, వినియోగ నిబంధనలను కూడా నవీకరించింది. నగదు డిపాజిట్లు, చెక్కులు, డిమాండ్ డ్రాఫ్ట్‌లు, పే ఆర్డర్ లావాదేవీల కోసం కస్టమర్లు ఇప్పుడు డిపాజిట్ చేసిన ప్రతి రూ.1,000కి రూ.2 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. కనీస ఛార్జీ రూ.50, గరిష్టంగా రూ.15,000 ఉంటుంది. గతంలో రూ.10,000 వరకు డిపాజిట్‌లకు రూ.50, పెద్ద మొత్తాలకు రూ.1,000కి రూ.5 చొప్పున వసూలు చేసేవారు. ఏటీఎం ఛార్జీలు కూడా పెరిగాయి. ఇతర బ్యాంకుల ఏటీఎంలలో మూడు ఉచిత లావాదేవీల తర్వాత ఐసీఐసీ ఆర్థిక లావాదేవీలకు రూ.23 మరియు ఆర్థికేతర లావాదేవీలకు రూ.8.50 వసూలు చేస్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14